


జ్ఞాన యోగం

విచారణ

అంతరంగిక జీవితం




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018454

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ[illegible] గ్రంథమాల, [illegible]భాగం—2.

సంపాదకుడు
నిడమర్తి వేంకటనరసింహారావు.

ఆంతరంగికజీవితము.

[ప్రథమద్వితీయభాగములు.]

ఇది

నిడమర్తి వేంకటనరసింహారావుచే

ఆంధ్రీకరింపబడినది.

మొదటికూర్పు

రాజమహేంద్రవరము:
శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాల
1919.

వెల 0-12-0

ఆంతరంగికజీవితము.

ప్రథమభాగము.

"నన్ననుసరించువా రజ్ఞానాంధకారమునఁ బ్రవర్తింపరు" అని జీససు జెప్పెను. మనము జ్ఞానతేజస్సుతోఁ బ్రకాశింపఁదలఁచినప్పుడును అజ్ఞానాంధకారమునుండి విముక్తిపొందఁదలఁచినప్పుడును మనము జీససుయొక్క జీవితమును వాని పరిశుద్ధ ప్రవర్తనను ననుసరింపవలసియున్నదని జ్ఞప్తికిఁ దెచ్చుకొనవలయును. కనుక మనము జీససుయొక్క పావనజీవితమును మననముచేయవలసియున్నది. జ్ఞానులు, యోగులు, మొదలయినవారు బోధించిన బోధలకన్న నీమహాత్ముని బోధలు మిగుల వన్నెకెక్కియున్నవి. జ్ఞానదృష్టిగలవారికందఱికి వానియందు దివ్యప్రభావ ఘుమిడియున్నట్లు కనుపించుచున్నది. కాని జీససు బోధలవినువారిలోఁ జాలమంది దానియందలి దివ్యప్రసాదము ననుభవింపలేకపోవుచుండిరి. కారణమేమనఁగా ఆమహాత్మునియందుఁ బ్రకాశించుచున్న జ్ఞానతేజస్సు వీరియందు లేకపోవుటయే కారణము. నీవు పరిపూర్ణాసక్తితో

వానిబోధనలయందలి భావమును బొందఁదలఁచిన యెడల వా
ని జీవితముతో నీప్రవర్తన యన్యోన్యమైయుండుటకుఁ దగి
నంత శ్రద్ధతోఁ బాటుపడవలసియున్నది. నమ్రభావము లేక
కమూరిత్త్రియసిద్ధాంతమును దర్శించుటవలన నేమిప్రయోజ
నము ? యుక్తులును వాదనలును మానవునకుఁ బావనత్వ
మును గలిగింపనేరవు. యోగ్యమైన పావ జీవితముమాత్రమే
పురుషునికి నీశ్వరరాజ్యమును సంఘటింపఁజేయును. ఈశ్వరుని
యందు ప్రేమయు భక్తియు లేనప్పుడు వేదమంతయు సాంగ
ముగాఁ జదివినను సర్వశాస్త్రముల నభ్యసించినను నేమిప్రయో
జనము ? ఈవ్యర్థ డంబములవలన లాభమించుకయు కనపిం
చదు. శాశ్వతపదవియందు సుఖించుటకు నీశ్వరుని ప్రేమించు
టయు సేవించుటయు ముఖ్యసాధనములు. నీవీశ్వరరాజ్యమును
బొందఁదలఁచినయెడల ప్రాపంచిక విషయములయందు నిస్పృహా
త్వమును బొందియుండవలయును. ఇదిగో మహత్తరమైన జ్ఞానము.
చంచలస్వభావమైన ధనము నపేక్షించి దానికొఱకుఁ బ్రయ
త్నించుట మిగుల నిస్సారమైన విషయము. పరసౌఖ్యమునకు
విఘాతమును గలిగించెడి తుచ్ఛములైన శరీరభోగముల నాసిం
చుటయు నిస్సారమే. ప్రపంచములో గొప్పవాఁడని పేరు
పొందఁగోరుటయు గొప్ప పదవియందుండఁగోరుటయు నిస్సార
ములే. దీర్ఘకాలము జీవింపఁగోరుటయుఁ దనజీవితకాలమును
జాగ్రత్తతో వినియోగింపనేరక వ్యర్థపుచ్చుటయు నిరర్థకములు.
పరమార్థవిషయ మొంతమాత్రము నాలోచింపక, ఇహలోకమే

శాశ్వతమని భ్రమించుట నిరర్థకము. "నేత్రము జూచినంత మాత్రముచేతఁ దనివిజెందుట లేదు. చెవి వినినంతమాత్రము చేతఁ దృప్తిపొందుటలేదు" అని బోధించిన మహాబోధకుని బోధనను స్మరణకుఁదెచ్చుకొనుము. నీబుద్ధిని నీ దృశ్యపదార్థములఁ జూడవలయుననెడి యాసక్తినుండి మఱలించి స్థూలనేత్రమునకు గోచరింపని మహత్తరవిషయములను జూచుటకు వినియోగింపుము. ఇంద్రియ సుఖములయందు నీవనురక్తి గలిగియున్నంతవఱకు నీపావనస్వభావమునకు మాలిన్య మావహించియుండుటచే నీశ్వరరాజ్యమునకు నీవుదూరముగా నుండవలసియుందువు.

2. నమ్రత.

జనులు స్వాభావికముగా జ్ఞానము నపేక్షించుచున్నారు ఈశ్వరసమక్షమున నాజ్ఞానమే మిలాభము? తన యాత్మాభివృద్ధి నుపేక్షించి శాస్త్రాభ్యాసము జేయుచుండెడి తత్త్వజ్ఞునికంటె నీశ్వర సేవానిరతుఁడైన యధమమానవుఁడు మిగుల నధికుఁడు. మానవతత్త్వము నెఱింగిన బుద్ధిమంతుని దృష్టిపథమునకుఁ దన నిజతత్త్వమే మిగుల నీచముగాఁగనుపించుచుండుటచే మానవుల స్తుతించుటకును మానవులచే స్తుతింపఁబడుటకును నపేక్షింపఁజాలఁడు. దానధర్మములు శూన్యమైయున్నప్పుడు ప్రాపంచిక విషయిక జ్ఞానము గలిగియున్నంతమాత్రముచేత నది యీశ్వర ముఖమున నెట్లుగణుతికెక్కఁగలదు? ఈశ్వరుఁడు నీకార్యము

లనుఁబట్టియే నిన్ను యోజించును. మిక్కుటమైన నీగడుసుదన
మును విడిచిపెట్టుము. అది యధికమైన మనోవికలమును ప్ర
మాంద్యమును గలిగించును. విద్వాంసులు తమవిద్యాప్రభావ
మును లోకమునకుఁజూపి మేధావంతులమని పేరు పొందనపే
క్షించుచున్నారు. కాని యందువలన నేమిప్రయోజనము? అది
యాంతర్జీవనమున కెట్లు వినియోగించును? ప్రపంచకజ్ఞాన
మాంతర్జీవనమున కెంతమాత్రము ప్రయోజనకారిగానుండ
నేరదు. ఈశ్వరరాజ్యమున సుఖింపఁదగిన విషయముల నాలో
చింపక తదితర విషయములయందు మాత్రమే దవిలియున్న
మానవుఁడు శుద్ధమూర్ఖుఁడు. శుష్కవచనము లాత్మకెంతమా
త్రము దృప్తినిగలిగింపనేరవు నిర్మలమైన పవిత్రజీవితము మా
త్రమే మనస్సున కానందమును విశ్రాంతిని గలిగింపఁగలిగి
యున్నది. నీహృదయము పావనత్వమున బ్రకాశించుచున్న నే
దప్పలేనియెడల నీయందు లోకజ్ఞాన మతిశయించినకొలఁదిని
సంశయములు నీహృదయమునకు మఱింత భారమును గలిగిం
చుచుండును. కనుక ప్రజ్ఞావంతుఁడననియు విద్యావంతుఁడనని
యు మెప్పొందనపేక్షింపకుము. నీవిపుడుగలిగియున్న జ్ఞానము
ప్రమాదకరమైనదని నమ్ముము. నీకనేకసంగతులు దెలిసియున్న
వని భావించితివేని యింకను నీకుఁ దెలియనిసంగతు లనేకము
లున్నవని రూఢిగా నమ్ముము. సర్వవిషయములయందును నీవు
పరిపూర్ణుఁడవని భావింపకుము. నీవు కించిజ్జ్ఞుఁడవగుటచే నీజ్ఞాన
మునకుఁ గొ అంతగలిగియున్నదని తెలిసికొనుము. నీకన్న తెలివి

గలబుద్ధిమంతు లనేకులుగలరని నీవెఱింగియుండియు “నేను మిగుల ప్రజ్ఞావంతుఁడ” నని యితరులయెదుట నీవేలదంభములు పల్కెదవు? ఒకవేళ నీవేదైన బాధకరమయిన విషయమును నేర్చియున్నను నది నీకుఁ దెలియునట్లును నదియొక గొప్పవిషయము గానట్లును బ్రవర్తింపుము. తనకేమియుఁ దెలియదనెడి హైన్యభావమే తాను నేర్చుకొనవలసియున్న యమూల్యమయిన నీతిరత్నమని తెలిసికొనుము. ఏవిషయమునందును, దా నధికుఁడని యోచింపకుండుటయు నితరులే తనకన్న గొప్పవారని యోచింపఁగలుగుటయుఁ బరిపూర్ణమునకు గుఱుతని తెలిసికొనుము. ఇదియే గొప్పజ్ఞానము.

3 సత్యోపదేశము.

సత్యము శబ్దములవలనను, వర్ణములవలననుగాక, స్వతస్సిద్ధమైన స్వరూపముతో నెవనికి బోధింపఁబడుచున్నదో, యాతఁడుమాత్రమే నిజముగా సదృష్టవంతుఁడు. వస్తుతత్వమును యథార్థముగాఁ బరిశీలింపలేకపోవుటచే మనభావములును, యోజనలును, మనలను మోసముచేయుచున్నవి. దురూహ్యములైన విషయములను మనకుఁ దోఁచినట్లెల్ల తదేకదీక్షతో నెంతకాలము యోచించినను మనకందువలనఁ బ్రయోజనము లేదు. వానిని మనము తెలిసికొనలేకపోవుటచే విచారణాసమయమున నీశ్వరుఁడు మనల దండింపఁడు.

తెలిసికొనఁదగిన విషయములను దెలిసికొనక యుపేక్షించుటయు, బాధకములైన మనకుఁదెలియని యద్భుతవిషయములను మనకుఁ దోఁచినట్లెల్ల విచారించుటయు మహాపరాధములై యున్నవి. ఏలననఁగా, మనకుఁ గన్నులున్నను అవి మనకుఁ గనిపింపవు. తర్కవాదములయందు మన మేల ప్రవేశింపవలయును? భగవద్వచనము నాలకింపనేర్చినవా రనేకవాదములనుండి యుద్ధరింపఁబడుచుండిరి. ఆవచనమునుండియే సర్వవిషయములు వెలువడుచున్నవి. ఆతఁడే సర్వవిషయముల నుపదేశించుచున్న యుపదేశకుఁడు. సర్వవిషయములు వానినే సూచించుచున్నవి. ఆతఁడే సర్వమునకు నాదికారణము. ఆతఁడే మనకుఁ జెప్పుచున్నవాఁడు. ఎవ్వఁడీ లక్ష్యస్థానమును బొంది యెల్లవిషయములయందీబీజమునే సూచింపఁగలిగియుండునో, యెవ్వఁడీభావముతో నెల్లవిషయముల యోజింపఁగలిగియుండునో యాతఁడు మాత్రమే యీశ్వరునియందు విశ్రమింపఁగలుగుచుండెను.

ఓసత్యస్వరూపుఁడా! శాశ్వతమైన ప్రేమయందు నన్ను నీతో నేకీభావమునొందింపుము. పెక్కుచదువులు చదువుటయు పెక్కువిషయముల నాకర్ణించుటయు నాకు విసుగుబుట్టించుచున్నది. నేనపేక్షింపఁదగిన సర్వవిషయములు నీయందున్నవి. బోధకులందఱును మూకీభావమును వహింతురుగాక. జగత్తుయొక్క యావద్విశ్రాంతియు నీమూర్తిత్వమునందే ప్రకాశించునుగాక. నీవుమాత్రమే నాకుపదేశింతువుగాత.

శమదమములు మానవునియం దతిశయించినకొలఁదిని వానియంతరంగము నిర్మలముగాఁ బ్రకాశింపఁగలిగియుండును అప్పుడు వానిహృదయము పరమతేజస్సుతోఁ బ్రపూర్ణమై యుండుటచే, మహావిషయములయందుఁ బ్రవేశింపశక్తి గలిగి యుండును. పరిశుద్ధమైన స్థిరచిత్తుఁ డసంఖ్యాకములైన లౌకిక వ్యాపారములఁ దవిలి కలతనొందనేరఁడు. అతఁడీశ్వరప్రీతికొఱకు మాత్రమే వ్యవహరించుచుండును. స్వప్రయోజకత్వమును విడిచి హృదయమున విశ్రాంతిగలిగి సుఖించుచుండును. నీహృదయమునఁ బొడసూపుచున్న యపరిశుద్ధములైన మోహాభావములుదప్ప నిన్ను బాధింపఁగలిగిన వేఱువిషయములేవి? పాపసస్వభావముగల మానవుఁడు బాహ్యమున దా ననుష్ఠించెడి విధాయకకృత్యములను మొదట తనహృదయమున నియమించుకొనును. వాని నాచరించునప్పు డాతఁ డపరిశుద్ధయోజనలకును దుర్భావములకును లోనుగాక యోగ్యమైన జ్ఞానవిచక్షుణములఁ గార్యముల నడుపుచుండును. తన్ను దాను జయింపఁజూలిన మానవునికన్న నెక్కుడు పోరాటమును గలిగియున్న మహాశూరవరుఁడెవ్వఁడు. తనమనస్సును తానుజయించి దానిని యోగ్యతయందుఁ బ్రవేశపెట్టుటయే మానవుఁ డాచరింపవలసియున్న ప్రథమకృత్యము.

ఈ ప్రపంచమున నీజ్ఞాన మెంతయధికముగా నున్నను నది యింకను నసంపూర్తిగా నున్నదని భావింపుము. మనమెంత పరిశీలించినను మనకు గోచరింపని రహస్యము కొంతగల

దని యోజింపుము. శాస్త్రీయములైన గాఢపరిశోధనలకన్నను
నీవు నిన్ను తెలిసికొనుచున్న స్వస్వజ్ఞాన మీశ్వరసన్నిధానము
నకు నిన్ను నిశ్చయముగాఁ గొనిపోయెడి రాజమార్గమని భావిం
పుము. అయినను తెలివి, దానినిజస్వభావమునుబట్టి యోజించి
నప్పుడును, అందుమూలమున తెలిసికొనఁబడుచున్న విషయ
ములను బట్టి యోజించినప్పుడును శ్రేయోదాయకమును
నీశ్వరనియమితమును నైనందున అది నిరసింపరానిదని తెలిసి
కొనుము. కాని యోగ్యమైన యంతఃకరణమును పావనమైన
జీవితమును దానికన్న నత్యధికములని నెఱుంగుము.

అనేకులు సజ్జనులనిపించుకొనుటకంటె పండితులని పేరు
పొందుట కధికముగా శ్రమపడుచుండిరి. అందువలన వారు
తప్పుమార్గమున బడి నిరర్థకులగుచుండిరి. వారు విషయములను
దెలిసికొనఁ బ్రయత్నించినట్లు దుర్మార్గమును పెఱికివైచుట
కును సన్మార్గమును నెలకొల్పుటకును బ్రయత్నించినయెడల
లోకమున నిప్పుడుగనుపించుచున్న చెడుగులును కష్టములును
గనుపింపనేరవు. మతమునం దిన్నిలోపములు సయితము గను
పింపవు. విచారణసమయము తటస్థించినప్పుడు మనము చది
విన చదువునుబట్టి యోజింపఁబడము. చేసిన చేతలను బట్టి
యోజింపఁబడుదుము. మనము చెప్పినమాటలను బట్టి విచారింపఁ
బడము. మనము జీవించిన జీవితమునుబట్టి విచారింపఁబడుదుము.
ఇంతకుముందు నీవెఱింగియున్న పండితులును ధనవంతులును
బలవంతులును నెప్పుడేమైరి. వారలందఱును గతించిరి. వారి

స్థానము లితరులాక్రమించుకొనిరి. వారలనిప్పుడు తలచుకొనుచున్నవారలెవ్వరును లేరు. వారు జీవించియున్నప్పుడు వారి ప్రాముఖ్యము వేనోళ్లఁ బొగడఁబడియుండెను. వారల జెప్పుకొనువారెవ్వరును నిప్పుడు లేరు ఈప్రపంచవైభవమెంత శీఘ్రములో గతించుచున్నది! వారిజీవితములు వారిజ్ఞానమున ననుసరించియున్నయెడల వారిచదువులును శాస్త్రాధ్యయనమును కొంతలాభమునుగలిగించియుండును. ఈశ్వరసేవనిరసించివిద్యార్థులెందఱు గర్వాతిశయమున నశించిరి? ఎందుచేతనన, వారడఁగిమడఁగి వినమ్రులై యుండుటకంటె యుక్తులని పేరుపొందుట కెక్కువగా నభిలషించుచుండిరి. కావున వారు వారియోజనలయందు నిరర్థకులైయుండిరి. దానధర్మములయందనేకుఁడైనవాఁడు నిజముగా నధికుఁడు. తనదృష్టికిదానల్పుఁడుగాఁ గనుపించుచున్నవాఁడు నిజముగానధికుఁడు. గొప్పపదవులయందలి గౌరవమును నాశింపనివాఁడు నిజముగానధికుఁడు. ప్రాపంచికభోగములనుఐహికవిషయములను క్రీస్తునొందుటకొఱకెవ్వఁడపరిశుద్ధములనినిరసించునో యాతఁడుమాత్రమేజ్ఞాని. తనయిచ్ఛలనుకోరికలనువిడిచి యెవ్వఁడీశ్వరేచ్ఛననుసరింపఁజూచునో యాతఁడుమాత్రమే నిజమైన పండితుఁడు.

4 కార్యాచరణవివేకము.

లోకవదంతులనుబట్టియే విషయమును నిశ్చయింపఁగూడదు. మనకుఁ దోఁచినట్లెల్ల యోచించుటయు సరిగాదు. ఈశ్వరసంబంధమునుబట్టి యోర్పుగలిగి జాగరూకతతో దానిని

జక్కఁగా యోజింపవలయును.

ఆహా! మనహృదయ మెంతదుర్బలమైనది. మంచికన్నను చెడుగును సులభముగా నమ్మి లోకమునకు వెల్లడించుచుంటిమి. పావనజీవితమునం దభివృద్ధిజెందియున్న యుత్తమపురుషులు చెడువదంతుల నెంతమాత్రము విశ్వసింపరు. ఏలననఁగా మానవునియొక్క హృదయదుర్బలత్వము చెడ్డవిషయముల ముచ్చటించుటకు మిగుల సంతసించుచుండునని వారెఱుంగుదురు. కార్యాచరణమునందు వేగిరపాటు లేకుండుట బుద్ధిమంతుని యుత్తమలక్షణము. ఒరులు నమ్ముచున్నారను హేతువుచేత తానును దానిని నమ్మఁజూచుట వట్టియవివేకము. ఇతరుల యభిప్రాయములతో మూర్ఖునిగా నేకీభవించుట బుద్ధిమంతునిలక్షణముగాదు. నీవు వినుచున్న ప్రతివిషయము నిజమని విశ్వసింపకుము. ఒకవేళ నీవుదానిని విశ్వసించినను వెంటనే దానిని లోకమున వెల్లడింపకుము. నీకుఁగలిగిన యభిప్రాయముల ననుసరించుటకంటె నీకన్న జక్కఁగాఁ దెలిసినట్టియు విచారణశక్తిగలిగినట్టియు మేధావంతుల నడిగి తెలిసికొనుట మిగుల శ్రేయోదాయకము. ఈశ్వరోద్దేశమునుబట్టి పావనజీవితము మానవుని నధికజ్ఞానవంతునిగాఁ జేయును. మంచియనుభవమును సహితము ప్రసాదించును. ఎవఁడు తనదృష్టికి దానల్పుఁడుగాఁ గనుపించునో యాతఁడీశ్వరునికిఁ బరమవిధేయుఁడై యుండును అతఁడుమాత్రమే మంచి తెలివిగలిగినవాఁడు. అతఁడు చిత్తశాంతినొంది సుఖించును.

5 వేదపఠనము.

సత్యము పావనమైన వేదమునందుం బ్రకాశించుచున్న దేగాని శ్రావ్యతరమైన కావ్యములయందు లేదు. ఎవనివలన వేదముత్పన్నమయ్యెనో వానిజ్ఞానముతో దానిని పఠింపవలయును. దానిని జదువునప్పుడు సూక్ష్మములైన వాదములను చర్చలను నపేక్షింపక నిజమైన లాభముం బొందుటకుం బ్రయత్నింపవలయును. దానిని భక్తిభావముతోం జదువవలయును. భక్తిం గలిగించెడి సులభమైన గ్రంథములను జదువవలయును.

గ్రంథకర్తల పాండిత్యవిశేషమును పాటింపక, పరిశుద్ధమైన సత్యమునందలి యనురక్తిచేతనే వానిని జదువవలయును. దానిని వ్రాసినవారిని దెలిసికొనుటకుం బ్రయత్నింపనవసరము లేదు. అందు వ్రాయంబడిన యంశములనుమాత్రము చక్కగా విచారించి తెలిసికొనుము. మానవులు గతించిరి. ఈశ్వర నియమితములైన యందలి సత్యములుమాత్రము శాశ్వతములుగా బ్రకాశించుచున్నవి. మానవుల తారతమ్య వివక్షత లేకయే ఈశ్వరుండు మనకనేకవిధముల బోధించుచున్నాండు. వేదపఠనమునందు మనము సులభముగాం జదివి గ్రహింపందగిన భాగములను తర్కించుటకును వాదించుటకును నపేక్షించి చదువునప్పుడు మనకు పెక్కుసంశయములు గలిగి చదువనీక యడ్డుపెట్టుచుండును. నీవందుమూలమున లాభముబడయం గోరినయెడల నమ్రభావముగలిగి విశ్వాసముతో దానిని జదువుము. పాండిత్య

ముకొఱ కెన్నడును జమునకుము. సంశయములఁ దెలిసికొనుట కెంతమాత్రము వెనుదీయకుము. అందు మహాత్ములుపదేశించి నదానిని సావధానచిత్తుఁడవై మౌనముతో నాకర్ణింపుము అందు చెప్పఁబడిన విబుధవాక్యములయం దసూయతఁ జెందకుము. వారు కారణములేకయే యట్టివిషయముల నచటనుడివి యుండరు.

౬ మోహము.

మానవుఁడేపదార్థమునైన ననివార్యమైన కామముతోఁ గామించినప్పుడు చిత్తశాంతిని పోఁగొట్టుకొనుచున్నాఁడు కను దురాశాపరులైన గర్విష్ఠులెన్నఁడును చిత్తశాంతిని బడయ నేరరు. నిజభావమునందడఁకువగలిగియున్న నిగర్వితులు మాత్రము నిరంతరము విశ్రాంతిని గలిగి జీవించుచున్నారు. అహంభావమును బూర్తిగాఁ జంపలేని మనుష్యులు తుచ్ఛములయిన నల్పవిషయములవలన సులభముగా నాకర్షింపఁబడుచుందురు. మనస్సునందు దుర్బలత్వముగలవారును, శరీరాభిమానమును విడిచిపెట్టలేనివారును కాలానుగుణ్యములైన యింద్రియవిషయములయందనురక్తిగలవారును ప్రపంచకోరికలనుండి మనస్సును మరలించుకొననేరక మిగులబాధపడుచుందురు. అట్టివారు కోరికలను విడువవలసివచ్చినప్పుడు మిగులవ్యసనము జెందుటయేగాక యెవరైన వారిని నిందించినప్పుడు వారికిఁబట్టరాని కోపముగలుగుచుండును. తనకోరికల ననుసరించినడుచుచున్న

యెడల పాపభీతి వానియంతరంగమునకు భారము గలిగించుచుం
డును. తానాకోరికలకుఁ జిక్కియున్నందున వాఁడుపొందనపేక్షిం
చుచున్న చిత్తవిశ్రాంతి వానికిలభింపనేరదు. కోరికలనణఁచి
పెట్టుటచేతనే నిజమైన చిత్తవిశ్రాంతి లభించుచున్నది. అంతి
యేగాని అవి హృదయమున గదిరియున్నంతవఱకుఁ జిత్తవిశ్రాం
తి లభింపనేరదు. కనుక శరీరాభిమాని హృదయమునకు లవలే
శంబైన విశ్రాంతిగలుగనేరదు. బాహ్యవిషయములయం దను
రక్తిగలవారలకు నయితము చిత్తవిశ్రాంతి లభింపనేరదు. పర
మార్థవిషయమునభిలషించుచున్నవారికిమాత్రమె యదిప్రాప్త
మగుచున్నది.

7 అహంభావవిసర్జనము ఆశాపరిత్యాగము.

మనుష్యమాత్రులను నమ్మినవాఁడును సృష్టివిషయము
లయం దాసక్తిగలవాఁడును వట్టి వ్యర్థుఁడు. ప్రభువైన జీససు
నిమిత్తమితరులను సేవింపవలసియున్నందునను లోకదృష్టికి
నీవు హైన్యము గానుపించుచున్నందునను సిగ్గునొందకుము. నీ
నిజశక్తిపై నెంతమాత్ర మాధారపడియుండక నీనమ్మకమునం
తయు నీశ్వరునియందుమాత్రమే నిల్పియుంచుము. నీవుచేయ
వలసియున్నదానిని జేయఁగలిగినంతవఱకుఁ జక్కఁగాఁజేయుము
నీమంచిప్రయత్నములకు భగవంతుఁడనుకూలించి తోడ్పడును.
నీతెలివిని నీకెంతమాత్రము నమ్మకుము ఇతరమానవులప్రజ్ఞను
సహితము విశ్వసింపకుము. ఈశ్వరానుగ్రహమును మాత్రమే

నమ్మియుండుము. ఈశ్వరుఁడు దీనులరక్షించుటకును అహం
భావనాపరవశ్యముచే గర్వించుచున్నవారిని నడఁగఁద్రొక్కుట
కును సమర్థుఁడు

నీవు ధనమును గలిగియున్నను దాని కానందింపకుము.
స్నేహితులఁ గలిగియున్నను సంతుసంతోషింపకుము. ఇవినీకు
ప్రపంచమున గొంతవఱకాధిక్యమును మాత్రము గలిగించు
ను. సర్వమును నీకనుగ్రహించుచున్న యీశ్వరసాన్నిధ్యము
నకు మాత్రమే నీవుసంతోషింపుము. నీయారోగ్యమునకును
నీసౌందర్యవిశేషమునకును నీవుగర్వింపకుము. మదిమియు వ్యా
ధులును నీసుందరాంగంబు నాక్రమించి నిన్ను కురూపినిగాఁ
జేయఁగలవు. నీపరిజ్ఞానసామర్థ్యములగూర్చి యుప్పొంగకుము.
అందుమూలమున నీశ్వరానుగ్రహమునకు గూరమై మనకు
స్వాభావికముగా దయసేయఁబడిన శక్తిసామర్థ్యములను సహి
తము పోఁగొట్టుకొనవలసియుండును. ఇతరులకన్న నీవు మంచి
వాఁడవనిభావింపకుము.మానవహృదయములఁ గనిపెట్టిచూచు
చున్నభగవంతుని దృష్టిపథమునందు నీవ యోగ్యుఁడవై యుండ
వచ్చును. నీవుమంచికార్యము జేయుచుంటివని విఱ్ఱవీగకుము. ఈ
శ్వరోద్దేశము మానవాభిప్రాయములను తెలుచు భేదించుచుం
డును. కనుక నీకు మంచిదని తోఁచుచున్నవిషయము లీశ్వర
దృష్టికి చెడుగులుగాఁ గనుపింపవచ్చును. కనుక నీయందేదియైన
మంచియున్నదని భావించితివేని అంతకన్న నెక్కువయోగ్యత
యితరులయందు సయితముగలదని తెలిసికొనుము. ఇందువలన నీ

హైన్యభావమును భద్రపఱచుకొనఁగలవు. ఇతరులకన్న నిన్ను తక్కువగా భావించుకొనుచున్నందున నీకు లేశమైన బాధ కలుగనేరదు. ఒకనికన్న నీవెక్కువవాఁడవని భావించుకొనుటచే తనే యధిక ప్రమాదము సంభవించుచున్నది. దీనులహృదయ మెల్లప్పుడును తెంపులేని విశ్రాంతినిగలిగియుండును. గర్వితుల చిత్తమెప్పుడును కామక్రోధాదులచేతను మదమాత్సర్యముల చేతను నెడతెగక కలతజెందుచుండును.

8 అమితపరిచయవిసర్జనము.

నీహృదయము నెవ్వరికిని దెఱచి చూపకుము. భగవద్భక్తిగలిగిన యుత్తమపురుషునకు మాత్రమే నీస్థితిని విశదపఱుచుము. నీ వెల్లప్పుడు బాలప్రాయుల సంఘమునందును నపరిచితుల సంఘమునందును నిలువకుము. గొప్పవారి సన్నిధానమునకుఁ జనప్రయత్నింపకుము. ధనవంతుల యనుగ్రహముబడయ నపేక్షింపకుము. ఉత్తమ ప్రవర్తనగల భక్తిపరులతోను నిష్కపటహృదయులైన యమాయకపుజనులతోను స్నేహింపఁ బ్రయత్నింపుము. మహత్తరమైన విషయములను మాత్రమే సంభాషించుచుండుము. స్త్రీజనంబులతో నధిక పరిచయము గలిగియుండకుము. కాని పావనస్వభావముగల యుత్తమకాంతల నీశ్వరసేవకుఁ బ్రేరేపింపుము. మానవపరిచయమును విడిచి యీశ్వరసమాగమమును మాత్రమే నభిలషింపుచుండుము. దానధర్మముల నెల్లనిమొదల నాచరింపవచ్చును. యుక్తాయుక్త

పరిజ్ఞానమునువిడిచి యాచించుట శ్రేయముగాదు. కొన్నిసమయములయందు మనకింతవఱకు పరిచయములేని మనుష్యుఁడు సుప్రసిద్ధమైన పేరుకీర్తులవడసియున్నను నాతడు మనల సమీపించినప్పు డాతనిసమక్షమున మన యభిప్రాయములయందు వానికి న్యూనతను గలిగించుచుందును.

ఇతరులు మనతో మైత్రిని గలిగియున్నప్పుడు వారిని మన మనుకూలించుచుందుము. కాని వారు మనయందు లోపములను కనిపెట్టినప్పుడు వారు మనల గర్హించుచుండుటచే వారల మనము ప్రతికూలించుచుందుము.

9 వినయము, విధేయత.

నీకునీవు స్వతంత్రుఁడవై యుండుటకంటె నితరులకు లోఁబడియుండుట మిగుల లాభకరము. ఒకరిని తాను లోఁబరుచుకొనుటకంటె తానొకరికి లోఁబడియుండుట క్షేమకరమైన విషయము. అనేకులు బుద్ధిపూర్వకముగా గాక యవసరమును బట్టి యితరులకు లోఁబడుచుండిరి. అందువలన వారిమనస్సులకుఁ గొంచెము నొప్పి గలిగినప్పుడు అది వారికి కష్టతరముగాఁ గనిపించి పలవించుచుందురు. కావున వారిమనస్సులకు స్వాతంత్ర్యమొకింతయుఁ గలుగుచుండలేదు. మనయిచ్ఛలను నీశ్వరేచ్ఛకు లోఁబఱచిననేతప్ప యట్టి స్వాతంత్ర్యము మనకెన్నడును గలుగనేరదు. నీవెచ్చటకుఁ బరుగులిడినను చిత్తవిశ్రాంతి నీకు లవలేశంబైన గలుగనేరదు. నిన్ను పరిపాలించుచున్న పరిపాల

కుని యనుజ్ఞకు లోఁబడియున్నప్పుడు మాత్రము నీవు చిత్తశాం
తిని బొందఁగలుగుచుంటివి. ఒక తావునుండి మఱియొక తావును
జేరఁదలచుచుండుటచే ననేకులు భ్రష్టీకరించిరి. మానవులంద
ఱును తమతమభావములను ననుసరించుచుందురు. తమభావము
లతో నేకీభవించియున్న యితరుల భావములను నభిప్రాయ
ములను నంతకన్న నెక్కువగా పరిగణించుచుందురు. మన మెల్ల
ప్పుడు భగవంతునితో నేకీభవించియున్నయెడల మనభావము
లను యోజనలను వానికర్పించుచుందుము. అందువలన మనము
చిత్తవిశ్రాంతిని బ్రసాదింపఁబడుదుము. సర్వమును పూర్ణముగా
నెఱిఁగియున్న బుద్ధిమంతుఁడెవ్వఁడు? కనుక నీబుద్ధిని నీవధికముగా
విశ్వసింపక యితరులు చెప్పుచున్నదానిని జాగరూకుఁడవై విను
చుండుము. నీయభిప్రాయములే నీకెక్కుడు సుఖదాయకములు
గా గనుపించుచున్నప్పుడు వానిని భగవంతునికొఱకు విసర్జించి
యితరుల యభిప్రాయముల ననుసరింపుము. అందువలన నీ
వధ్యాత్మికాభివృద్ధిఁ బొంది సుఖింపఁగలవు. ఇతరుల కుపదేశించుట
కంటె యుపదేశములఁ దాను వినుటయే శ్రేయస్కరమని పెద్ద
లవలన ననేకమార్లు వినియుంటిని. ఎల్లరియభిప్రాయములును
భావములును మంచివైయుండవచ్చును. అట్టివిషయములో
సహేతుకమని తోఁచినప్పుడు సయితము నితరులయభిప్రాయము
లయందనిష్టము గలిగియుండుట గర్వమునకును ఔద్ధత్యమున
కును చిహ్నమని నెఱుంగవలయును.

అధిక ప్రసంగము.

లౌకిక వ్యాపారములచే తీరిక లేక బాధపడుచున్న జన
సమ్మర్దమును సాధ్యమైనంతవఱకు విడిచిపెట్టుము. వారు సదు
ద్దేశముతో సంభాషించుచున్నను వారిసంభాషణలు లౌకికసం
బంధములై యుండుటచే నవి మనయాత్మవృద్ధికి మిగుల ప్రతిబంధ
కములై యుండును. వారిసంభాషణావిషయముల వినుటవలన
తద్విషయమాలిన్యము మనహృదయములసయితము నంటి
మనల భ్రష్టీకరింపఁజేయును. నేను తఱచు జనసంఘమును
విడిచి యొంటరిగా మౌనముతో నుండఁగోరెదను. మనము
తఱచు సంభాషించుచు నాసక్తిచే ప్రసంగములయం దేల
ప్రవేశించుచుందుము? మనము ప్రసంగింపఁజొచ్చినప్పుడు మన
స్సున నొప్పిగలుగువఱకు దానిని విడిచిపెట్టుట లేదు. మనము
తఱచు సంభాషింపనుద్యమించుటకు కారణము దీర్ఘప్రసంగ
మువలన నొకరినొకరుల్లసింపఁజేయుటకును ననేకయోజనలతో
విసిగియున్న హృదయమునకు విశ్రాంతిగలిగించుటకును కనుక
మనము ప్రేమాస్పదములైన విషయములనుగూర్చియు నాసక్తి
గలపదార్థములఁగూర్చియు బాధకరములుగాఁ దోఁచుచున్న
యంశములఁగూర్చియు తఱచు సంభాషించుచుందుము. అందు
వలన మనకుఁగొంత యుపశమనము గలుగునని తలంచుచుం
టిమి. అయ్యో! ఇది యెంతనిరర్థకము! ఇది మిగుల నిష్ప్ర
యోజనమైనది. ఈ బాహ్యోపశమనము హృదయమునందలి

పారమార్థిక భావనను కనికరమైన నష్టమును గలిగించుచున్నది. పాశ్చాత్యుల నిరర్థక ప్రసంగములయందు ప్రొద్దుపుచ్చుటకుబదులుగా జాగరూకతతో భగవంతుని ధ్యానించుచు తన్నామకీర్తనంబున కాలంబుగడుపుట యెంతయుచితము! నీవు సంభాషించుటయే యవసరమని తోఁచినప్పుడు శాస్త్రజీవనమునకు సాధనములైన విషయములనుమాత్రమే పరిశీలించుచుండుము. ఆత్మాభివృద్ధినిబాటింపక చెడ్డపద్ధతులనవలంబించి యిష్టవచ్చినట్లు సంభాషించుచుంటివేని యజాగ్రతాప్రలాపములు ప్రబలింపఁజేసివచ్చును. పారమార్థిక విషయముల నొకరితో నొకరు సంభాషించుచుండుటవలన పావనత్వమునం దభివృద్ధిఁ జెందఁగలుగుదుము. ఏకవిధమయినమనస్సులుగలవారును భావములుగలవారును మావిషయములయం దన్యోన్యులై యుండుటకిదియే ముఖ్యకారణము.

చిత్తవిశ్రాంతి— ఈశ్వరవాత్సల్యమునం దభివృద్ధిఁ జెందుట.

జోక్యముమాలిన యితరుల వ్యాపారములగూర్చియు సంగతులనుగూర్చియు సంభాషింపక వానిని విసర్జించితివేని మనము వలయునంత చిత్తవిశ్రాంతిని గలిగియుండుము. ఇతరుల విషయములయందు ప్రేమము గలుగఁజేసికొనుచున్నప్పుడును, ఇతరుల నరయ ప్రయత్నించునప్పుడును చిత్తవిశ్రాంతి యెట్లుగలిగియుండును. లోకతంత్రములయందు నైపుణ్యములేని యమాయకజనులు నిజముగా నదృష్టవంతులు.

ఎందుచేతననఁగా వారిమనస్సులవైకల్య మొకింతయు నంట
కుండుటచే వారిహృదయ మధికవిశ్రాంతిని బడయఁగలిగి
యుండును. మునిశిఖామణులందఱును ధ్యానమననిదిధ్యా
సములం దంత పరిపూర్ణులై యుండుటకుఁ గారణమేమి?
వారు ప్రపంచ విషయానురాగమును బూర్తిగా నివృత్తిఁజెంది
యుండుటచేఁ దమచిత్తంబును నీశ్వరాయత్తంబు జేయఁ
గలిగియుండిరి. అందువలన నిజహృదయములఁ జక్కఁగా
విమర్శించుటకు వలయునంత సావకాశమును గలిగియుండిరి.
మనము విషయాదులయందు మునిఁగి యింద్రియపరాయణత్వ
ముచే క్షణభంగురములైన యశాశ్వతపదార్థముల నభిలషిం
చుచుంటిమి. మనయందు నున్న స్వల్పదోషమునైనను పూర్తి
గా నివారించుకొనలేక పోవుచుంటిమి. మనము దినదినాభివృద్ధి
కొఱకు తగినంత ప్రయత్నమైనను జేయలేక పోవుచుంటిమి.
తుదకు మనము నిరర్థకజీవులమై చెడుచుంటిమి.

మనయెడల మనము కఠినముగానున్నప్పుడు బాహ్య
విషయములకు నంటకున్నప్పుడు పారమార్థికవిషయములను
జవిజూడఁగలిగియుందుము. బాహ్యవిషయముల నెంతమాత్రముఁ
దగులక యాత్మవిషయముల నరయఁబ్రయత్నించుటవలన పర
మార్థమును దెలిసికొనఁదగిన యనుభవమును గలిగియుందుము.
పారమార్థికజ్ఞానమునకుఁ బ్రతిబంధకమైనవిషయ మొకటిగలదు.
అది యింద్రియపరాయణత్వము. దీనిని మనము విడిచిపెట్టలేక
పోవుటచేతనే మహాత్ములందఱు ప్రయత్నింపఁగలిగినట్లు పర

స్వార్థత్వమును కనిపెట్టఁబ్రయత్నింపలేక పోవుచుంటిమి. పరిపూర్ణత్వమున నభివృద్ధిజెందలేక పోవుచుంటిమి.

అట్టియోజన మనహృదయమున నెప్పుడైన నొకప్పుడు పొడసూపఁగలిగినను మన మింద్రియపరాయణత్వముచే దానిని మనము చెడఁగొట్టుకొని మనహృదయశుద్ధిని శోధించుటకుఁ దటస్థమగుచున్న ప్రతిస్వల్పవిషయమునందును పరీక్షకు నిలువలేక మానవులయుపశమనంబునకు శరణుఁజొచ్చుచుందుము. ధీమంతులవలెనే మనమును పరిశోధనాకదనరంగములయందు ధైర్యసాహసములతో నిల్చియుండఁగలిగితిమేని పరమేశ్వరునిసహాయమును నిశ్చయముగా మనము పొందఁగలుగుదుము. మనము నిగ్రహసామర్థ్యమును గలిగియుండుటకుగాను మనోవికారహేతువులను సృజించియున్న పరాత్పరుఁడు తనయనుగ్రహమును పూర్ణముగా నమ్మి యావికారహేతువులను సాధింపఁబ్రయత్నించుచున్నవారికి సహాయము చేయుచుండును. మతమునందలియభివృద్ధి బాహ్యాచరణమునందుమాత్రమే యుంచఁబడినయెడల మనయాధ్యాత్మికజీవితము త్వరలో ముగియుచుండును. అందువలన మనహృదయమునకు నిష్కామత్వముగలిగి నిర్మలముగాజాలదు. వృక్షము మూలముతో ఛేదింపఁబడిననేతప్ప దానిశాఖలు మొదలంట నశించనట్టు మనస్సును గుదియించిననేతప్ప దానియందలికోరికలు నశింపవు. కోరికలునశించినప్పుడుమాత్రమే మనము మనశ్శాంతిని గలిగియుందుము. మిగుల శ్రమపడి సంవత్సరమున కొక్క

దుర్గుణమును మనస్సునుండి పాఱఁద్రోలఁగలిగినను పరిపూర్ణ
మైనయుత్తమజీవితము నందువలయునంత యభివృద్ధి జెందఁగలము.
కాని యిందుకు వ్యతిరేకముగా మతజీవితముయొక్క ప్రారంభ
మునం దిప్పటికన్న నెక్కుడు పరిశుద్ధముగాను యోగ్యముగాను
నుండియుంటిమి.

మతావేశమును పట్టుదలయు నొకరోజుకన్న నొకరోజ
యభివృద్ధి జెందుటకు బదులుగా నవి క్రమక్రమముగా క్షీణించు
చున్నవి. కాని ప్రారంభమందు మనముగలిగియున్న యావేశ
ములో నిపుడు సహస్రాంశమైన నెవరైన గలిగియున్నయెడల
యదియే యొక గొప్పయోగ్యతగా పరిగణింపవలసియున్నది. ప్రా
రంభమున మనయెడల మన మించుక కాఠిన్యమును వహించఁ
గలిగినయెడల తుదకు సౌలభ్యముతోను సంతోషముతోను
నెల్లకృత్యములను నిర్వర్తింపఁగలిగి యుందుము. ఇంతవఱకు
మనమలవాటుపడియున్న చెడుగుణములు విడిచిపెట్టుట మిగుల
ప్రయాసకరము. మనయిచ్ఛకు వ్యతిరేకముగా నడువగలుగుట
యంతకన్న నెక్కుడు ప్రయాసకరము. స్వల్పవిషయము
లించుక నీవు జయింపలేనియెడల నంతకన్న నెక్కుడుప్రయా
సకరము లయినవిషయముల నీ వెట్లు జయింపఁగలవు? చెడు
తలంపు హృదయమున బొడసూపుచున్నప్పుడే దానిని నడఁచి
పెట్టుము. దురభ్యాసములను దుర్గుణములను విడిచిపెట్టుము.
లేనియెడల ముం దవి గాఢముగా నిన్ను బంధింపఁగలిగియుం
దును. నీవు దేనిని జేయుటవలన నధికమైన చిత్తవిశ్రాంతిని

గలిగియుండువో యితరుల కది క్షేమకరముగా నుండునో దానిని నీవు తెలిసికొనఁగలిగిన యెడల నీ వధ్యాత్మికాభివృద్ధియం దధిక ప్రసక్తి గలిగియున్నట్టు భావించెదను.

11 కష్టములవలన గలుగులాభము.

కొన్నిసమయములయందు మనకు బాధలును కష్టములును దటస్థించుచున్నవి. అట్లు తటస్థించుట మనకు క్షేమకరమే. ఇందువలన మనశక్తి మనకు విదితమై యైహికవిషయములయందు నిస్పృహత్వమును గలిగియుందుము. ప్రపంచపదార్థముల నాశింపము.

మనము చక్కఁగా బ్రవర్తించుచున్నను కొన్నివిషయములయందు మన కసంగతములు సంభవింపవచ్చును. అవమానములను తిరస్కారములను ననుభవింపవలసివచ్చును. అయినను మనకవి శ్రేయోదాయకములే. అందువలన నమ్రభావమలవడుటయే గాక గర్వమునుండియు నహంభావమునుండియు కాపాడఁబడుచుందుము. మనము మానవోపశమనముల నెంతమాత్రము పాటింపక భగవంతునియందుమాత్రమే విశ్రమించియుండవలయును. కనుక బుద్ధిమంతుడైనవాఁడు తనకు కష్టములును బాధలును తటస్థించినప్పుడు దురాలోచనలును దుర్భావములును మనస్సు నాక్రమించుచున్నప్పుడు భగవంతుని యవసరమును కనిపెట్టగలుగుచుండును. అట్టి సమయములయం దాయనయనుగ్రహముతప్ప వేఱుగతి యేదియు

లేదని మనము తెలిసికొనగలుగుదుము. మానవుస్థితికి మనము పరితపించి కష్టములనుండి యుద్ధరింప నీశ్వరుని వేడుకొనుచుందుము. ఇంతియగాక మనకు కష్టము లతిశయించుచున్నందున ప్రాపంచిక జీవితమునందు విసుగుజెంది మృత్యువుకొఱకు నిరీక్షించుచు పరలోకమున క్రీస్తుతో నివసింపగోరుచుందుము. పరిపూర్ణమైనరక్షణమును సంపూర్ణమైనచిత్తవిశ్రాంతియు నీలోకమున బడయఁగలుగుట యసంభవమని తెలిసికొనఁగలుగుదుము.

12 మనోవికారనిరోధనము

మనము ప్రపంచము ననుసరించుచున్నంతవఱకు కలవరములు మనోవికారములును గలుగక మానవు. ఇందుచేతనే నేనొకానొక (Job) భక్తవరుఁడు తనగ్రంథమునందు 'మానవజీవిత మీలోకమున ననేకవికారములతోఁ గూడియున్నది' యని వ్రాసియుండెను. వికారపిశాచ మించుకయు నిద్రజెందక యెవరిని మ్రింగుదునా యని సదా తిరుగుచున్నది. కనుక ప్రతివారును మనోవికారహేతువులను గనిపెట్టి యాపిశాచమునకుఁ జిక్కకుండుటకు భగవంతుని ధ్యానించుచుండవలయును. ఈవికారములచే కొన్నిసమయములయందైనను కలుషింపబడని పవిత్రహృదయము లంతగాఁ గనిపించవు. మానవులమైనను మనోవికారములనుండి పూర్తిగా విముక్తిజెందలేకపోవుచుంటిమి. మనోవికారములు నిజస్వభావమునందును మనకు దుఃఖకరములై

యున్నను మఱియొకవిధముగా నవి మనకు లాభకరములే. వానిని నిగ్రహింపఁగలిగినప్పుడు మనస్సునకు దృఢత్వమును పావనత్వమును సంభవించుచున్నవి. ఈమనోవికారహేతువులను భరింపలేనివారు చెడిపోవుచుండిరి. మనోవికారహేతువులచేతను కష్టములచేతను నావరింపఁబడని ప్రదేశ మేదియుఁ గనిపించదు. మనోవికారములును బాధలును దటస్థింపని వ్యాపారము లేవియు లేవు. లోకములోని వ్యాపారములన్నియు వీనికాస్పదములై యున్నవి. మనోవికారములనుండి పూర్తిగా విముక్తి జెందగలిగినమానవుఁడెవ్వఁడు కనిపించఁడు. హృదయముయొక్క యపావనస్వభావమునుబట్టి యీవికారములన్నియు మనయందేపుట్టుచున్నవి. ఈవికారములు యొకదానివెంబడి యొకటి తటస్థించుచున్నవి. వీనినుండి తమహృదయమును రక్షించుకొనుటకు తత్కారణములైన విషయములను విడిచిపాఱిపోవుటయే సాధనమని కొందఱు భ్రమించుచుండిరి. ఇందువలన వారీవికారములకుఁ జిక్కి మఱింత బాధపడుచుండిరి. మనోవికారములకు హేతువులయిన విషయముల విడిచి దూరముగా తొలఁగియున్నంత మాత్రముచేత నవి మనహృదయములనుండి తొలఁగనేరవు. ఓరిమిగలిగి నమ్రభావముతో వానిని భరించియుండుటయే వానిని జయింపఁగలిగిన యుత్తమసాధనము.

ఇందుమూలమున మనలబాధించుచున్న శత్రువులకన్నను మనమధికబలాఢ్యుల మగుచుంటిమి. ఈమనోవికారములకు లోనుగాకుండుటకు మఱియొకసాధనము గలదు. అదిమన

స్సుయొక్క యుద్రేకమును నశింపఁజేయుటయే. అందువలన మనస్సు నేవికారమంట నేరదు. అంతియేగాని మనోవికారముల కనుగుణ్యములయిన బాహ్యవిషయములను విడిచినంతమాత్రముచేత నవి నశింపనేరవు. మనస్సుయొక్క యుద్రేకమును నడఁచిపెట్టకయే యందుకు కారణములైన బాహ్యవిషయముల విడిచిపెట్టుటవలన కొంతవఱకు లాభముగలిగియున్నను నది సరియైన యాత్మాభివృద్ధి గానేరదు. బాహ్యములైన వికారహేతువులను విడిచిపెట్టినను యావికారము లంతరంగమును నాశ్రయించియుండుటచే పూర్వముకన్న నెక్కుడు సత్తువతో బాధించుచుండును. ఈవికారహేతువులకుఁ గ్రమక్రమముగా నలవాటుపడి యోపికగలిగి దీర్ఘకాలము వానిని సహించియుండుటచేతను యీశ్వరధ్యానముచేతను మనమనోవికారము లను పూర్తిగా నిర్జింపఁగలము. ఈవికారములు నీమనస్సును బాధించుచున్నప్పుడు చక్కని యుపదేశములఁ బరిగ్రహింపుము.

మనోవికారములచే బాధింపఁబడుచున్నవానిని నీవెన్నడు ద్వేషింపకుము. నిన్ను నీవుపశమించుకొనినట్లు వానినిసయితముపశమింపఁజేయుము. చిత్తమునకు నిశ్చలత్వములేకపోవుటచేతను భగవంతునియందు నమ్మకము లేకపోవుటచేతను మానవహృదయము లీవికారములచే బాధింపఁబడుచున్నవి. చుక్కానిలేని నావ సముద్రతరంగములచే ముందువెనుకలకు నీడ్వబడినట్లు స్థిరత్వములేని చిత్తము పెక్కువికారములచే ననేకవిధముల నాకర్షింపఁబడుచుండును. అగ్ని బంగారముయొక్క

పరిశుద్ధ, కల్మషములను ఋజువుఁ జేయుచున్నట్టు వికారహేతువులు మానవునియొక్క యోగ్యాయోగ్యతలను లోకమునకు వెల్లడించుచున్నవి. వికారము మనస్సున బాధసూపిన తరుణముననే దానిని గనిపెట్టఁగలిగినయెడల యీశత్రువును మనము మాత్రముగా జయింపఁగలుగుదుము. ఈవికారములు హృదయమున సంచరించుచున్నప్పుడు దానిని పైకిఁ దలఁజూపనీక పెఱికివైచినయెడల నది హృదయమునఁ బాదుకొననేరదు. "రోగము శరీరమునఁ బాడమిన వెంటనే దానినడ్డుపెట్టవలయును. దానిని నుపేక్షించి వైద్యుఁడు వచ్చువఱకుఁ గాలయాపనముజేసినయెడల యది శరీరమునందు వ్యాపించును" అని బుద్ధిమంతుఁడు వ్రాసినసంగతిని జ్ఞప్తికిఁదెచ్చుకొనుము. ఈవికారము ప్రారంభమున నొకచిన్నసూచనగా హృదయమున నుదయించును. తరువాత నది గొప్పయాలోచనగా పరిణమించి యానందరసముతో పిలివిరియుచుండును. తుదకది దుర్మార్గమున బ్రబలి మోహానురాగములఁ బుట్టించుచుండును. ఈపాపిష్టి శత్రువిట్లు క్రమక్రమముగా విజృంభించి మనస్సును వశపఱచుకొనుచున్నది. ప్రారంభములో మనము దానిని నణఁచిపెట్టకపోవుటచేతనే యది యిట్లు విజృంభింపఁగలుగుటకుఁ గారణమగుచున్నది. మనసుయొక్క బిగివీడినకొలదిని మానవుఁడంతకంతకు మగటిమిచెడి బలహీనుఁ డగుచుండును. మనస్సుయొక్కబలము క్షీణించినకొలదిని దానిశత్రుబల మతిశయించు

చుండును. కొందఱు ఆధ్యాత్మికజీవితమున కాదియందు మనో వికారములచే మిగుల బాధింపఁబడుచుందురు. కొందఱంత మందు బాధింపఁబడుదురు. మఱికొందఱు జీవితకాలమంతయు బాధింపఁబడుదురు. కొందఱీశ్వరుఁడు తమకు దయచేసియున్న జ్ఞానమునుబట్టియు ధర్మబుద్ధినిబట్టియు మనోవికారములమూలమున స్వల్పముగా బాధింపఁబడుచుందురు. ఈమనోవికారము లీశ్వరరాజ్యమునకుఁ బ్రతిబంధకములై యున్నను వానిని నిర్జించి యీశ్వరరాజ్యము ననుభవింపఁదగిన సాధనము లీశ్వరునివలననే యేర్పఱుపఁబడియున్నవి. కావున మనోవికారములు మనకు సంభవించుచున్నప్పుడు మనము నిరాశఁజెంద నవసరము లేదు. మనకు భంగపాటులును కలవరములును తటస్థించినప్పుడు వానినుండి తప్పించుకొనుటకు నీశ్వరసేవతప్ప వేఱుసాధనమేదియుఁ గనుపించదు. ఇట్లనే మనోవికారములు మనల బాధించుచున్నప్పుడు వానినుండి విముక్తిఁజెందుటకు నీశ్వరోపాసనము ముఖ్యసాధనము. "మనోవికారముల నేర్పరచిన భగవంతుఁడు వానిని నిరోధించుటకుఁ దగిన సాధనములను నయిత మేర్పరచి యుండెను." అని "సెంటుపాల్" అను నొక పరమభక్తుఁడు నుడివియుండెను. కనుక నీకు సంభవించుచున్న ప్రతిమనోవికారమునందును నమ్రభావముతో నీచిత్తము నీశ్వరాయత్తము జేయుము. భావమునందు నమ్రుఁడవై యున్న వానిని నీశ్వరుఁడు తప్పక నుద్ధరించును.

మనోవికారహేతువులవలనను, బాధలవలనను మానవుని యాత్మాభివృద్ధి శోధింపఁబడుచున్నది. అందువలన వాఁడు పొందఁబోవుచున్న సత్కారమునయిత మతిశయించుచున్నది. వాని యోగ్యత లోకమునకు ఋజువుచేయఁబడుచున్నది. కష్టములును పరీక్షలును తటస్థించనంతవఱకు మానవుఁడీశ్వరుని యందు భక్తివిశ్వాసములుగలిగియుండుట యొకఘనకార్యము గాదు. కష్టసమయములయందును పరీక్షసమయములయందును నీనిదానమంతయు నీశ్వరునియందు నిలిపి యోరిమితో వానిని భరించుచు నీశ్వరేచ్ఛననుభవింపఁజూచుటయే నిజమైనభక్తిభావముయొక్క సూచికము. అప్పుడు నీవు మతమునందు దగినంత యభివృద్ధిజెందియున్నట్లు తెలిసికోఁబడుదువు. భగవంతునియెడల నిట్టినిరోధముగలిగినవారుమాత్రమే మనోవికారములనుండి సంరక్షింపఁబడుచుండిరి. కొందఱు మనోవికారములనుండి తమ్ము తాము కాపాడుకొనఁబ్రయత్నించుచుండియు ప్రతిదినము సంభవించుచున్న స్వల్పములకు లోనగుచుండిరి. కనుక వారు వినమ్రులయి స్వల్పవిషయములయందు నయితము తమ మనోదుర్బలత్వమును కనిపెట్టి గొప్పవిషయములయందు తమ రెంతమాత్రమునెక్కుడుగానట్టు భావించుచుండిరి.

13 వ సిరపాటు.

నీదృష్టియంతయు నీయందుమాత్రమే నిలుపుము. ఇతరులగుణములను చేష్టలను విమర్శింపక విడిచిపెట్టుము. పరుల

వ్యాపారము లిట్టివని చెప్పకొనుటవలన ప్రయోజనము లేదు. ఇతరుల వ్యాపారములయందలి మంచిచెడ్డలను విమర్శించుటలో నీవు వేగిరపడుచుందువు. అందువలన నీకు పాపము సంభవించును. ఇతరులను విమర్శించుటకంటె తమ్ము తాము విమర్శించుకొనుటయు విచారించుకొనుటయు మిగుల క్షేమకరము. మనయిష్టము ననుసరించి మనవిచారణ నడుపఁబడుచుండును. న్యాయవిచారణ పక్షపాతములవలన భ్రష్టీకరించుచుండును. మనము చేయుచున్న వ్యాపారములన్నిటియందు భగవత్ప్రీతినిమిత్తము మాన పరిశుద్ధభావమును గలిగియున్నయెడల మనయుద్దేశములకు విరోధము సంభవించినప్పుడుసయితము కలతనొందనేరము. విషయముయొక్కయథార్థస్థితిని నిశ్చయించుటలో పక్షపాతము, అసూయత మొదలయినవి స్వతస్సిద్ధముగాహృదయమున జనించుటవలనగాని యితరులు చెప్పినమాటలను విశ్వసించుటవలనగాని మనము తప్పుత్రోవను బడుచుందుము. కార్యాచరణమునందనేకులు స్వార్థపరులైయుండియు తమస్వార్థపరత్వమును గుర్తింపకయే తమలాభమును, యానందమును బడయనపేక్షించుచుండిరి. వారు కార్యములు తమయిచ్ఛానుసారముగా జరుగుచున్నంతవఱకు మనస్సంతుష్టిని బొందుచుండిరి. కాని యవి తమకుఁ బ్రతికూలముగా సంభవించుచున్నప్పు డతిశీఘ్రములో కలవరము జెందుచుందురు. భావములును, అభిప్రాయములును వేఱువేఱుగానుండుటచే స్నేహితులయందును

మతస్థులయందును, దైవారాధికులయందును, కవులును, వైరములును సంభవించుచున్నవి. పూర్వమునుండియు నలవడియున్న యలవాటును విడిచిపెట్టుట బహుప్రయాసకరము. స్వకీయములయిన యభిప్రాయములకును భావములకును మనఃపూర్వకముగా వ్యతిరేకించి నడువగలిగినవారెవ్వరును లేరు. యేసుక్రీస్తునకు నిన్ను లోబఱచెడుశక్తి కన్న నీస్వకీయ హేతువిచక్షణశక్తియందును, ఆలోచనయందును, పరిజ్ఞానముయందును నాధారపడుచున్న యెడల నీయధ్యాత్మిక జీవితమునందభివృద్ధి జెందుటకు దీర్ఘకాలమవసరముగలిగియుండును. మనమన్ని యెడలను భగవంతునికి బరమవిధేయులమై సంచరించుచుండుట భగవత్సంకల్పము. మనహృదయము వానిప్రేమచే రవులుకొల్పబడుచున్న యెడల మానవునికి యమితమైయున్న హేతువిచక్షణశక్తియొక్క హద్దును నతిక్రమింపఁగలము.

14 ధర్మకార్యములు.

మానవునియందు మనకుగల ప్రేమను బట్టిగాని లేక మతియే యితరవిషయమునకొఱకు గాని చెడుగు నెన్నఁడును చేయఁగూడదు. ఆకార్యమొకానొకనికి నవసరమైయుండవచ్చును. అది వానికి లాభకరమగుటచే నది స్వతస్సిద్ధముగా చెడ్డకార్యమైనను మంచికార్యముగానే కనుపింపవచ్చును. అయినను నొకనికి లాభముగలుగుచున్నంతమాత్రముచేత చెడుకార్యము నెన్నడును జేయరాదు. అందువలన వానికి మంచిచేయు లేక

పోతినని నీకు జిజ్ఞాసగలిగినయెడల యీమంచివానికి న్యాయమైన మతియొకవిధముగా గలిగింపుము. అపుడు నీవు మంచికార్యమును జేయకవిడిచిపెట్టినవాఁడవుగావు. అపుడు నీవెక్కువ మంచికార్యమును జేసినవాఁడవగుదువు. దానధర్మము శూన్యమైనప్పుడు బాహ్యవ్యాపారమెట్టిదైనను నిరర్థకము. ధర్మబుద్ధితోఁజేయఁబడిన దానము లేశమాత్రమైనను తృణీకరింపఁబడక సత్ఫలదాయకంబై యధికంబుగాఁగొనియాడఁబడుచుండును. దానముజేయఁబడిన పదార్థముకంటె దాతయొక్క హృదయశుద్ధి యధికముగా పరిగణింపఁబడుచుండును. పాత్రత నెఱిగి తనకు శక్తిగలిగినంతవఱకు దానముచేయువాఁడును మిగుల పరిశుద్ధమైన ప్రీతితో దానముచేయువాఁడును తనయిచ్ఛనెంతమాత్రము ననుసరింపక లోకహితార్థము దానముజేయువాఁడును మహాదాతలని చెప్పఁబడుదురు. నిజముగా ప్రాకృతములయిన పెక్కుకార్యములు ధర్మబుద్ధివలన బయలువెడలుచున్నట్లు కనుపించి దానములని భ్రమింపఁజేయుచున్నది. కొన్ని దానములు పేరుకీర్తులనిమిత్తమును స్వలాభము నిమిత్తమును తమయానందము నిమిత్తము నాచరింపఁబడుచున్నవి. నిజమైన నెఱదాత తననిమిత్తమెంతమాత్రము యోచింపక సర్వకార్యములయందును భగవత్ప్రీతినే కోరుచుండును. అతఁడెవరియందును ద్వేషబుద్ధిని గలిగియుండఁడు. తన సుఖమునం దించుకయునానందింపఁడు. ఉత్తమకార్యములన్నిటికన్నను భగవంతునియందు తానానందించు

టకుఁ గోరుచుండును. అతఁడు మంచి నించుకయు మానవు నియం దారోపించుటలేదు. ఎవనియందు మహాత్ములు తాము పొందవలసియున్న ఫలమును కనిపెట్టియుండిరో భక్తవరులంద ఱును సదా యెవనియందు విశ్రమించుచుండిరో, సర్వవిషయ ములు ఎవనియందు పుట్టుచున్నవో యట్టి పరమాత్మునకు సర్వ ము నారోపించుచుండును. నిజమైన ధర్మబుద్ధి యణుమాత్ర మైనఁ గలిగియున్నయెడల, ప్రపంచవిషయములన్నియు వా నికి నిరర్థకముగాఁ గనుపించును.

16 పరులలోపములను సహించుట.

తనయందలి లోపములనుగాని పరులయందలి లోపము లనుగాని తానుచక్కఁదిద్దుకొనఁజాలనప్పుడు భగవంతుఁడు వా నిని జక్కఁదిద్దువఱకు నోరిమితో భరింప నేర్చుకొనవలయు ను. అట్లు భరింపనేర్చుకొనుట మిగుల క్షేమకరమని గాఢ గా నమ్ముము. అందువలన నోరిమియందు నీవుజెందియున్న యభివృద్ధిగనిపెట్టఁగలుగుదువు. ఓరిమిశూన్యమైనప్పుడు నీవెట్టి సత్కార్యముజేసినను నది విలువగలిగియుండనేరదు. నీకట్టికష్ట ము తటస్థించినప్పుడు దానిని సహింపసామర్థ్యమును దయచేయు టకు పరమేశ్వరుని వేఁడుకొనుము. నీవెవనినైన నొకటిరెండు మారులు మందలించినను వాఁడు దానిని వినకయుండునేని నంతకై వారల నీవుద్వేషింపక యీశ్వరేచ్ఛానుసారము జరుగగలందు

లకు దానినంతయు నీశ్వరునకు విడిచిపెట్టుము. ఒరు బాగుగా దిద్దగలిగిన మహానుభావుఁడొక్క యీశ్వరుఁడే. నీవునయితము పెక్కుదోషములను లోపములను గలిగియుంటివి. వానినెల్ల నితరులు భరింపవలసియుండిరి. కనుక నీవితరులయొక్క నేరములను లోపములను జక్కగా భరింపనేర్చుకొనుము. నీవితరులను నడువఁగోరినట్లు నీవు నడువలేనియెడల వారు నీవుకోరినట్లెట్లు నడుచుచుందురు? మన మితరుల నిర్దోషులుగా నుండఁగోరుదుముగాని మన దోషముల నివృత్తిజేసుకొన ప్రయత్నింపము. ఇతరుల నేరములు చక్కఁదిద్దబడవలయునని కోరుదుము. కాని మన లోపములు చక్కదిద్దఁబడుటకుఁగోరము.

ఇతరు లేదయిన నివ్వబడినయెడల నది మన కసూయాకరముగా నుండును. మనముకోరినదాని నెవ్వరైన లేదని నిరాకరించినయెడల నది మనకుఁ బ్రాణసంకటముగా గనుపించును. మనము మననిర్బంధమున కించుకయు నిష్టపడక యితరులు శిక్షయందు కఠినముగా నిర్బంధింపఁబడ నభిలషించుచుందుము. ఇందువలన మనము మనతోడిమానవులయెడల సమరసభావము నెంతవఱకుఁ గలిగియుంటిమో, ప్రత్యక్షముగాఁ గనుపించుచున్నది. లోకమందఱును నీతియందును జ్ఞానమునందును పరిపూర్ణులయి యున్నయెడల భగవత్ప్రీతినిమిత్తము మనతోడిమానవులనుండి మనమనుభవించుట కేదియుండును? కనుకనే భగవంతుఁ డితరులభారమును మనము వహింపనేర్చుకొనుటకు దీనినంతయు నియమించెను. దోషములేని వాఁడెవ్వఁడును గనుపించఁడు.

బాధలేనివాఁడెవ్వఁడు కానరాఁడు. పరిపూర్ణుఁడెవ్వఁడును లేఁడు కనుక మనము పరస్పరసహనమును, అన్యోన్యసహాయమును, నుపదేశంబులును, మందలింపులును గలిగియుండవలయును, కష్టములును, బాధలును నెవరెంతవఱకు మనోబలమును గలిగియున్నదియును, ఎవరెంతవఱకు యోగ్యతను గలిగియున్నదియును పరీక్షించుచుండును. కష్టసమయములును, బాధలును, మానవునకు మనోదౌర్బల్యత్వమును గలిగింపవు. కాని, వాని యోగ్యతాయోగ్యతలను మాత్రము లోకమునకుఁ జూపఁగలిగియుండును.

17 ఏకాంతజీవితము.

నీ వెల్లవిషయములను జయించి చిత్తవిశ్రాంతి ననుభవింపఁగోరినయెడల నెల్లవిధముల యహంభావమును పూర్ణముగా నశింపఁజేసికొనవలయును.

మతిసంఘమునందుగాని, మానవసంఘమునందుగాని సంబంధమును గలిగియుండియు నసహాయముగా సంభాషింపఁగలుగుటయు మరణపర్యంతము తదేకదీక్షతో నిలిచియుండుటయు, తేలిక విషయములు గావు. ఎవఁ డీవిధమున పావనజీవితమున జీవింపఁగలుగునో, ఎవఁడు మరణదశయందుఁ బ్రాణముల సుఖముగా విడిచిపెట్టఁగలుగునో యాతఁడుమాత్రమే నిజమైన యదృష్టవంతుఁడు. నీవీవిధముగా నుండఁగోరినయెడల యధ్యాత్మికజీవితమునందు చక్కఁగా నభివృద్ధిజెంది యీలోకమునుండి తెఱుము

కొట్టఁబడుచున్న పరదేశవాసివిగా భావించుకొనుము. నీ విశ్వాసజీవితము ననుష్ఠింపఁగోరిన యెడల యీలోకవ్యాపారములయందు భగవంతునికొఱకు నున్మత్తునివలె నుండుము. శిరోముండనాదిచిహ్నముల వహించినంతమాత్రమున సన్యాసి గానేరఁడు. పవిత్రతను చక్కదిద్దుకొనుటయు పరిపూర్ణమైన యింద్రియనిగ్రహమును నిజమైన భక్తునిగా నొనర్పఁదగిన విషయములు. ప్రతివిషయమునందును దనయాత్మను తరుణోపాయమైనది. ఈశ్వరతేజస్సును కనిపెట్టలేనివాఁడు నిరర్థకజీవుఁడై కష్టములను బాధలను ననుభవించుచుండును. లోకమెల్లరకును దాను పరమవిధేయుఁడై తానందఱికన్నను నధమాధముఁడని పరిగణింపలేనివాఁడు దీర్ఘకాలము చిత్తవిశ్రాంతి ననుభవించుటకసమర్థుఁడగుచుండును. నీవీలోకమున నవతరించుటకు కారణ మెల్లరను సేవించుటకే గాని నొకరినైనఁ బరిపాలించుటకు గాదని తెలిసికొనుము. కష్టములకోర్చి పనిజేయుటకు నీవీలోకమున సృజింపఁబడితివి. నిరర్థకవాగ్విడంబనమువలన కాలము వ్యర్థపుచ్చుట నీజన్మోద్దేశము గాదని బాగా నెఱుంగుము. ఈయిహలోకము గాఢమైన యగ్నిగుండమువంటిది. బంగారు మగ్నిహోత్రముచే పరీక్షింపఁబడుచుండునట్లు మానవులీలోకమునఁ బరీక్షింపఁబడుచుందురు. ఈశ్వరప్రీతికొఱకు హృదయపూర్వకముగా నమ్రభావమును బడయ సంసిద్ధులయియున్న వేతప్ప యాపరీక్షయందు నిలువఁజాలరు.

18 విబుధజననిదర్శనము.

పరమపావను లయినమనయుత్తమపురుషులు జూపిన మహోత్తర మయిననిదర్శనమును కనువిచ్చి చూతుము. వారియందు పరిపూర్ణత్వ మధికవికాసముతోఁ బ్రకాశించుచున్నది. దానియందు మనము గలిగియున్న యోగ్యతయంతయు మహాసముద్రమునందు జలబిందువువలెఁ గనుపించుచుండును. వారియుత్తమజీవితములతో సరిపోల్చిచూచినప్పుడు మనజీవిత మెంత? మహాత్ములును యేసుయొక్క మిత్రులును క్షుత్పిపాసలయందును, లేమియందును, కష్టములయందును, బాధలయందును, ఉపవాసములయందును, ప్రార్థనలయందును, ధ్యానమునందును, సమాధియందును, విచారములయందును, తిరస్కారములయందును నీశ్వరుని సేవించుచుండిరి. క్రీస్తునను సరించుటకు మహాత్ములందఱు నెన్నికష్టములభరించి యెట్టిబాధలననుభవించిరి వారు పొందియున్నకష్టము లెంతఘోరములయినవి ? వారు శాశ్వతమైన పరలోకజీవితము నాశించియుండుటచే నిహలోకజీవితమునందు నిస్పృహత్వమును గలిగియుండిరి. ఆహా ! వారిజీవితము లెంతస్వచ్ఛములయినవి ! వారు వారిజీవితములయందు స్వార్థపరత్వ మించుకైన గలిగియుండిరా? వారనుభవించియున్న మనోవికారము లెంతకఠినములయినవి ! ఎంతదీర్ఘములయినవి ! అంతరంగికశత్రువులచే వారెంతతఱుచుగా ముట్టడింపఁబడియుండిరి ! అట్టిసమయములయందు వారిని నిర్వర్తించు

టకు భగవంతుని వా రెంత గాఢముగాఁ బ్రార్థించి సేవించి యుండిరి ! వా రాచరించినయుపవాసము లెంతకఠినములయినవి! ఆధ్యాత్మికాభివృద్ధికొఱకు వారు వహించియున్న దీక్ష యెంత గాఢమైనది ! దుర్మార్గమునుజయించుటకు వారు సలిపియున్న పోరాటము లెంతఘోరములయినవి. భగవత్ప్రభావమును కని పెట్టుటకు వారు వహించియున్న జ్ఞాననేత్ర మెంత పరిశుద్ధ మైనది.

పగలంతయు వారు పాటుపడి రాత్రులయందు తమకాలమునంతయు భగవంతునిప్రార్థించుటయందు వినియోగించి యుండిరి. వారు పాటుపడుచున్నసమయములయందుసయితము భగవచ్చింతనమును విడిచియుండుట లేదు. వారు తమజీవితకాలమునంతయు సార్థకపఱచియుండిరి. వారు భగవంతుని యందు గడపియున్న దీర్ఘకాలము నిమిషకాలముకన్నను నతిసూక్ష్మముగా వారికిఁ గనుపించుచుండెను. వా రొక్కొకతఱి యీశ్వరచింతనామృతాస్వాదితులై యానందపరవశత్వంబున నొడలు దెలియక శరీరధర్మములనుసహితము మఱచియుండిరి. వారు భగవంతునియందలి ప్రేమాతిశయంబున బంధుమిత్ర పరివారంబును గౌరవమర్యాదలను ఔన్నత్యవిశేషంబులను విడనాడియుండిరి. వారు లోకవిషయముల నించుకయు నభిలషింపక మహావైరాగ్యసంపన్నులై మెలఁగుచుండిరి. శరీరప్రకృతి ననుసరించి జీవనాధారము లైనపదార్థములనుసయితము వారు బడయనపేక్షించుటలేదు. ఉదరపోషణముకొఱకుఁ బ్రి

యొప్పింపనవసరము తటస్థించినప్పుడు వారు మిగుల వ్యసనము జెందుచుండిరి. లోకవిషయములయందు మిగుల పేదలై యున్నను యోగ్యతయందును భగవదనుగ్రహమునందును మహాసంపన్నులై యుండిరి. లోకదృష్టికి వారు దరిద్రులై బాధపడుచున్నను వారలయంతరంగ మీశ్వరోపశమనముతోను వాత్సల్యముతోను పరిపూర్ణమైయుండెను. వారి లోకమునకుఁ బరదేశులై యుండియు నీశ్వరునికి ప్రాణమిత్రులై తత్సామీప్యమున నివసించియుండిరి. వారు లోకదృష్టికి హాసపాత్రులై గనుపించుచుండిరి. ఈశ్వరదృష్టియందు మిగుల విలువగలిగి ప్రేమింపఁబడుచుండిరి. నిజమైననమ్రభావమున వారు స్థిరముగా నిలువఁగలిగిరి. పరమవిధేయులై యుడఁకువగలిగి జీవించుచుండిరి. దానధర్మములయందును నోరిమియందును పూనికగలిగి మెలగుచుండిరి. కావున వారధ్యాత్మికజీవితమునందు దినదినాభివృద్ధి నొందఁగలిగియుండిరి. అపారమైన యీశ్వరానుగ్రహము నొందఁగలిగిరి. ఈశ్వరానుగ్రహమును బొందఁగోరినవా రందఱికిని వారు లోకమునకు నిదర్శనముగాఁ జూపఁబడుచుండిరి. అధ్యాత్మికజీవితమునందు నభివృద్ధిఁ జెందుటకు మనలఁ బ్రేరేపింపఁదగినంతబలము గలిగి యుండిరి.

ఆహా! ప్రారంభమున మతసంఘములన్నియు నెంతగాఢమైనబలమును గలిగియుండెను. ఈశ్వరోపాసనయందు వారు గలిగి యున్నభక్తిభావ మెంతగాంభీర్యమైనది. పావనమైన యోగ్యత

కొలను వారాశించియున్న యాశ యెంతమహత్తరమైనది! వారు పొందియున్న శిక్ష యెంతకాఠిన్యమైనది! తమకున్న నభిరుచులను నెంతయుడకువతో గౌరవించుచుండిరి! వారు నడచిన యడుగులజాడ లింకను గనుపించుచున్నవి. వారి పావనత్వమును పరిపూర్ణత్వమును పూర్ణముగా వెల్లడించుచున్నవి. వారు ధైర్యసాహసములతోఁ బోరాడి యీప్రపంచమునంతయుఁ దమపాదములక్రింద నడఁగఁద్రొక్కిరి. వారిపుడు మహాత్ములని చేర్కొనఁబడుచుండిరి. వారు పాపపంకము నంటక తప్పించుకొనిరి. వారు వారి జీవితమునందు సంభవించినవిఘ్నక్లేశములను మిగుల యోరిమితో ననుభవించిరి. మాంద్యము, అశ్రద్ధ మన హృదయము నాశ్రయించియుండుటచే ప్రారంభమునందలి యావేశము క్రమక్రమముగా క్షీణించి తుదకు మతజీవితము నందు విసుగుజెందుచుంటిమి. ఆధ్యాత్మిక జీవితమునం దభివృద్ధి జెందవలయునన్న యాసక్తి నీయందు దాఁగియుండిన యెడల పరమభక్తుల జీవితమును కనిపెట్టి య[illegible]వందించుట కవకాశము గలిగియుండును.

19 వ తానుస్థానములు.

పరమభక్తుని పావనజీవితము సర్వసౌభాగ్యములుగలిగి ప్రకాశించుచుండును. వాని యంతఃకరణవృత్తి బాహ్యవ్యాపారములయందు గనుపించుచుండును. అనఁగా వాని యంతఃకరణయందు ప్రకాశించుచున్న పావనస్వభావము వాని బాహ్య

వ్యాపారములయందు ప్రసరించుచుండును. నిశ్చయముగా బాహ్యవృత్తికన్నను నాంతరంగికవృత్తి పావనత్వమున నెక్కువుగా నభివృద్ధిజెందియుండవలయును. ఈశ్వరుఁడు మన బాహ్యవ్యాపారములకన్నను ముఖ్యముగా మనయంతరంగమునే పరిశీలించి చూచుచుండును. కావున, నీశ్వరదృష్టికి మనహృదయ మెల్లప్పుడు పరిశుద్ధత్వముతో శోభిల్లుచుండుటకు నీశ్వరుని నెల్లప్పుడు ప్రార్థించుచుండవలయును. మనము ప్రారంభమున గలిగియున్న యుత్సాహావేశము ప్రజ్వరిల్లి మనమరణముపర్యంతము క్రమక్రమముగా విజృంభించుటకు "ఓపరమేశ్వరా! నేను స్థిరుఁడనై యుండుటకు నిపుడు జేయుచున్న పావనమైన యీనాప్రయత్నమునందు నాకుఁ దోడ్పడుము. నేనీ దినముననే దానిని సంపూర్ణబలముతోఁ బ్రారంభించుటకును నాయంత్యదినమువఱకు నేను దానిని గొనసాగింపసామర్థ్యము గలిగియుండుటకును నన్ననుగ్రహింపుము" అని నీవు ప్రతిదినము నాత్మబలము గలిగియుండుటకనుదినము నీశ్వరుని భక్తిపూర్వకముగా వేఁడుకొనుచుండుము. ఈ యీప్సితార్థసిద్ధి మనయుద్దేశముయొక్క బలము ననుసరించియుండును. ఈవిషయమునందు నీశ్రద్ధ యతిశయించినకొలఁదిని నీలాభ మతిశయించుచుండును.

నీసంకల్పము తుదవఱకుఁ గొనసాగక విఘాతమైనయెడల నీవు దృఢచిత్తముతో దానిని సంకల్పింపలేదని తెలిసికొనుము. మనసంకల్పవిఘాతమునకుఁ గారణము లనేకము లు

సంభవించుచుండును. మనయనుష్ఠానమునందు లోపమించుక తటస్థించినయెడల నది మనయాత్మకు గొంత నష్టము గలిగించుచుండును. ఉత్తమపురుషులసంకల్పసిద్ధి వారిబుద్ధిబలముమీఁదకన్నను నీశ్వరానుగ్రహముమీఁద నెక్కుడుగా నాధారపడియున్నది. వారు దేనిని సంకల్పించినను నీశ్వరానుగ్రహమునే నమ్మియుందురు. మనమొకటితలచిన దైవము మఱియొకటి తలచును. తనసంకల్పమును సమర్థించుకొనుశక్తి మానవునియందు లేదు. విధాయకధర్మము నెరవేర్పవలసివచ్చినప్పుడును పరోపకారముచేయఁదటస్థించినప్పుడును నీశ్వరోపాసనయందు దేనినైన గొంత విడిచిపెట్టవలసియుండును. దానినింకొకప్పుడు పరిపూర్తిఁజేసికొనఁగలము. అశ్రద్ధచేతను ననివముచేతను మనము దానిని విడిచిపెట్టినయెడల యాలోపమును మనమెన్నడును గూడ దీసికొనఁజాలము. అది మనకు హానినిగలిగించును. కార్యమును మనచేతనైనంతవఱకు నెంతచక్కఁగాఁ జేయ యత్నించినను గొంతవఱకు కొఱతయుండక మానదు. మనకుఁ బ్రతిబంధకముగాఁ గనిపించుచున్నవిషయములను మఱింత యథావిధిగా నొనర్పఁగలందులకుఁ దగినంతకట్టుదిట్టములైన నేర్పాటులను నియమించుకొనుము. మనబాహ్యజీవితమును నాంతర్యజీవితమును ప్రతిదినము జాగరూకతతో పరిశోధించుచుండవలయును. ఏలనన నీరెండు నధ్యాత్మికాభివృద్ధికి ప్రాముఖ్యములైనవి. దానిని నీవెల్లప్పుడు జ్ఞప్తియందుంచుకొనఁజాలవైతివేని ప్రతిదినము దానిని ప్రాతస్సాయంకాలములయందైనను

జ్ఞప్తికిఁ దెచ్చుకొనుటకుఁ బ్రయత్నింపుము. నీవు ప్రతిప్రాతః
కాలము నాచరింపవలసియున్న విధులను నడువవలసియున్న నడ
వడికను నిశ్చయపఱచుకొనుము. సాయంత్రమునందు నిన్ను
నీవు పరీక్షించుకొనుము. నీ వాదినమునందు నీమాటలచేతను
కార్యములచేతను భగవంతుని కెన్నిమాఱు లాగ్రహమును
గలిగించితివో, నీతోడిమానవుని నెన్నిసారులు నొప్పించితివో
నీవెఱుంగఁగలవు. దయ్యముయొక్క ప్రేరణచే నావిర్భవింపు
చున్న దుర్మార్గమును నెదిరించుటకు సాహసముతో నడుముగట్టి
నిలుచుండుము. నీయిచ్ఛను నడఁచిపెట్టుము. నీవిపుడు సులభ
ముగా నింద్రియవికారములను నశింపఁజేయఁగలవు. నీ వేసమ
యమునందును వ్రాలియుండకుము. నీవు ప్రతినిమిషము
నందును నేదియైనను పయుక్తమైనపనిని జేయుచుండుము. తెలి
వితేటలు గలిగి శరీరసాధకముల నాచరించుము. అవి యెల్లరి
చేతను నేకవిధముగా నలవరచుకొనఁబడవు. అందఱును సా
మాన్యములుగాని సాధనములను బహిరంగముగా నభ్యసింప
కుము. అట్టివిషయములు రహస్యముగా నింటికడ సురక్షిత
ముగా నాచరింపఁదగియుండును. అందఱు సామాన్యముగా
నాచరించుచున్న మతకృత్యములను నుపేక్షింపకుము. సామా
న్యవిధులను పరిపూర్ణముగాను హృదయపూర్వకముగాను నెర
వేర్చినపిదప ఇంకను నీవుసావకాశమును గలిగియుంటివేని యీ
శ్వరోపాసనయందు నీకభిరుచికరము లైననియమితకృత్యము
లను నెరవేర్పుము. అందఱు నీశ్వరోపాసనను నేకవిధమైన

నియమములతో నెరవేర్పనేరరు. ఒకనికొకవిధమైన నారాధనయు మఱియొకనికి మఱియొకవిధమైన ఆరాధనయు రుచించుచున్నది. వేరువేరు కాలములయందు వేరువేరు యారాధనలు మనకు సంతృప్తిని గలిగించుచుండును. పండుగపర్వములయందు కొన్ని విధములైన ఆరాధనలు ఆనందమును గలిగించుచుండును. మనకు మనోవికారము సంభవించుచున్న సమయమున నుపాసనావిధాన మింకొకవిధముగా నుండును. మనము నెమ్మదిగాను సుఖముగాను నున్న సమయమున మనయుపాసనపద్ధతి యింకొకవిధముగా నుండును. మనము విచారము గుందుచున్నప్పుడు మనప్రార్థనయందు కొన్ని యంశములనుమాత్రమే యోచింపుచుండుము. మనమీశ్వరుని యందానందించుచున్నప్పుడు నామకీర్తనలతో సంస్తుతించుచుందుము. పండుగపర్వపుసమయములయం దుపాసనలయొక్క మంచిపద్ధతులను నీశ్వరావేశ మతిశయించుటకొరకు నూతనబలముతో ననుష్ఠింపవలయును. ఈలోకమును విడిచి పరలోకమున శాశ్వతమైన మహాపండుగ ననుభవింపజనుచున్న యాత్రికునివలె యొక పండుగదినము మొదలు మఱియొక పండుగదినమువఱకు నీశ్వరసేవావిధానమును దృఢవిశ్వాసముతో సంకల్పించవలయును. అట్టిపవిత్రసమయములయందు పరలోకయాత్రికు మిక్కిలి జాగరూకతతో సంసిద్ధులైయుండి మనయుపాసనాఫలమును భగవత్కృపవలన త్వరలో మనమనుభవింపబోవుచున్నట్లు గాఢిగా నమ్మి నిష్కపటమైన

భక్తిభావముతో నాయుపాసనావిధులను యథావిధిగా నాచరిం
చుచుండవలయును'

ఈప్సితార్థ మింకను మనకు లభింపక కొంత వ్యవధిగ
నుపించుచున్న యెడల నీయుపాసనాపద్ధతియందింకను కొంతకొఱ
తను గలిగియున్నట్లును నీ వనుభవింపవలసియున్న ఫలమునకు
నీ వింకను నర్హుడవుగానట్లును భావించుకొని నీ వంతకన్న నె
క్కువపూనికతో నీశ్వరోపాసనావిధులను నెఱవేర్చుచు పరసౌ
ఖ్యమును నిరీక్షించుచుండుము. "ఇట్లు నిరీక్షించుచున్న సేవకు
నకు ప్రభువు ప్రత్యక్షుడై వానినాశీర్వదించి తనరాజ్యమునందు
వాని నధిపతిగా నొనరించును." (St. luke) అను మహానుభా
వుఁడు నుడివియుండెను.

20 ఏకాంతవాసనముల యందాసక్తి.

నిన్ను నీవు విచారించుకొనుట కనుకూలమైనసమయము
ను గనిపెట్టుము. భగవంతుఁడు నీకుఁ బ్రసాదించిన మేళ్ళనుగూ
ర్చి చక్కగా నాలోచింపుము. అన్యాన్యవిషయములను యోచిం
పక విడిచిపెట్టుము. నీమనస్సునకు విజ్ఞానముగలిగించెడి తార్కి
క గ్రంథములకన్న నీహృదయమునకుఁ బశ్చాత్తాపమును గలి
గించెడి యుద్గ్రంథములను నెక్కువగా జదువుము. అమితసంభాష
ణనుండియు ప్రశంసమాలిన ప్రసంగములనుండియు నిన్ను నీవు
విముక్తిజేసుకొనుము. లోకవదంతులను చెవియొగ్గివినకుము. అ

ష్ఠమైన నీవు మంచియోచనలయోచించుటకుఁ దగిన పావకాశ
మును గలిగియుందువు. మహాత్ములందఱును పరమార్థ విషయ
ములయోచింపవలసి వచ్చినప్పుడు మానవసామీప్యమును విడి
చి యాశ్రమునియందు నివసించుచుండిరి.

"నేను మానవునితోఁ గూడియున్నప్పుడెల్ల మానవత్వ
ముకొంత భ్రష్టీకరించుచున్నది" అని యొక బుద్ధిమంతుఁడు చెప్పి
యుండెను. మనము దీర్ఘసంభాషణను జొచ్చినప్పుడీ మాటల
యొక్క సత్యము మనకు కొంత యనుభవమునకు వచ్చుచున్నది
మితముగా సంభాషించుటకంటె సంభాషణను పూర్ణముగా విడి
చిపెట్టి మౌనముతో నుండుటయే సులభసాధ్యము. మానవస
ముదాయమును జేరి సంభాషణయందు జాగ్రతగానుండఁ బ్రయ
త్నించుటకంటె యింటికడ నొంటరిగా నుండుటయె సులభసా
ధ్యము. కావున అధ్యాత్మిక జీవితమును బొందఁగోరినవారందఱు
ను జనసమూహములవిసర్జించి భగవంతునితో మెలఁగఁగోరుటయే
యాచరణీయము. ఇంటికడనొంటరిగనుండ నేర్చినమానవుఁడుతప్ప
బహిరంగముగా జనసమూహము నెదుట నిర్భయముగా కనుపిం
పఁజాలఁడు. మౌనముతో నుండనేర్చినవాఁడుదక్క తదన్యులెవ్వ
రును సురక్షితముగా సంభాషింపనేరరు. తానొకరికిలోబడియుం
డనేర్చిన నేతప్ప యితరులను తానుచక్కగా నాజ్ఞాపింపఁజాలఁడు.
అంతరాత్మయొక్క యోగ్యతా పరిమాణమును బడయఁగలిగిన నే
గాని సుఖముగానానందింపఁజాలఁడు మహాత్ములు పొందియున్న
నిర్భయత్వము భగవద్భయము ననుసరించియున్నది. యోగ్యత

తోను యీశ్వరవాత్సల్యముతోను వారు జక్కగాఁ బ్రకాశించు చుండుటచే నధిక దైన్యముతో నెమ్మొగమూర్చి తాము చింతించు చుండిరి దుర్మార్గులు పొందియున్న నిర్భయత్వము గర్వమునుం డియు అహంభావమునుండియు బయలువెడలుచున్నది కాని తుదకది వినాశముగా పరిణమించుచున్నది నీవెంత పరమభక్తుఁడవై యున్నను నిహజీవితమునందు నీవు నిర్భయత్వము గలిగియుంటి వని యూహింపకుము.

నీవు మానవుని యెన్నికయందు దైన్యనికుఁడవని పరిగణింపఁ బడుచున్నను నీవు కలిగియున్న అహంభావమును బట్టి అనేక మారు లపాయము నొందుచుంటివి. అట్టిసమయములయందు మ నోవికారహేతువులనుండియు కష్టములనుండియు నీవు పూర్తిగా విముక్తి నొందనేరకుండుట నీకు క్షేమకరము. ఏలనన వారు కష్ట ములవలనను మనోవికారములవలనను నీవు తెరుమఁగొట్టఁబడని యెడల నీగర్వమును అహంభావమును నతిశయించి ప్రపంచ సుఖములయం దధికానురాగమును గలిగియుందువు. అస్థిరము లైన సుఖములకును అశాశ్వతమైన యానందమునకును బ్రయ త్నింపని యుత్తమపురుషుఁడు తనయంతరంగమును నెంతో యోగ్య ముగా సంరక్షించుకొనుచుండెను. ప్రపంచవిషయములకు లొంగని పుణ్యపురుషుఁడు తనహృదయపావనత్వమును నెట్లు కా పాడుకొనుచుండెను! నిరర్థకములైన చింతలను హృదయము నుండి వెడలఁద్రోసిన మహానుభావుఁ డెట్టి చిత్తవిశ్రాంతిని నెమ్మ దిని ననుభవించుచుండెను. అట్టిపుణ్యాత్ముఁడు ప్రపంచకవిష

యముల నించుకయు నాశింపక తనవిశ్వాసము నంతయు భగ
వంతునియందుమాత్రమే నిలిపి పరమార్థవిషయమునే యెల్లప్పుడు
యోజించుచుండును. లేనియెడల గాంభీర్యమునయను తాపము
లభింపనేరవు. నీవు నిజముగా నను తాపమును బొందదలంచితివేని
ప్రపంచకల్లోలము నిన్నంటకుండునట్లు ఏకాంతమైన నీమం
దిరము ప్రవేశించి “నీవు నీ మనస్సుతో కలసి సంభాషించుకొ
నుము. అపుడు నీవు నెమ్మదిని గలిగియుందువు” అని యొక
బుద్ధిమంతుడు చెప్పినట్లు చేయుము. ఆమందిరమునకు వెలుపల
నున్నప్పుడు నీవుపోగొట్టుకొనిన దానిని నీ మందిరమున నున్న
ప్పుడు మరల పొందగలుగుచుంటివి. ఈశ్వరోపాసన బహుర
హస్యముగా నాచరింప నభ్యసించితివేని దానిమహిమను నీవుకని
పెట్టగలుగుదువు. దానిని క్రమముగా ప్రతిదినము నీవభ్యసిం
పవేని యది నీకు రుచింపనేరదు. అధ్యాత్మిక జీవితముయొక్క
ప్రారంభమునుండియు నీయేకాంతోపాసనాపద్ధతి నభ్యసించి
తివేని తుదకది నీకు ప్రాణమిత్రునివలె ప్రియతమమై నూత
నోపశమనమును గలిగించుచుండును. మౌనముతోను నెమ్మది
తోను భక్తివిశ్వాసములగలిగియున్న యాత్మ చక్కగా నభి
వృద్ధిజెంది వేదమునందు దాగియున్న రహస్యముల గ్రహింపనే
ర్చియుండును. అపుడు ఆత్మ యనుతాపదుఃఖముచే బ్రవహిం
చుచున్న కన్నీటిధారలచే దడుపబడి శుచియై పావనత్వముతో
భాసిల్లుచుండును. ప్రపంచకముయొక్క సంక్షోభమునకు తా
ను దూరమైపోలేదని సృష్టికర్తయైనపరమేశ్వరునితో దానది

కపరిచయమును గలిగియుండును. మానవుఁడు బంధుమిత్రాదులను నితరపరివారవర్గమును విడిచి దూరముగానున్నకొలఁదిని భగవంతుఁడు తన్ను బరివేష్టించియున్న దేవతాసమూహముతో వానిని సమీపించుచుండును. తన యాత్మాభివృద్ధికి తగినజాగ్రతతో గమనించుచుండుట మిగుల క్షేమకరము. ఈశ్వరజీవితమును తాను బూర్ణముగా ననుష్ఠించుటయు లోకవ్యవహారములయందు తాను తెలుచు కనుపించకుండుటయు మిగుల వినుతింపఁదగిన విషయములయి యున్నవి.

చూడఁగూడనివిషయమును నీవు జూడ నేలనభిలషించెదవు. ప్రపంచకము గతించుచున్నది. అందుజనించుచున్న మోహావికారము నయితము నశించుచున్నది. ఇంద్రియజన్యములైనకోరికలు మఱల నలుదిక్కులకు ద్రిప్పుచున్నవి. కాని, కాలము గతించినప్పుడు నీవు దేనిని మూట కట్టుకొనిపోగలవు? తరితపించుచున్న మనస్సును పాపపంకిలమైన హృదయమును నీవు నీతో గొనిపోగలిగిన విషయములు సంతోషముతో ప్రయాణము జేసినవాడు విచారముతో యింటికి మరలవలసియుండును. సంతోషప్రదమైన సంధ్యాకాలము దుఃఖజనకమైన ప్రాతఃకాలమును సూచించుచుండును. ఇంద్రియలోలత్వము ప్రారంభమున సుఖకరముగాను ఆనందదాయకముగాను గనుపించుచున్నను తుదకది దుఃఖముగా పరిణమించుచుండును. ఇక్కడ నీవు చూడఁజాలని విషయమును నావల నెక్కడఁజూడఁ

గలవు. పృథివ్యాపస్తేజో వాయురాకాశము లనెడి పంచభూతములను గను దెఱచి చూడుము. ఈకనుపించుచున్న పదార్థము లన్నియు నీ పంచభూతములతోఁ జేయఁబడినవే. ఇవియన్నియు నస్థిరపదార్థములే. ఇందు శాశ్వతమైనపదార్థమేదియు గనుపించదు. ఈశాశ్వతపదార్థను మఱియొకచోట జూడఁగలవనితలంచుచుంటివి. ఆస్థితిని యెన్నఁడును బొందఁజాలవు. ఈప్రపంచకమును నిందలి యావత్తుపదార్థములను నేకదృష్టితో నీవు జూడనేర్చితివేని యిదియంతయు మిథ్యాస్వరూపము గాక వేఱొకవిధముగా గనుపించదు. నీవు నీదృష్టిని పైకి నిగిడించి పరమేశ్వరునివంకఁ జూడుము. నీయశ్రద్ధను పాపములను క్షమింప వేఁడుకొనుము. వ్యర్థడంబములను నిరర్థకజీవులయిన డాంబికులకు విడిచిపెట్టుము. పరమేశ్వరుని కటాక్షమును బొందఁదగిన సాధనములను జక్కఁగా గమనింపుము. నీవు కూర్చుండియున్న గదితలుపును జక్కఁగా మూసిపెట్టుము. ఈశ్వరుని నిన్నుఁ జేరఁబిలువుము. ఆతని ప్రేమాస్పదమైన ప్రాణబంధువునిగాఁ బ్రేమింపుము. నీవు నీ గదియందు వానియనుబంధమున బంధింపఁబడియుండుము. అందువలన నీవు పొందుచున్న యానందమును చిత్తశాంతిని మఱియొకవిధమున నెచ్చటను బొందఁజాలవు. దీనిని విడిచి యితరతావులకుఁ జనవొల్లనప్పుడును నిరర్థకములైన లోకవృత్తాంతములను చెవియొగ్గి వినవొల్లనప్పుడును చిత్తవిశ్రాంతియొక్క యానందమును నెడతెగక ననుభవింపఁగలవు. కాని, నీ వెప్పుడైన లోకవృత్తాంత

ములఁ జెవియొగ్గి విననభిలషించినప్పుడు చిత్తవైకల్యము ననుభవించవలసియుండును.

21 హృదయానుతాపము.

నీవు నిజముగా నధ్యాత్మికాభివృద్ధిని జెందఁగోరిన మొదల భగవద్భీతిని నెల్లప్పుడు హృదయమున గలిగియుండుము. అధిక స్వాతంత్ర్యమును గలిగియుండుట కెన్నడు సమ్మతింపకుము. నీయింద్రియముల నన్నిటిని నీస్వాధీనమునందుంచుకొనుము. తుచ్ఛసుఖముల ననుభవించుట కెన్నడును బ్రయత్నింపకుము. నీవు నిజమైన హృదయానుతాపమును గలిగియున్నప్పుడు నిష్కపటమైన భక్తిశ్రద్ధలు నీ హృదయమున నుదయించును. హృదయానుతాపము పెక్కువిధముల యాత్మసుఖమునకు కారణమగుచున్నది. అది శూన్యమయినప్పుడు సర్వసుఖములు నశించుచున్నవి. మానవునియొక్క దుస్థితిని యోచించినప్పు డిహజీవితము పూర్ణముగా దుఃఖభాజనమయినట్లు గనుపించుచున్నది. మనుష్యమాత్రుఁ డెవ్వఁడును యిహజీవితమున సుఖింపలేకపోవుట యాశ్చర్యముగానున్నది. ఈజీవితమునం దనుభవింపఁబడుచున్న బాధలును కష్టములును నసంఖ్యములుగా నున్నవి. మన మనస్సునకుఁ దగినసామర్థ్యము లేకపోవుటచేత మనయందలిలోపములను చక్కగా యోచింపలేకపోవుచుంటిమి. అందువలన మనయాత్మనొందుచున్న పరితాపమును మనము గుర్తింపలేకపోవుచుంటిమి. మనము నిజ

ముగా దుఃఖింపవలసియున్న సమయమున నవ్వుచుంటివి. పావన మైనయంతరంగము నందు భగవద్భీతిని గలిగియున్న నే దప్ప నరిమైనస్వాతంత్ర్యమును, నిజమైనయానందమును గలిగియుండ నేరము. తనకు ప్రతిబంధకములుగా నున్న మనోవికలముల విస ర్జించి యనుతాపముగలిగి తనయాత్మయం దీశ్వరానుసంధాన మును గలిగియున్న మానవుఁడుమాత్రమే సుఖించుచుండును. తనహృదయము నకుమాలిన్యమును, భారమును గలిగించుచున్న ప్రతిలోకవిషయమును విసర్జించినమానవుఁడుమాత్రమే నిజ ముగా సౌఖ్యవంతుఁడు. మలినములైన లోకవిషయముల విసర్జించుటకు ధైర్యసాహసములతోఁ బ్రయత్నింపుము. ఒక యభ్యాసము దానికి ప్రతికూలమయిన మఱియొకయభ్యాస మువలన మాన్పఁబడును. ఇతరులపరిమేయమును నీవెంత మాత్రము కలుగఁజేసికొనక వారిని వారికివిడిచిపెట్టఁగలి న తెలివితేటలను నీవు గలిగియుంటివేని వారు నీ కార్యమును నివు చక్కఁగా నిర్వహింపఁగలుగుటకు నీకు నిన్ను విడిచిపెట్టుదురు. ఇతరులవ్యాపారములయందు నీవించుకయును ప్రసక్తి గలిగి యుండకుము. నీవు మహాప్రభావప్రయోజకునివలె గొప్పగొప్ప వ్యాపారములయం దెంతమాత్రము ప్రమేయము గలిగియుండ కుము. నీవు నీ దృష్టిని యెల్లప్పుడు నీ యందుననే యుంచుము.

నీవు స్నేహితులను మందలించుటకన్న నిన్ను నీవు ముఖ్యముగా మందలించుకొనుము. మానవులయొక్క యను గ్రహమును నీవు బొందఁజాలనప్పుడు నీ వందులకు విచారింప

సుము. నీవు నిజమైనయీశ్వర సేవకుఁడ వగుటకును పరమభాగవతశిఖామణివై ప్రకాశించుటకును తగినంత యోగ్యతతోను జాగరూకతతోను ప్రవర్తింపలేకపోవుచున్నందుకు విచారింపుము. ఈజీవితమున శరీరసౌఖ్యమును నింద్రియ సుఖములును తఱచు సంభవింపకుండుట మిగుల క్షేమకరమని యోజింపుము. మన మీశ్వరోపశమనమును బొందలేకపోవుటకును నీశ్వరోపాసనయందు దాసక్తిగలుగకపోవుటకును కారణమేమనఁగా ప్రాపంచికోపశమనముల నభిలషించుట, యింద్రియసుఖములను విడిచిపెట్టలేకపోవుటయు. ఇందుచే నీ వీశ్వరోపశమనమునకెంతమాత్ర మర్హుఁడ లేకపోవుటయేగాక ప్రపంచకకలతల ననుభవింపఁదగియుంటివని యోజించుకొనుము.

మానవుఁడు పరిపూర్ణమైన హృదయానుతాపమును గలిగియున్నప్పుడీప్రపంచమంతయు విషప్రాయముగాను నిహలోకజీవితము మిగుల భారముగాను గనుపించుచుండును. నిజముగా బుద్ధిమంతుఁడైనవాఁడు కన్నీళ్ళు విడుచుటకును ఖేదపడుటకును దగినంతకారణమును కనిపెట్టఁగలఁడు.

తనజీవితమును జక్కఁగా బరిశీలించిచూచినప్పుడుగాని లేక తనతోడిమానవుని విచారించిచూచినప్పుడుగాని యీలోకమున బాధలను కష్టములను ననుభవింపనివారెవ్వరును లేరని నీవు తెలిసికొనఁగలవు. నిన్ను నీవు గాఢముగా పరీక్షించుకొనిన కొలఁదిని నీవు విచారింపఁదగిన కారణమును జక్కఁగా కనిపెట్టగలవు. పరమార్థవిషయములఁ దెలిసికొనలేక నిన్నడ్డుకొను

చున్న దురాలోచనలును దోషకృత్యములును మనహృదయ పరితాపమునకును విచారమునకును కారణములై యున్నట్లు నీవు తెలిసికొనఁగలవు. నీజీవితముయొక్క దీర్ఘకాలమునను విచారించుటకన్న నిన్ను సమీపించుచున్న మృత్యువునుగూర్చి నీవు బాగుగా యోచింపఁగలిగితివేని నిన్ను నీవు చక్కదిద్దుకొనుట కధికాతురత్వముతోఁ బ్రయత్నించుచుందువు. ముందు నీవు పొందఁబోయెడి నరకబాధలను నీవు యోచించితివేని యీ ప్రపంచకములో నీకిపుడు తటస్థమగుచున్న బాధలకును పరితాపమునకును నీ విచ్చుకైన జంకనేరవు. ఈవిషయములు మన మనస్సున చక్కగా నాటకుండుటచే మనమింకను ప్రపంచసుఖముల నాశించుచుంటిమి. దైవవిషయముల మాంద్యముతో నుపేక్షించుట కిదియే కారణము. ఈయోజన మనహృదయమున తఱుచు కలుగకుండుటచే కష్టములకును బాధలకును నిలువనేరక మొఱఁబెట్టుచుందుము. కనుక యనుతాపబుద్ధిని నీకుఁ బ్రసాదించుటకు సర్వేశ్వరుని పరమవిధేయతతో వేఁడుకొనుము. నీవు పరమభక్తులతోఁ గలసి "ఓప్రభువా! కన్నీటిధారలను నాహారమును నాకు సమృద్ధిగా నొసఁగుము" అని యెల్లప్పుడు ప్రార్థించుచుండుము.

22 మానవజీవితముయొక్క దుస్థితి.

నీచిత్త మీశ్వరునివంకను మరలిననేతప్ప నీవెచ్చటను న్నను నేవంకకు నడిచినను నీవు దురదృష్టవంతుఁడవే. నీవు

తలంచిన క్లేశము జరుగనప్పుడును నీకోరినవిషయములు నీకు చేకూరనప్పుడును నీహృదయమును నేల కలతపెట్టెదవు? తాను కోరినవిషయములను బొందఁగలిగినవాఁడెవ్వఁడైన నీప్రపంచక మునఁగలఁడా? నీవుగాని నేనుగాని లేక మఱియెవనికిగాని వాం ఛించిన వాంఛితంబులు చేకూరుచున్నవా?

రాజుగాని బంటుగాని యీప్రపంచమున కష్టములగాసి జెందనివారును బాధజెందనివారును నెవ్వరైనగలరా? ఈలోక ములో పూర్తిగా సౌఖ్యపడుచున్నవాఁడెవ్వఁడు? ఈశ్వరుని నిమిత్తము బాధపడుచున్నవాఁడెవ్వఁడైనగలఁడా. పామరజను లనేకులు "వాఁడెంతయదృష్టవంతుఁడు? వాఁడెంతసౌఖ్యవం తుఁడు? వాఁడెంతధనవంతుఁడు? వాఁడెంతశక్తివంతుఁడు? వాఁడెంతప్రయోజకుఁడు?" అని చెప్పుచుండిరి. నీవాపారమా ర్థికధనమును కనుదెఱచి జూడుము. ఈప్రపంచధనమంతయు నిరర్థకము. అశాశ్వతము. బాధాకరము. భయోత్పాతమై నది. భయముతోను వ్యాకులముతోను సంపాదింపఁబడుచు న్నది. మానవసౌఖ్య మశాశ్వతపదార్థముల నధికముగాఁగలి గియున్నంతమాత్రముచేతఁ గలుగనేరదు. ఈలోకమున జీవిం పఁగలుగుటకు వానిని మితముగాఁ గలిగియున్నఁ జాలును. అమితముగా వానిని గలిగియుండుట బాధాకరముగాని లాభ కరముగాదు. ఈలోకమున జనన మొందుటయే మిగుల బా ధాకరము. ఇహలోకజీవితము దుఃఖభాజనము. మానవుని కధ్యాత్మికజ్ఞాన మతిశయించినకొలఁదిని నీప్రస్తుతజీవితము

మిగుల విషప్రాయముగాఁ గనుపించుచుండును. ఏలయన మానవస్వభావముయొక్క యపభ్రంశత మానవుఁడు కనిపెట్టి చూడగలఁడు. మానవుఁడు శరీరపోషణ కవసరములైన యాహారాది పదార్థముల సంపాదించుకొనుటకు మిగుల కష్టపడవలసియుండెను. పాపమును విడిచిపెట్టిన పావనహృదయముగల యీశ్వరభక్తుని కిది మిగుల బాధాకరముగా నుండును. ఇహసంబంధమైన శరీరమును పోషించుకొనవలసివచ్చినప్పు డాంతరంగిక పురుషుఁడు మిగుల వ్యథజెందుచుండును. కనుక "ఓ ప్రభువా దుస్థితినుండి నన్ను యుద్ధరింపుము" అని ఈశ్వరభక్తుడు వానినుండి ముక్తి జెందుటకు నీశ్వరుని సదా ప్రార్థించుచుండును. తమదుస్థితిని నెఱుంగనివారందఱు పరితాపభరము ననుభవింపవలసియుండిరి. దుస్థితితోఁ గూడిన యీభ్రష్ట జీవితమున జీవింపఁదలచినవా రంతకన్న నెక్కుడు పరితాపము నొందవలసియుండిరి. ఈపాడుజీవమున నాశించుచున్న బుద్ధిహీను లనేకులు గలరు. వారెట్టి ప్రయాసమునకైన తలయొగ్గి యకార్యకరణమున కించుకయు సంకోచింపక నితరులను వంచించియో పీడించియో యుదరపోషణవ్రతంబున గాలమంతయు వ్యర్థముగాఁ బాడుఁజేసుకొనుచుండిరి. ఈశ్వరరాజ్యమున సుఖించుట కించుకయుఁ బ్రయత్నింపక యీపాడుజీవితమే సౌఖ్యదాయక మనియెంచి యీలోకమున నట్టికట్టుకొని వ్రేలాడఁజూచుచుండిరి. ప్రపంచవిషయములయందు విరామములేక మునుగుచున్నవా రెంత యవివేకులు! శరీరభోగములును ప్రపంచవిషయములును దక్క

తదితరమేదియు వారికి రుచించుట లేదు. ఈమరదృష్టవంతులందఱు తుదకు నెట్టిపాడుపదార్థములనభిలషించినమదిరో యెట్టి నిరర్థకవిషయములందగిలియుండిరో తెలుసుకొని పరితపించంగలరు. మహాత్ములందఱును నింద్రియభోగములయందును పైకి కొంతకాలమువఱకు సుఖదాయకములుగాం గనుపించుచున్న తుచ్ఛవిషయములయందును పూర్ణముగా విరక్తిం జెందియుండిరి. అనికాతురతతో వారు శాశ్వతసుఖమునిమిత్తమే యాశించుచు నుండిరి. వారికోరికయంతయు నీకనులకుం గోచరింపనిమహాత్తర విషయమున నిలిచియుండుటచే వారు పరలోకమువంకకుం జూచుచుండిరి. ఈకనుపించుచున్న పదార్థముల నాశించి తమచిత్తము భ్రష్టీకరించు ననుభీతిచే వారిహలోకమువంకం జూడకుండిరి.

ఓ నాప్రియసహోదరా! అధ్యాత్మికజీవితమునం దభివృద్ధిజెందవలయు నన్నయాశను విడిచిపెట్టకుము. నీ చింతను దగినంతసావకాశమును తీరికను గలిగియుంటివి. నీ సదుద్దేశము నేల విడిచిపెట్టం దలంచెదవు? నీవు వెంటనే లేచి చేయవలసియున్నకార్యమును ప్రారంభింపుము "కార్యాచరణమున కిదియే మంచితరుణము. నీ ప్రయత్నమును కొనసాగించుట కిదియే మంచిసమయము. ఇది నిన్ను నీవు చక్కదిద్దుకొనవలసినయుక్తకాలము" అని నొక్కివక్కాణింపుము. నీవు బాధనిజెందియున్నప్పుడును కష్టముల ననుభవించుచున్నప్పుడును నీ యోగము యొక్క సత్ఫలమును బొందవలసియున్న కాలమని గాఢముగా

నెఱుంగుము. నీవు సౌభాగ్యప్రదేశమును జేరఁబోవుటకుముందు అవసరమైనయెడల నగ్నిహోత్రమునందైనను దూకవలయును లోతులమునఁగవలసివచ్చినను మునుఁగవలయును. ఇందులకు నీవు వెనుదీసితివేని నీవాసౌభాగ్యమును ననుభవింపఁజాలవు. నిన్ను నీవు హింసించినిదేదప్పు నీమాలిన్యస్వభావమును నీవు జయింపనేరవు. నీవీ యశాశ్వతశరీరమును వహించియున్నంత వఱకు పాపమునుండి విముక్తిఁజెందుటకును బాధలను కష్టములను నంటక జీవించుటకును శక్తిఁగలిగియుండనేరవు. పాపముల మూలమున మానసిక్ష్మాలిత్యమును పోగొట్టుకొనినయెడల దుస్థితిని విడిచి సుఖముగా నెమ్మదిగలిగియుందుము. ఇందువలన మన సౌఖ్యమునకనయితము భంగముగలిగించుకొనుచుంటిమి. కావున దౌష్ట్యము జయింపఁబడువఱకును మనజీవితముయొక్క యనిత్యత్వము నశించువఱకునునోరిమిగలిగి యాశ్వరానుగ్రహముకొఱకు నిరీక్షించియుండవలయును. ఔరా! మానవునిదుర్బలత్వమెంతచెడ్డది. అదియెల్లప్పుడు పాపకార్యములను జేయఁ బ్రేరేపించుచున్నది.

ఈదినమున నీవు తప్పుజేసితినన్నట్లు యొప్పుకొంటివి. ఆతప్పులనే మరల రేపుచేయుచుంటివి. నీమనస్సును పాపకార్యములయందెంతమాత్రము బ్రసరింపనీక సర్వవిధముల జాగ్రత్తగలిగిసంచరించుటకు నీవు నిశ్చయించుకుంటివికాని కొన్ని నిముషములలో నీనిశ్చయమును మఱచి మరల యెప్పటియట్ల వ్యవహరించుచుంటివి. కావున మనమెల్లప్పుడు హైన్యభావమును

గలిగియుండుటకును యొకప్పుడును గొప్పవారమని పరిభ్రమిం
పకుండుటకును తగినంతకారణమును గలిగియుంటిమి. ఏలనన
గా మనము మనోబలములేనివారము. చంచలచిత్తులము అధిక
పరిశ్రమతోను ప్రయాసముతోను యీశ్వరానుగ్రహము
వలన మనకు లభించిన యోగ్యతనుసయిత మశ్రద్ధజేసి చెడఁ
గొట్టుకొనుచుంటిమి. మన జీవితముయొక్క బాల్యదశయందు
మానమించుకైన శ్రద్ధజేయనియెడల తుదకు మనగతియేమగు
ను? మనమాటలయందు పాపచిహ్నములు గుఱుతుగనుపిం
చనప్పుడు రక్షకత్వమును చిత్తశాంతిని పొందియున్నట్లు భావిం
చి నిర్భయముగా సంచరించితివేని నీవు తప్పక విచారపడవలసి
యుందువు బాలప్రాయయులైనప్రారంభకులమైతె మనమునుప్రీ
తినిత్యము అదియే నూతనమైయున్నట్టు పాపపసూత్రములను
బోధింపఁబడితిమేని యది మనకు మిగుల క్షేమకరమైయుండును
ఇందువలన మనభవిష్యద్వర్తనమును చక్కదిద్దుకొనుటకును య
ధ్యాత్మిక జీవితమందును మిగుల యభివృద్ధిఁ జెందఁగలిగియుం
డుటకును నవకాశమును గలిగియుందుము.

23 మరణచింతనము.

శీఘ్రకాలములో నీయిహజీవితము ముగియబోవుచున్న
ది. అప్పుడు భగవంతుని సమక్షమున నీస్థితి యెట్లుండునో యో
చించుకొనుము. నిన్న మనము వానిని జూచియుంటిమి. నేడా

తఁడు మనకు గనుపించుటలేదు. ఇప్పుడాతఁడు మన జ్ఞప్తియం
దైనను లేదు. ప్రస్తుతవిషయమును మాత్రమే యోచించు
చున్న యీమాంద్యహృదయము ముందు మనకు దటస్థింపఁబో
వుచున్న విషయములను యోజింపలేకపోవుచున్నది. ప్రతి
యాలోచనయందును కార్యమునందును యీరోజుననే నీకు
మరణము తటస్థింపనున్నట్లు యోజించుకొనుము. నీయంతరం
గము నిర్మలమై పావనత్వముతో బ్రకాశించుచున్నయెడల
నీవు చావునకించుకయు భయపడనేరవు. చావును దప్పించుకొని
పారిపోఁజూచుటకంటె పాపకార్యములను విడిచిపెట్ట బ్రయ
త్నించుట మిగుల లాభకరము. ఈదినముననే నీవు చచ్చుటకు
సంసిద్ధమై యుండనియెడల రేపెట్లు సంసిద్ధమైయుండగలవు. రే
పటిదినము మనకు స్థిరముగాదు. అట్టిసంగతిలో రేపటివఱకు
నీవు జీవింపగలవని నీవెట్లు నమ్మగలవు ?' మన జీవితకాలమంత
యు నిరర్థకముగా గడుపుచున్నప్పుడు మనము చిరకాలము
బ్రతికియుండిన నేమి ప్రయోజనము? మనము దీర్ఘకాలము
బ్రతికియున్నందువలన మనజీవితమునకు పావనత్వము లభింప
గలుగునా ? అంతమాత్రముచేత మనప్రవర్తన చక్కబడనే
ర్చునా. మన మెక్కువకాలము బ్రతికినకొలఁదిని మన మాచరిం
చుచున్న దోషములసంఖ్య యధికమగుచుండును. మనమీ
లోకమున దోషముచేయని దినమేదియైన గలదా? అనేకులు
దీర్ఘకాలమునుంచి మతము నవలంబించి యుంటిమని గర్వించు
చుండిరి. అందువలన వారు పొందియున్నలాభము లవలేశమైన

గలదా? చచ్చుటయే నీకు భయావహమై యున్న యెడల నీవు బ్రతికియుండిన సంతకన్న నెక్కుడు ప్రమాదకరమని భావించుకొనుము. ఎవడు ప్రతిదినము తన మరణకాలమును తన కన్నులయెదుట గాంచగలిగియుండునో యెవడు ప్రతినిత్యము జావసిత్ఛయించుకొనుచుండునో నాతడుమాత్రమే మిగుల సౌఖ్యవంతుడు.

ఎవరైన చచ్చుచుండుట నీవుగాంచినప్పు డాయవస్థను నీవును ననుసరింపవలసియున్నట్లు జ్ఞాపకముంచుకొనుము. అది యుదయకాలమైనయెడల సాయంకాలమువఱకు జీవించియుండగలవని దలంపకుము. అది రాత్రికాలమైనయెడల యీమఱుచటి ప్రాతఃకాలమును నీవు జూడగలనని నమ్మియుండకుము. కనుక నీవెల్లప్పుడు చావునకు తయారుపడియుండుము. అనేకులుకలవని తలంపుతో నాకస్మికముగా జనిపోవుచుండిరి. నీకంత్యమదశ సమీపించినప్పుడు నీవు వెనుకనడచిన నడకయంతయు నీకు జ్ఞప్తికివచ్చి నీవు మిగుల పరితపించుటయేగాక అశ్రద్ధచేసినను పేక్షచేసినను నీ జీవితమంతయు నిరర్థకమైనందుకు వ్యధజెందుదువు. మరణకాలమున దానెట్లుండదలచునో నట్లుండుటకు బ్రతికియున్నప్పుడే ప్రయత్నించువాడు మిగుల జ్ఞానవంతుడు. సుఖకరమైన మరణమును బడయగోరినవారు తమ జీవితకాలమంతయు పావనజీవితమున జీవింపనేర్చుకొనవలయును. ప్రపంచకవిషయముల పూర్తిగా నిరసించుటయు యోగ్యతయందును పావనత్వమునందును నభివృద్ధిజెంద గాఢముగా

నపేక్షించుటయు శిక్షయందు దనురక్తియు, అజ్ఞానదశయందు తాను జేసియున్న పాపములకు పశ్చాత్తాపము నొందుటయు, అందఱియెడలను బరమవిధేయుడై యడకువగలిగి మెలగ బ్రీయత్నించుటయు, స్వార్థపరత్యాగమును శత్రుజనులయందు సహనము గలిగియుండుటయు బాధలయందును కష్టములయందును యోరిమిగలిగి యుండుటయు యీ లక్షణములన్నియు సౌఖ్యకరమైన మరణమునకు సాధకములని మనకు దృఢనమ్మకమును గలిగించుచున్నవి. నీవు బాగుగానున్నప్పుడు మంచి కార్యములనేకముఁ జేయఁగలవు. చెడుగానున్నప్పు డేమి మంచి కార్యములనుఁ జేయఁగలవు. అనారోగ్యముగా నున్నప్పుడు? మంచికార్యములనుఁ జేయఁగలిగినవారును చక్కగా సంస్కరింపఁబడినవారును అంతగా కనుపింపరు. యెల్లప్పుడు యొకతావు నుండి మఱియొకతావునకు తిరుగులాడుచున్నవారు నయితము పావనకార్యములఁ జేయఁగలిగియుండుట యరుదుగా కనుపించుచున్నది.

నీవు నీ బంధుమిత్రులను తోడిమానవులను నమ్మియుండకుము. ఆత్మరక్షణమును బొందఁదగిన సాధనము ముం దెప్పుడును నరయవచ్చునన్న వెఱ్ఱినమ్మకముచే నిపుడుపేక్షించి యూరకుండుము. ఈ మానవబృందమంతయు నీవు తలఁచిన కన్న నెక్కువత్వరలో నిన్ను మఱచియుండును. ఇతరులసహాయమును నమ్మి యుపేక్షించి యూరకుండక ముందు నయము మానసన్నమైనప్పుడు నీ వనుభవించుటకుఁ దగిన సంపాదనమును

నీ యుక్తకాలమున సంపాదించికూడబెట్టుము. ఇప్పుడు నిన్నుఁ
గూర్చి నీవు తగిన జాగ్రత్త తీసుకొనినయెడల ఆవల నిన్ను
గూర్చి జాగ్రత్తదీసుకొను వా రెవరు? ఈ ప్రస్తుతకాలమే
మంచితరుణము. ఆత్మరక్షణము బొందదగినదైన దినమిదియే.
ఇదియే నీవు తరుణోపాయము నారయదగినసమయము.

శాశ్వతజీవితముయొక్క మూలధనమును సంపాదించి
కూడబెట్టవలసియున్న యీయుక్తకాలమును నీ వెట్లు నిరర్థక
ముగా గడపి పాడుజేయుచుంటివి ! నీవు నడత చక్కదిద్దుకొనఁ
దలచెడి సమయ మెప్పుడో యొకప్పుడు తటస్థమవును. కాని,
యపుడది నీకు సంప్రాప్తమగునని నేను జెప్పఁజాలను. ఓ నాప్రి
యమిత్రుడా! నీ మరణకాలమును నీ వెల్లప్పుడు స్మరణకుఁ దెచ్చు
కొనుటచే యెంతయుపద్రవమునుండి నిన్ను నీవు రక్షించుకొను
చుందువు ! యెట్టిభీతినుండి నిన్ను నీవు కాపాడుకొనగలిగియుం
దువు. మరణమునకు నీవు భీతిజెందుటకంటె దానియం దానం
దించుటకు నీవు సమర్థుడవై యుండునట్లిపుడు జీవింపబ్రయ
త్నింపుము. క్రీస్తుతో నీవు జీవింపగలిగియుండుటకు యీప్ర
పంచకదృష్టికి నీవు చచ్చియుండుము. ఈప్రపంచకవిషయముల
నన్నింటిని నీవు తిరస్కరింపనేర్చియుండుము. అపుడు నీవు నీ
విచారము .. బాసి సుఖముగా క్రీస్తును జేరగలుగుదువు. నీవు
నిర్భయుడవై యుండగలుగుటకు యింద్రియోద్రేకమును వణచి
పెట్టి శరీరమును శోషింపజేయుము.

ఓ వెఱ్ఱివాఁడా ! యొకదినమైన జీవింప స్థిరము లేనప్పుడు దీర్ఘకాలముఁ బ్రతుకఁగలవని యేల తలచెదవు. ఎందఱో జీవితయానమున మోసపోవుచుండిరి. ఎందరు తలవనితలంపుగా నీలోకమును విడిచిరి. "అయ్యో వాఁడు చంపఁబడెను. వాఁడు నీట మునిగి చచ్చిపోయెను. వాఁడు క్రిందపడి చచ్చిపోయెను. ఒకఁడు భుజించుచూ చనిపోయెను. కూర్చుని మాటలాడుచూ చనిపోయెను. ఆడుచూ చనిపోయెను" అనువార్తల నెంత తఱచుగా వినుచుంటిమి.

ఒకఁడు అగ్నిలోఁబడి దగ్ధమైనట్టును మఱియొకఁడు ఆయుధముచే నఱకఁబడినట్టును, యింకొకఁడు రోగముచే చనిపోయినట్టును మనము తఱచుగ వినుచుంటిమి. ఏదో యొకవిధముగా మరణము ప్రతిప్రాణిని యంతము నొందించుచున్నది. ఛాయవలె మృత్యువు వెనుదగులుచున్నది. ఆయువు త్వరితగతి నశించుచున్నది. నీవు చనిపోయినతరువాత నిన్ను జ్ఞాపకముంచుకొనువారెవరు ? ఆవల నీకు దరుణోపాయముఁ జూపువారెవరు. నిన్ను రక్షింప నీశ్వరు నెవరు ప్రార్థింతురు. ఓ నా ప్రియమిత్రమా ! నీతరుణోపాయము నిప్పుడే విచారింపుము. నీవు రక్షణఁబొందఁదగిన మార్గమును నిప్పుడే కనిపెట్టుము నీవు నీకొఱకుఁ జేయఁగలిగినదాని నిప్పుడేఁ జేయుము. నీకు మరణ మెప్పుడు తటస్థించునో నీవెఱుంగవు. మరణానంతరము నీగతియెట్లుండునో నీవు దెలుసుకొనలేవు. నీవు జీవించియున్న

ప్పుడే యుపాయరహితమైన పావనధనమును సంపాదింపఁ బ్రయత్నించుము. నీవు నీ యాత్మరక్షణోపాయమును దప్ప యింక దేనిని విచారింపకుము. నీవప్రమత్తుఁడవై యీశ్వర విషయములనుగూర్చి మాత్రమే జాగ్రత తీసుకొనుము. పరమభాగవతోత్తములను పరమమిత్రులుగా స్వీకరింపుము. వారి నడవడిని నీవు నేర్చుకొనుటవలన నీ జీవితముయొక్క ఫలమును బొందలేక నిరాశజెందుచున్నప్పుడు అది నిన్ను శాశ్వత నివాసమునకుఁ గొనిపోవగలిగి యుండును. ప్రపంచకవ్యాపారములయందు సంబంధములేని పరదేశివలెను, యాత్రికునివలెను యీలోకమున మెలఁగుచుండుము. నీ శాశ్వత నివాసస్థానమిది గాదనియు నీ హృదయమునకు దగినంత స్వేచ్ఛను గలిగించి పరమాత్మవంకకు లేవనెత్తుము. మరణానంతరము నీ యాత్మ యీశ్వరరాజ్యమున సుఖింప నర్హమైయుండుటకు నీ నిట్టూర్పులను, స్తుతిపాఠంబులను ధ్యానధారణంబులను యనుదినం బీశ్వరునివంకకు నడిపింపుము.

24 న్యాయవిచారణ, పాపశిక్షణ.

నీవు జేయుచున్న ప్రతికార్యమునందును దాని పర్యవసానమును యోచింపుము. నీవు విచారింపఁబడుటకు కచ్చితమైన న్యాయాధిపతియెదుట నిలువవలసియుండునని దృఢముగా నమ్ముము. నీవు వానికి దేనిని దాఁచుకొనఁ జేయఁజాలవు. నీవు వానికేదయిన లంచమివ్వదలఁచినను దాని నాతఁడు పరిగ్రి

హింపఁడు. ఆతఁడు నీక్షమాపణల నంగీకరింపక న్యాయమును బట్టి నిన్ను విచారించును.

మందభాగ్యుఁడవైన యో బుద్ధిహీనుఁడా ! దురాగ్రహశీలుఁడైన మానవుని మోముఁ జూచి వెఱఁగుఁజెందెదేని నీవు ఈశ్వరుని యెదుట నిలచి యెట్లు నుత్తరముల నివ్వఁగలవు. వాని ముందు నీ వెంత? ఆతఁడితర నిదర్శనముల నవసరములేక యే నీవాచరించియున్న దురితములను నీహృదయమును నావేశించి యున్న దురాలోచనలును, నీవు తలంచుచున్న పాపపుతలంపులను సర్వమునుఁ జూచుచుండెను. ఆవిచారణాసమయమున నీవు నిర్భయముగా మెలఁగదగిన సాధనముల నిపుఁడేల యోచింపకుంటివి? ఆసమయమున నిన్నొరు లెవ్వరు క్షమించుటకును రక్షించుటకును సమర్థులు గాఁజాలరు. అచట యెవరిపాపఫలము వారనుభవింపవలసినదే. ఇపుడు నీవుఁజేసిన ప్రతికార్యము దగినఫలమును గలిగించుచుండును. నీవుపడిన శ్రమ చక్కఁగా ఫలించును. నీమొర యాలకింపఁబడును. నీపాపముల క్షమింపఁబడును. నీవిజ్ఞాపన మంగీకరింపఁబడును. నీబాధ యుపశమింపఁబడును. నీవు పావనత్వమును పొందఁగలుగుదువు ఓరిమిగల మానవుఁడు శ్రేయోదాయకమైన పాపపరిహారమును గలిగియుండును. అతఁడు తనబాధకన్న నితరుల బాధలకు మిగుల పరితపించుచుండును. పరుల నేరములను హృదయపూర్వకముగా మన్నింపఁజూచుచుండును.

తనవలన యెవరికైన యాగ్రహముగలిగినప్పుడు జాగు

చేయక వారలక్షమింపవేడుకొనును. ఇతరులను గోపించుట
కన్న జాలిగొందుటకు త్వరపడుచుండును. తనయింద్రియము
లను అంతరాత్మను వశపఱచుటకుగాను తన్ను తాను బాధిం
చుకొనుచుండును. ఆవల మనము శిక్షింపఁబడుటకు దుర్మార్గ
మును దాచియుంచుటకంటె దాని నిపుడు తొలగించుకొను
టయే యుత్తమము. అమితమైన యింద్రియపరాయణత్వము
వలన మనల మనము వంచింపజూచుచుంటిమి. పాపహృదయ
ములదగ్గఱ నరకాగ్ని దేనిని దహింపగలదు ? ఎంతవఱకు నిన్ను
నీవుపేక్షించియూరకుందువో యెంతవఱకు నీవు నీయింద్రియ
ములను సంతుష్టిపఱుపబ్రయత్నించుచుందువో, అంతదనుక
యధికముగా భగవంతుని యాగ్రహమునకు బాత్రుఁడవగుచుం
దువు. నీవాచరించుచున్న ప్రతిదోషకృత్యము యాకోపా
గ్నిని బ్రజ్వలింపజేయుదగిన యింధనమని దెలిసికొనుము. ఏకా
ర్యములయందు మానవుడు దోషియైయుండునో యాకార్య
ర్యములయం దాతఁడు మిగుల క్రూరముగా బాధింపఁబడుచుం
డును. అపారమైన భోజనప్రియుఁడు క్షుత్పిపాసలచే బాధిం
పఁబడుచుండును. మాంద్యుఁడైనసోమరిపోతు యగ్నితప్తమైన
యంకుశముచే ద్వరపెట్టఁబడుచుండును. కామాంధకారంబుచే
గన్నులు గప్పబడి తిరుగువారును యింద్రియభోగపరాయణు
లును యగ్నిజ్వాలలచే నావరింపఁబడి దహింపఁబడుచుందురు.
అసూయాపరులు వెఱ్ఱికుక్కలవలె బాధతో మొఱుగుచుం
దురు. బాధతో సంబంధించనిదోష మేదియు లేదు. ఆత్మావు

నందు గర్విష్ఠులహృదయ మనేకకలవరములతో నిండియుం
డును. దురాశాపరు లధిక దరిద్రముతో బాధపడుచుందురు.
ఇచట మనము పాపపరిహారార్థ మనుభవింపవలసియున్న కాయ
క్లేశములకన్న యీలోకమున నియమకాలము మనమనుభవిం
చెడి నరకబాధలు మిగులఘోరముగానుండును. యీలోకబా
ధలకెన్నటికైన విరామము సంభవింపవచ్చును. ఆలోకమునం
దు నరకబాధలనంతములు. ఎన్నటికివిముక్తిలేనివి. ఇచట నీకు
బాధ గలిగినప్పుడు స్నేహితులెవరైన నిన్నోదార్చగలరు.
అచట నిన్నోదార్పగలిగిన స్నేహితులెవ్వరును లేరు. నీవు
చేసియున్న పాపములకు నీవిపుడు పరితాపపడి నిన్ను నీవురక్షించు
కొనుటకాతురపడుచుంటివేని యావిచారణాసమయమున నీవు
పుణ్యాత్ములతో సమముగా నిర్భయుడవై సుఖింపఁగలవు. ఎవడు
సర్వకాలసర్వావస్థలయందును తన్నుగూర్చి తాను జాగ్రత
తీసుకొనఁగలిగియుండునో ఎవడు తానాచరించియున్న పాపకా
ర్యములకు నిజమైన యనుతాపమును గలిగియుండునో అట్టి
యుత్తమపురుషుడు తనకుఁ బాధాకరములైనవిషయములను సై
రించుటకు మిగుల ప్రయాసమునకైన నోర్చి ధైర్యసాహసము
లతో నిలువఁగలిగియుండును. ఇచట మనుష్యవిచారణను నడ
కువఁగలిగి వినయముతో భరింపఁగలిగినవారు పరలోకమున
న్యాయాధిపతియెదుట నిర్భయులై నిలువఁగలరు. అపుడు నిరు
పేదలును దీనులును అధికధైర్యమును గలిగియుందురు. ఇంతవ

ఱకు మిఱ్ఱెక్కియున్న గర్విష్ఠులు అన్నివిధముల భయముగలిగి బాధపడుచుందురు.

జీవనుకొఱకు వెఱ్ఱివానివలె మెలగనేర్చినవారును తిరస్కరింపఁబడినవారును యీప్రపంచమున గొప్పజ్ఞానవంతులని దెలుసుకొనఁబడుచుందురు. మనమింతవఱకు నోరిమితో భరించియున్న కలవరము మనకిపుడు పరమానందమును గలిగించి సర్వదోషముల నడచిపెట్టఁగలిగియుండును. అపుడీశ్వరునియందు భక్తిగలవారందఱు మిగుల సుఖింపఁగలిగియుందురు. భక్తివిహీనులందఱు దుఃఖింపవలసియుందురు. శరీరభోగములయందు నిరుత్సాహులై శరీరమును శోషింపఁజేసినవారు మహోన్నతపదవిఁబొంది సుఖించుచుండిరి. ఇంతదనుక చినుగువస్త్రముల దాల్చియున్న పేదసాధువులు దేదీప్యమానమైన తేజోవికాసముచేఁబ్రకాశించుచుండిరి. చీనీచీనాంబరముల ధరించియున్న భాగ్యవంతుల వికాసంబు మాటుపడియుండెను. దివ్యభవనముల నివసించియున్న యైశ్వర్యవంతులు పన్నెదఱిఁగి నిరర్థకులై బాధపడుచుండిరి. క్షుద్రకుటీరములవసించియున్న యుత్తములైన బీదజనులు యధికగౌరవముతో మెప్పొందుచుండిరి. ధనబలముకన్నను శరీరబలముకన్నను ప్రాపంచకసంబంధమైన యెల్లబలములకన్నను యోరిమి యధికప్రభావంబుతోఁ బ్రకాశించుచున్నది సూక్ష్మమైనలోకజ్ఞానముకన్న వినయము మహోన్నతమైనజయముగలిగిఁ బ్రకాశించుచుండును. లౌకికవిద్యలన్నిటికన్నను నిష్కపటమైన నిర్మలాంతఃకరణము హృదయమునకు సంతుష్టిని

గలిగించుచుండును. ఈప్రపంచకధనములయందలి యపేక్షకన్న యాధననిరసన మధికప్రాబల్యముతో హృదయమున గలిగియుండును. ఈశ్వరోపాసనమువలన నీకపుడు లభించుచున్నయుపశమన మమృతపానముకన్నను నెక్కువ రుచికరముగాఁ గనుపించుచుండును.

అపుడు నీవు నిరర్థకములైన లోకవిషయముల సంభాషించుటకన్న మౌనమునందు సంతృప్తి గలిగియుందువు. నీవపుడు మంచిమాటకన్న మంచికార్యములయందుమిగులచుఱుకుదనముతోఁ బనిజేయుచుందువు. ప్రపంచికసుఖము లన్నిటికన్నను పావనజీవితము, కచ్ఛితమైన జీవనముగా గాంభీర్యమైనపశ్చాత్తాపమును ప్రపంచికసుఖములన్నిటికన్న మిన్నయై యేకధిక సంతోషమును గలిగించుచుండును. అవల దురంతమైన నరకబాధలను దప్పించుకొనుటకు నీవిపుడు కొన్ని స్వల్పకష్టముల భరింపనేర్చియుందుము. ఆలోకమున నీవనుభవింపఁబోయెడి బాధలను నీవెంతవఱకు భరింపఁగలవో యిపుడు పరీక్షించిచూచుకొనుము. ఇపుడీసుమంతి స్వల్పబాధను సహింపఁజాలనప్పుడావల దారుణమైన నరకబాధలకు నీవెట్లు తాళగలవు? స్వల్పబాధను లేశమాత్రంబైన భరింపఁజాలనప్పు డావల ఘోరమైన నరకాగ్నిని మ్రిందవలసియున్నయెడల నీవెంత పరితపించెదవు. ఇహపరలోకముల రెంటియందును సుఖించువారెవ్వరును లేరు. ఈలోకమున నీవు సుఖించితివేని పరలోకమున జీసనువద్ద సుఖింపనేరవు. నీలోకమున ననేకములయిన బిరుములతోను విసా

రమైన కీర్తితోను పలువిధములయిన సుఖములతోను దీర్ఘకాలము బ్రతికియున్నను మరణకాలమున నవి నీకెట్లు నుపకరించును? కనుక నివియన్నియు వ్యర్థడంబములు. నిష్ప్రయోజనములు. ఈశ్వరుని బ్రేమించుటయు సేవించుటయు ననవరతము సుఖదాయకములు. ఎవడు సర్వేశ్వరుని భక్తివిశ్వాసములతో మనఃపూర్వకముగా ప్రేమించుచుండునో లోకవ్యాపారములయం దీశ్వరభయ మెవనిహృదయమున దట్టముగా వ్యాపించియుండునో యట్టిమానవుడు మృత్యువునకును నరకమునకును లేశమైన భయమునొందడు. ఆతనిహృదయమున నాశ్రయించియున్న భక్తివిశ్వాసములు వానిని భగవత్సన్నిధానమునకు సురక్షితముగా గొనిపోవగలిగియుండును. దోషకృత్యములయం దానందించుచున్న దురితాత్ముడు నిరతము చావునకును నరకమునకు భయపడుచుండును. ఆతడట్లు భయముగలిగియుండుట యాశ్చర్యముగాదు. ఈశ్వరునియందలి ప్రేమ నిన్ను చెడుకార్యములనుండి మరలింపజాలనప్పుడు నరకభీతియైనను నిన్ను దుర్మార్గమునుండి మఱలించునుగాక! భగవద్భీతినిసయితము విడిచియున్నమానవుడు దీర్ఘకాలము మంచిమార్గమున నిలువనేరక దయ్యముయొక్కవల దగిలి నరకకూపమున గూలుచుండును.

25 జీవితముయొక్క సంస్కరణము

ఈశ్వరసేవయం దప్రమత్తుడవై తగినంతశ్రద్ధను గలిగియుండుము. నీజన్మముయొక్క ముఖ్యోద్దేశమును నీవీలోక

మును విడువవలసియున్న కారణమును జక్కఁగాఁ యోజింపుము. ఈశ్వరునియందుఁ జీవించుటయు నిజమైన యాత్మస్వరూపముతోఁ బ్రకాశించుటయు నీజన్మమునొక్క ముఖ్యోద్దేశములని దెలిసికొనుము. ఆధ్యాత్మికాభివృద్ధికి నీవు కొంతకాలముఁ బ్రయత్నించితివేని నీపరిశ్రమకుఁ దగినఫలమును బొందఁగలవు. అపుడు నీవు నీయాద్యంతములయందు భీతినిగాని విచారమునుగాని గలిగియుండవు. నీవిపుడందుల కించుకఁ బ్రయత్నించితివేని మహత్తరమగు చిత్తవిశ్రాంతిని మొడతెగని యానందమును బొందగలవు. నీవు నీకార్యమునందు నెడతెగని విశ్వాసమును యావేశమును గలిగియుంటివేని నీకు దగిన పరిధానమును బ్రసాదింపఁ బరమేశ్వరుడుఁ దగినయౌదార్యమును గలిగియుండును. నీపరిశ్రమకుఁ దగినపరిధానమును బొందఁగలవను దృఢనిశ్చయమును గలిగియుండుము. అంతమాత్రముచే నీకు భయములేదని మఱిమఱచియుండకుము. అందువలన నీకు గర్వమును యశశ్రద్ధయు సంభవింపవచ్చును. ఒకానొకవిషయమునందుగాసిజెంది "యీశ్వరానుగ్రహమును బొందగలుగుదునో లేదో" యనుసంశయము తమ్ము బాధించుచున్నప్పుడు గొందఱు సర్వేశ్వరుని నమస్కారపూర్వకంబుగా భక్తివిశ్వాసంబులసేవించి "పరమేశ్వరా! నీకటాక్షమును బొంది సుఖింతునా? ఈదీనహృదయము దీనిని తెలియకోరుచున్నది" అని విన్నవింప "నీవు దానిని దెలియఁగలిగిన యేమిఁజేయుదువు. ఆ చేయఁగలిగిన దానినిప్పుఁడే జేయుము. నీవట్లు జేయఁబూనితి

నేని రక్షణమును బొంది సుఖింతువు" అని ప్రత్యుత్తరమివ్వఁబడినట్లు వెంటనే వారలహృదయమునవినుపించెను. వారీవిధముగా యుపశమింపఁబడినతోడనే నూతనబలముగలిగి మునీశ్వరేచ్ఛకు వశపఱచి మనస్తాపమును విడిచి సుఖించిరి. వారు తమభావిగతియెట్లుండునోయని మరల వితర్కింపక దృఢనిశ్చయులయి దామాచరించుచున్న ప్రతికార్యమును బరిపూర్తి చేయుటకు నీశ్వరునిపై భారముంచి ప్రయత్నించుచుండిరి. "ఈశ్వరుని నమ్మి మంచిచేయుచుండుము. నీవపు డీశ్వరరాజ్యమున నివసించి చక్కగాఁ బోషింపఁబడుదువు" అని ప్రవక్త నుడివియుండెను. జీవితముయొక్క దద్దుపాటునకును యధ్యాత్మికకాభివృద్ధికిని ప్రతిబంధకముగాఁ గనఁబడుచున్నవిషయమొకటి గలదు. అదియేదియన కష్టములకు వెఱగందుట హృదయమును పరితాపింపఁజేయు పాపకార్యములఁ జేయకుండుటచేతను మఱియు నైవమ్యముగానున్న దురితకృత్యములను విడిచిపెట్టుటచేతను పావనమయిన యోగ్యతయందందఱికన్న నెక్కుడభివృద్ధిఁ జెందఁగలము. మానవుఁడు తన్నుతానెంతవఱకు జయింపఁగలిగియుండునో యెంతవఱకు దనమనస్సుయొక్క యుద్రేకమును నడచిపెట్టఁగలిగియుండునో అంతయధికముగాఁ బావనత్వమునదా నభివృద్ధిఁ జెందఁగలిగియుండుటయేగాక మిగులయధికమయిన యీశ్వరానుగ్రహమును సహితము బొందఁగలిగియుండును. కాని, మానవులందఱు సమానముగా తమ్ముతాముజయింపనేలేరు. మనస్సుయొక్క యుద్రేకమును నడచిపెట్టనేలేరు. మానవుఁడు

పెక్కుకోరికలచే నావేశింపఁబడియున్నను వానిని నిర్జించుటకుఁ దగినంత చలముతోను పూనికతోను బాటుపడఁ బ్రయత్నించి నప్పుడు యోగ్యతసంపాదించుటకుఁ దగినంత శ్రద్ధాపూనికలు లేనియుత్తమస్వభావము గలిగిన మానవునికన్నను నెక్కువ యభివృద్ధిని జెందఁగలిగియుండును. రెండుసంగతులును మన జీవితసంస్కరణమునకుఁ దగినంత బలముతో మన మనస్సును మరలించుకొనుటయు మనయందభావముగానున్న యోగ్యత కొఱకు గాఢముగా బ్రయత్నించుటయు, నీరెండును మన జీవితాసంస్కరణమునకు నుపకరించెడి ముఖ్యసాధనములయి యున్నవి. నీకసహ్యకరముగాఁ గనుపించుచున్న యితరుల దోషములను నిన్నంటనివ్వక పాఱఁదోలుము. ఇతరుల గుణమే దియైన నీకసహ్యకరముగాఁ గనుపించెనేని యది చెడుగుణమని యెఱిఁగి యట్టిగుణమును నీయందు సయితము నుండనీక విడిచి పెట్టుము. మంచియోగ్యత నీ కెవనియందు గనుపించినను వినుపించినను దాని నభ్యసించుటకు ప్రయత్నించితివేని యెల్లయెడలను నీవు కొంత యధ్యాత్మికలాభమును బొందఁ గలుగుదువు. ఎందైన నీకుఁ గొంత చెడుగు గనుపించిన యెడల దానిని నీవు నేర్చుకొనకుండుటకు జాగరూకతను గలిగి యుండుము. ఆదోషమే నిన్నిప్పుడైన బాధించుచున్నట్లు కనిపెట్టితివేని వెంటనే దాన్ని నీవు దిద్దుకొనుటకుఁ బ్రయత్నింపుము. నీకన్న యితరులనెట్లు పరీక్షించి చూచుచుండునో యితరులకన్న నిన్నటుల బరీక్షించి చూచుచుండుము. మన

తోడిమానవులందఱును భక్తివిశ్వాసములుగలిగి సుగుణగరిష్ఠులయి ఋజుశిక్షయందు మెలఁగనేర్చియుండిన నెంతహాయిగా నుండును. వాఁడు విధాయక ధర్మమును నిర్వహింపనుపేక్షించి యయుక్తముగా మెలఁగుచుండుటఁ గాంచినప్పుడు మన కెంత విచారముగా నుండును? మనజీవితమునకు సంబంధించిన విధుల నుపేక్షించి ప్రమేయము మాలిన యితరవిషయములయందు జోక్యముగలిగియుండుట యెంత యుపద్రవకరము! నీవవలంబించిన వృత్తిని స్మరణకుఁ దెచ్చికొని యాశిలువ వేయఁబడిన స్వరూపము నీ కన్నులయెదుట నుంచుకొనుము. నీవీశ్వరమార్గమున నడువఁబూనినప్పుడు నీ జీవితము జీసను జీవితము ననుసరించియుండుటకుఁ గొంచెమయినను ప్రయత్నింపలేకపోవుటను గాంచి నీవు మిగుల సిగ్గుపడఁగలవు. ఈశ్వరేచ్ఛను, పావనజీవితమును జక్కఁగా బోధింపఁగలిగిన యవ్యాజమయిన భక్తిపరుఁడు తనకవసరములయియున్న పెక్కులాభములను నాయోజనయందు కనిపెట్టఁగలఁడు. జీససుకన్న నెక్కుడు విషయములఁ గోర నభిలషింపఁడు. ఆశిలువవేయఁబడిన జీససు మనహృదయమునఁ బ్రవేశించినయెడల సర్వసత్యముల వేగముతోఁ బూర్తిగా గ్రహించ గలుగుదుము. నిజమైన యీశ్వరభక్తుఁడు తనకు విధికృతములయిన సర్వవిషయములను జక్కగా భరింపఁగలిగియుండును. భక్తివిశ్వాసములులేని యీశ్వరోపాసకుఁడు పెక్కుకష్టములకు లోనయి సర్వవిధముల బాధపడుచుండును. ఎందుచేతననఁగా నాతఁడాంతర్యోపశమనమును

బొందఁజాలఁడు. బాహ్యవిషయములయం దట్టి యుపశమనము గలుగనేరదు. తగినశిక్షాపద్ధతి ననుసరించి జీవింపలేని యీశ్వర భక్తుఁడు కష్టపరంపరలకు లోనగుచుండును. సర్వస్వతంత్రుఁడయి సులభమార్గమున మెలఁగఁజూచువాఁడు యెల్లప్పుడు మిగుల వ్యథ జెందవలసియుండును. ఏలయన నందేదయిన నొకవిషయము వానిని బాధింపకమానదు. ఇందుచేతనే పెక్కండ్రు భగవద్భక్తులు లోకవృత్తమును విడిచి యేకాంతస్థలముల యందు మిగుల కచ్చితమయిన జీవితమునందు జీవించువారో యేకాంతప్రదేశమును విడిచి వెలుపల కరుదుగా జనుచుండురు. బాహ్యవిషయములఁ బూర్తిగా విసర్జించియుండిరి. వారు నిస్సారమైన యాహారమును భుజించియుండిరి. జీర్ణవల్కలములధరించిరి. మిగుల కఠినముగా పాటుపడుచుండిరి. మిక్కిలిమితమైన సంభాషణమును మిక్కుటమయిన మౌనమును గలిగియుండిరి. వారు ప్రాతఃకాలముననే లేచి తమకాలమునంతయు యీశ్వర ధ్యానమునందు సద్గ్రంథపఠనమునందును వినియోగించుచుండిరి. పాపకళంకమించుకంతయు తమ్ము నంటకుండుటకు మిగుల నిష్కర్షగా తమ్ము తాము కాపాడుకొనుచుండిరి. పూర్వకాలమున నెల్లమతములవారును నీశ్వరుని నామకీర్తనంబుల స్తుతించుటకు ననుదినము రాత్రులయం దెట్లు మేల్కొని యుండిరో యోచింపుము. ఈవిధముగా ననేకులయిన యీశ్వరభక్తు లీశ్వరునియం దానందించుచుండ యిట్టి మహాకార్యంబున నీవించుకయు శ్రమతీసుకొనక మాంద్యుఁడవై

కాలముగడపుచుండుట యెంతసిగ్గుపాటు. మనము సర్వకాల సర్వావస్థలయందును ప్రభువయిన యీశ్వరుని సంస్తుతించుట కన్న మనమాచరింపఁదగిన మహాత్కార్యము వేఱొకటికలదా? ఆకలి, దాహము, నిద్ర మొదలయిన శరీరధర్మములు నిన్ను బాధించుచుండుటచే శరీరరక్షణార్థము నీవు పాటుపడ వలసియున్నందున నీవు నీజీవితకాలమును కొంతవఱకు నిరర్థకముగా గడుపవలసియుంటివి. ఆశరీరధర్మములు నిన్నెంతమాత్రము బాధింపని యెడల నీ వెల్లప్పు డీశ్వరసేవాపరతుండవయి పరమార్థవిషయములయందు మునిఁగి హాయిగా సుఖించుచుందువు. ఈశరీరధర్మములు మనలబాధించనియెడల మనోవాక్కాయకర్మంబుల సర్వేశ్వరుని ప్రతిక్షణమున ధ్యానించుచుందుము. సేవించుచుందుము. పూజించుచుందుము. ఈశ్వరుఁడు తప్ప యితరచింత లేవియు మనహృదయమున గలుగనేరవు. అపుడు భుజించుట నిద్రించుట మొదలయిన పను లేవియు మనకవసరము లేదు. మన మెల్లప్పుడును నీశ్వరుని సంస్తుతించుచుందుము. అధ్యాత్మికసాధనలయందు మాత్రమే మనజీవితమునంతయు వినియోగింపఁగలుగుదుము. ఈశరీరధర్మములు నిన్ను బాధించుచున్నప్పటికిన్నను నప్పు డధికసంతోషముతో సుఖింపఁగలవు. ఈశరీరధర్మములు మనల నెంతమాత్రము బాధింపకున్నను పరమార్థతత్త్వము మనకించుకంతయు రుచింపకున్నది.

మానవుఁ డీసృష్టిపదార్థముల యుపశమనమును గోరక పావనత్వముయొక్క మహోన్నతస్థితికి రాఁ గలిగినప్పుడు భగ

వంతుఁడు వానికి దనయందు పరిపూర్ణమయిన యభిరుచిని గలిగించును. అవుడాతఁడు ప్రపంచములోఁ దనకేమి సంభవించినను సంతుష్టి గలిగియుండును. సుఖములకుఁ గానందింపఁడు. కష్టములకు విచారింపఁడు. కష్టసుఖములు కలిమిలేములు మొదలయినవానియందు సమభావమును గలిగియుండును. తన నిదానమంతయు నీశ్వరునియందుంచి సర్వమునకు వానినే నమ్మియుండును. ఆతఁడు సర్వవిషయములయందును యీశ్వరునితో ననోన్యమయియుండుటచే వానిదృష్టికి చచ్చుట నశించుట మొదలయినదేమియు లేక సర్వము నీశ్వరునియందు నిల్చి యీశ్వరేచ్ఛను నెఱవేర్చుచున్నట్టు కనుపించుచుండును. ప్రతిదానికి నంతమున్నదనియు గతించినకాల మెన్నటికి తిరిగి రాదనియు జ్ఞాపకముంచుకొనును. తగినంత జాగ్రతయు శ్రద్ధయు లేనప్పుడు యోగ్యత బొందఁగలుగుట యసంభవము. నీవు శ్రద్ధ గలిగియుండుటకు ప్రారంభించితివేని దుర్మార్గమున సంచరించుటకు సయితము ప్రారంభించుదువు. పావనజీవితమున జీవింపఁ బ్రారంభించితివేని మహత్తరమయిన చిత్తవిశ్రాంతిని గలిగియుండుటయే గాక యీశ్వరానుగ్రహముచేతను యోగ్యతయందు నీవు గలిగియున్న యాసక్తిచేతను నీవు పడుచున్న బాధలు తేలికగాఁ గనుపించుచుండును. శ్రద్ధయు నాసక్తియుఁ గలిగిన మానవుఁడు సర్వవిషయములకు సంసిద్ధుఁడయి యుండును. కాఠిన్యమయిన కాయకష్టముకన్న దుర్మార్గము నడఁచిపెట్టుటకు దుర్వాంఛల నశింపుజేసుకొనుటకును మనము

పొందవలసియున్న పరిశ్రమ యధికప్రయాసకరముగా కనుపించుచున్నది. తనయందున్న స్వల్పదోషములను నివారించుకొనజాలనివాఁడు క్రమక్రమముగా గొప్పదోషములకు లోనుగావలసియుండును. నీవు దివసమంతయు లాభకరముగా గడువగలిగితివేని సాయంకాలమున సంతోషముగా సుఖింపఁగలవు. నిన్ను నీవు ప్రతిదినము పరిశీలించుకొనుము. నిన్ను నీవు పురికొల్పుకొనుము. నిన్ను నీవు జాగ్రత్తపెట్టుకొనుము. ఇతరుల స్థితి యెట్లున్నను నిన్ను నీవుపేక్షింపకుము. నిన్ను నీవు బాధించుకొనుచున్న కొలఁది నీ వధికముగా యీశ్వరవాత్సల్యమున నభివృద్ధిఁ జెందఁగలుగుదువు.

ప్రథమభాగము సమాప్తము.

ఆంతరంగికజీవితము.

ద్వి తీ య భా గ ము.

1 ఆంతర్యజీవితము.

"ఈశ్వరరాజ్యము నీయందు నున్నది" అని భగవంతుఁడుఁ జెప్పుచున్నాఁడు. నీవు హృదయపూర్వకముగా భగవంతునివంకకు మరలుము. వికారహేతువువైన యీప్రపంచకమును విడిచిపెట్టుము. బాహ్యవిషయముల పరిత్యజింప నేర్చుకొనుము. నీయాత్మ యపుడు విశ్రాంతిని గలిగియుండును.

బాహ్యవిషయముల పరిత్యజించి యాంతరంగికవిషయమును జూడనేర్చితివేని యీశ్వరరాజ్యము నీహృదయమున గనుపించుచుండును. నిర్మలాంతఃకరణమున బొడసూపుచున్న పావనమైన యానందమే యీశ్వరరాజ్యము. అది అపవిత్రహృదయమున గనుపించదు. నీవు నీయందర్హమైన యుత్తమభవనమును నిర్మించితివేని క్రీస్తు నిన్ను సమీపించి వానియుపమనము నీకు విదితపఱచును. సుందరమైనవాని తేజోవిశేషమంతయు దాని యంతరమున గనుపించుచున్నది. అందామహాత్ముఁ డధికవిశ్వాసముతో నానందించుచుండును. ఆయ

న పెక్కుసారు లాంతర్యపురుషునికి దర్శనమిచ్చి మృదుమధుర స్వనంబున వానితో ముచ్చటించుటయేగాక వానికి దగిన యాత్మోపశమనమును సయితము గలిగించియుండెను. వానియాత్మయందు దగినంత విశ్రాంతిని బూరించి తనతో నధికపరిచయమును గలిగించుచుండెను. ఎల్లప్పుడు నీవు వానినిగూడియుండుటకు సిద్ధమైయుండుము; " ఎవరైన నన్ను బ్రేమించి నాయాజ్ఞను శిరసావహించి మెలగుచుండిరేని, నేనువారల సమీపించి యనిశంబు వారలతో నివసించుచుందును " అని ఆయన నుడివియుండెను. కావున జీససునకు నీహృదయమున నిలువ తావొసంగి తదితరవిషయములను లోనజేరనీక నిరసింపుము. నీవు క్రీస్తును గలిగియుంటివేని యితరధన మవసరములేకయే మహాభాగ్యవంతుడవై ప్రకాశించుచుందువు. మనుష్యమాత్రులను గోర నవసరములేకయే నిరవసరములై యున్న సర్వవిషయములను నాతడు నీకు సందర్భపఱచుచుండును. మానవచిత్తము మిగుల దుర్బలమైనది. నిమిషమున నేకవిధముగా మారుచుండును. క్రీస్తు మానవ సంశయదశయందైన విడిచిపెట్టక తోడునీడవలె మనల జేరియుండును. మానవుడును మనకెంత ప్రియతముడై యున్నను, వానివలన మనకెంత లాభమున్నను వాడు నాశనస్వభావమును గలిగియుండుటచే వానియందు నిలువంగలిగిన గొప్పయాధారమేదియు గనుపించదు. అతడు కొన్నిసమయములయందు మనకు బ్రతిబంధకముగానున్నను వైషమ్యముగానున్నను మనమాటలకు విచారింప నవసరము

లేదు. మానవ చిత్తము గాలివలె తఱచు చరించుచుండు టచే నేఁడు మనకు మిత్రుఁడుగానున్నవాఁడు రేపు మనకు శత్రువుగా నుండవచ్చును. శత్రుఁడైనవాఁడు మిత్రుఁడై యుండవచ్చును. నీనమ్మకము నంతయు సర్వేశ్వరునియందుమాత్రమే యుంచుము. నీవు భయపడఁదగినవాఁడును ప్రేమించదగినవాఁడును యీశ్వరుఁడే నని తెలిసికొనుము అతఁడుమాత్రమే నీకొఱకు బ్రత్యుత్తర మివ్వఁదగినవాఁడు నీకు మేలుఁజేయఁదగినవాఁడు. నీకీలోకమున శాశ్వతనివాసస్థాన మేదియు లేదు. నీ వెచటనున్నను పరదేశివే. యాత్రికుఁడవే. అంతరంగమున నీవు క్రీస్తుతో నన్యోన్యమై యున్ననేదప్ప చిత్తవిశ్రాంతిని గలిగి యుండ నేరవు.

ఈలోకమున నీవు నివసింప నవకాశము లేనప్పుడు నీదృష్టినంతయు నీలోకవిషయములయందేల నిలిపెదవు? పరలోకమే నీవు నివసింపదగిన నివాసము. ఈలోకవిషయములన్నియు నీవు జనబోవుచున్న మార్గమధ్యమున తటస్థమువుచున్న పరిదేశములనిభావింపుము. ఈవిషయములన్నియు గతించఁదగినదే. వానిననంటితివేని నీవును వానితో గతింపవలసియుందువు. కావున నీవు వాని నెంతమాత్రము నంటకుండుటకుఁ బ్రయత్నింపుము. నీమనస్సునంతయు నామహోన్నత విషయమునందుమాత్రమే నిలుపుము. నీధ్యానమును ప్రార్థనలనుయొడతెగక క్రీస్తువంకకుఁ బ్రవహింపఁజేయుచుండుము. మహోన్నతమైన పరతత్వమును శోధింప నీకు శక్తిలేనప్పుడు క్రీస్తుయొక్క మనోభావము

-లను యోచింప గలిగియుందువు. పావనమైనవాని గాయముల యం దానందముతో నివసింపుము. క్రీస్తుయొక్క తేజోవికాసమయిన గాత్రమును గాయములను నీవు సమీపించితివేని యాపదలయందు సహితము నీవధికముగా సుఖించుటయేగాక పరులు నిన్ను నిందించినప్పు డావంతయు కలతఁజెందవు. పరులు జేయుచున్న నిందలను దూషణలను నీవు సులభముగా భరింపఁగలవు. క్రీస్తుసహితము యీలోకమున నివసించియుండెను. ఆయనయుమానవులవలన దిరస్కరింపఁబడెను. దుస్సహమయిన కష్టసమయములయందు దూషణలతో విడిచిపెట్టఁబడెను. అట్లువారలచే దిరస్కరింపఁబడుటకును బాధపడుటకును క్రీస్తు హృదయపూర్వకముగా గోరియుండెను. కాన నీవట్టి విషయములలో నేల ప్రలపించెదవు. క్రీస్తుసహితము శత్రువులను కొండెగాండ్రను గలిగియుండెను. మానవులందఱు నీకు బరమమిత్రులైయుండవలెనని యేలతలచెదవు.

లోకములో శత్రువులును బాధలును లేనియెడల నీ యోరిమి జయముగలిగి ప్రకాశించుట కేమి యవకాశ ముండును ? ప్రతిబంధముల గలిగియుండుటకు నీ విష్టపడనియెడల క్రీస్తు కనుచరుఁడవై నీ వెట్లు మెలఁగఁగలవు. నీవు క్రీస్తుతో రాజ్యమేల దలఁచినయెడల క్రీస్తువలెనే నీవును బాధలను కష్టములను ననుభవింపుము. నీవు క్రీస్తుయొక్క మనస్సుఁజొచ్చి ఆయన ప్రేమ నించుక చవిఁజూడఁగలిగితివేని నీయనుకూలప్రతికూలముల నీక్షించకయు పాటింపవు. కష్టములను తిర

త్కారములను ననుభవింప తరుణము దొరికినందుకు నీవు పరమానందభరితుఁడ వగుచుందువు. ఏలయనఁగా క్రీస్తునందలి ప్రేమ మానవుని తన్నుతాను తిరస్కరించుకొనునట్లుఁ జేయుచున్నది. క్రీస్తునందును సత్యమునందును ప్రేమగలిగిన పరమభక్తుఁడు అనివార్యమయిన మోహమును విడిచిపెట్టి తన్నుతాను ఈశ్వరునివంకకు మరల్చుకొనఁగలిగియుండును. తనయాత్మను మహోన్నతతత్వమునకుఁ గొనిపోయి యీశ్వరానుభవమును గలిగించుకొనుచుండును. విషయములను పేరునుబట్టియు ప్రసిద్ధినిబట్టియు పరిగణింపక వాని నిజమైన విలువనుబట్టి పరిగణింపనేర్చినవాఁడు నిజమైన జ్ఞానవంతుఁడు. అతఁడు మానవతత్వముకంటె యీశ్వరతత్వమును జక్కఁగాఁ దెలిసికొనినవాఁడు. బాహ్యవిషయముల నెంతమాత్రము పాటింపక ఆంతరంగిక జీవితమున జీవింపనేర్చిన యుత్తమపురుషుఁడు దేశకాలనియమము లవసరము లేకయే యీశ్వరోపాసన యొనర్ప సమర్థుఁడై యుండును. నిజమైన జ్ఞానవంతుఁడు తన్నుదాను దెలుసుకొని బాహ్యవిషయముల నెంతమాత్ర మంటకుండును. వానికి బాహ్యవృత్తి యెంతమాత్రము ప్రతిబంధకమును గలిగింపనేరదు. కాలమునుబట్టి యవసరములై యున్న బాహ్యవ్యాపారము లెట్లు పరిణమించినను విచారమునొందక వానికనువుపడి యుండును. మంచిశిక్షచే నంతరంగమును జక్కఁగాఁ బ్రవర్తింపఁజేయువాఁడు మానవుల కుటిలవర్తనము నించుకయు పాటింపఁడు. బాహ్యవిషయములఁ దగిలినకొలఁదిని మాన

పునకుఁ బ్రతిబంధకము లతిశయించి మనోవ్యథ నొందుచుం డును. నీహృదయము దోషమాలిన్యము నంటక నిర్మలముగా నున్నప్పుడు ప్రతివిషయము నీలాభమునకును నభివృద్ధికిని కారణమైయుండును. నీయహంభావము పూర్ణముగా నశించ నప్పుడును లోకవిషయములయందు నీ వనురాగమును గలిగి యున్నప్పుడును ననేకవిషయములు నీకు వికలమునుఁ బుట్టిం చుచుండును.

అపరిశుద్ధమైన మోహముకంటె మానవహృదయము ను భ్రష్టీకరింపఁజేయుఁ గలిగినదేదియు లేదు. నీవు బాహ్యోప శమనమును నిరాకరింపఁగలిగినయెడల పరమార్థమును విచా రింపఁగలుగుటకును ఆంతరంగిక యానందము ననుభవించుట కును సమర్థుఁడవై యుందువు.

2 అడఁకువ.

ఒరులు నీకనుకూలముగా నున్ననుఁ బ్రతికూలముగాను న్నను నది యొక్క గొప్పవిషయమని భావింపకుము. నీవు చేయుచున్న ప్రతికార్యమునందును నీశ్వరుఁడు నీతో నుండు నట్లు దగినంత జాగ్రతతో మెలఁగుచుండుము. పావనమైన యంతఃకరణమును గలిగియుండుము. ఈశ్వరుఁడు నిన్ను నిశ్చయము గాపాడుచుండును. భగవంతునకుఁ బరమమిత్రులై యున్నవా రిని మానవుని కుటిలస్వభావము బాధించనేరదు. నీవు బాధిం పఁబడుచున్నను మౌనమును గలిగియుంటివేని ప్రభువుయొక్క

సహాయమును బొందఁగలుగుదువు. నిన్నుద్ధరించవలసిన సమయమును రీతిని ఆయనకు విదితమేకనుక నిన్ను నీ వాయనకు వశపఱచి యూరకుండుము. కలవరములనుండియు బాధలనుండియు మనల రక్షింపవలసిన భార మీశ్వరునియందున్నది. మన తప్పిదములను గాంచినప్పు డితరులు మనల దూషింతురన్న పరిజ్ఞానము మన హృదయమునకు దైన్యమును గలిగింప మంచి సాధనమైయున్నదని తెలుసుకొనుము. మానవుఁడు తన దోషమును గుర్తెఱిఁగి దైన్యస్వభావమును గలిగియున్నప్పు డితరులను సులభముగా శాంతింపఁజేయఁగలిగి యుండుటయే గాక వారు తమ్ముల బాధించినప్పుడుసహా దానిని సహనముతో భరించఁగలిగియుందురు. భగవంతుఁడు దీనుల నుద్ధరించి రక్షించుచుండును. దీనులే భగవంతునకు మిగుల ప్రియమైనవారు. ఆయన వారల నెల్లవిధముల కాపాడుచుండును. దీనుల దీనాలాపముల నాలింప నాతఁడు సదా చెవియొగ్గి వేచియుండును. తన దయారసమును దీనులపై పాఱఁజల్లుచుండును. దీనులు దైన్యముచేఁగ్రుంగినప్పుడు వారలఁ బైకి లేవఁదీయును. భగవంతుఁడు తనరహస్యములను దీనులకుమాత్రమే తెలియఁజేయుచుండును. తనమాధుర్యమును వారలకుఁ జవిచూపి తన చెంతకు వారలఁ జేరఁబిలచుచుండును. దీనజనుని వదనారవిందము కలవరముల సహించుచున్నను వానిహృదయము విశ్రాంతి గలిగి నెమ్మదిగానుండును. ఎందుచేతననఁగా వానిహృదయమెల్లప్పు డీశ్వరునియందు విశ్రమించుచున్నదిగాని తదితరము

నందు విశ్రమించుచుండలేవు. లోక మందతికన్నను నీవు
తక్కువగానున్నట్టు భావింపగలిగిననేతప్ప నీవు జ్ఞానమునం
దభివృద్ధిజెందియున్నట్టు యోచింప వీలులేదని తెలిసికొనుము.

8 యోగ్యతను నెమ్మదిని గలిగియున్న మానవుఁడు.

మొట్టమొదట నీ హృదయమున నెమ్మదిగలిగియుండు
ము. ఆవల నీ వెల్లరకు నెమ్మదిని గలిగింపఁగలవు. విద్యాధికుఁ
డయిన పండితునికంటె నెమ్మదిగలమానవుఁడు లోకమున కె
క్కుడు యుపకారమును జేయఁగలిగియుండును. కోపస్వభా
వముగలపురుషుఁడు కొన్నిసమయములయందు చెడ్డకార్యము
ను మంచికార్యముగాఁ జేయఁగలిగినను నాతఁడు చెడుగును
విశ్వసించుటకు సిద్ధమయియుండును. నెమ్మదిగలిగిన శాంతపు
రుషుఁడు ప్రతికార్యమును మంచిగా పరిణమింపఁజేయఁగలిగి
యుండును. ఆతఁడితరుల నెన్నఁడును సంశయింపఁడు. సంతృ
ప్తిలేని కోపమానసుఁడు పెక్కుయనుమానములవలనను సంశ
యములవలనను మనోవికలమును గలిగియుండును. ఆతఁడెన్న
డును నెమ్మదిగలిగియుండఁడు. ఇతరులను నెమ్మదిగలిగియుండ
నీయఁడు. చిత్తశాంతిలేనిమానవుఁడు తాను చెప్పవలసియున్న
సంగతులను జెప్పకుండుటయేగాక చెప్పఁగూడనిసంగతులను
తెలుపుచు చెప్పుచుండును. చేయవలసినకార్యములను జేయక
విడిచిపెట్టుచుండును. తాను జేయవలసియున్నవిధాయకకార్య
ములనుపేక్షించి తనకవసరములేని యితరులకార్యములయం
దుఁ బ్రవేశించుచుండును. నీచలమునంతయు ముందు నీయం

దు వినియోగింపఁ బ్రారంభింపుము. అనంతరము నీవు దానిని యుక్తముగా నీ తోడి మానవులకు వ్యాపింపఁ జేయవచ్చును. నీదోషములను నేరములను నెట్లు మఱుగుపఱచవలయునో నీ వెఱుఁగుదువు. ఇతరులు తమ నేరములను క్షమింపవేఁడినప్పుడు నీ బంధులకు సమ్మతించుట కిష్టపడవు. నీ నేరములకు నిన్ను శిక్షించుకొనుటయు నీ సోదరుని నేరమును క్షమింపఁజూచుటయు మిగుల శ్లాఘనీయములయి యున్నవి. నిన్ను దప్ప యితరుల నెన్నఁడును కోపించుటకును, ద్వేషించుటకును సమ్మతింపనేరనియు త్తమస్థితికి నీహృదయ మెంత దూరముగా నున్నదో పరిశీలించి చూచుకొనుము. యోగ్యులమధ్యను, శాంతులమధ్యను నెమ్మదిగలిగి జీవించుట ఘనకార్యము గాదు. ఇది స్వాభావికముగా సంగతికి నిర్బాధక మగుటచే నానందకరమయి నది. తమ కనుకూలమయినవారితో నివసించుటకును నెమ్మది గలిగియుండుటకును నెల్లవారు సమ్మతింతురు. అనుజ్ఞల నెఱుంగని మూఢమానవులమధ్యను, తనకు వైషమ్యముగా సంచరించుచున్న శత్రుమధ్యమునను నీవు నెమ్మదితో జీవింప నేర్చియుండుట మిగుల యభినుతింపఁదగిన యద్భుతవిషయము. మానవప్రవర్తనకు వన్నెఁదెచ్చు పౌరుషకృత్యము. తమ హృదయములయందు నెమ్మదిగలిగియుండుటయేగాక యితరులతో సయితము నెమ్మదిగా జీవింపఁగలిగినవారు కొందఱు గలరు. లేశమైన తమహృదయములయందు నెమ్మదిని గలిగియుండక యితరులనెమ్మదికిని యితము భంగమును గలిగించుచున్నవారు

కూడ గలరు. అట్టి వా రితరులకు దుర్భరమయియుండుటయే గాక తమకుసహితము భారముగా నుందురు. తమహృదయమున నెమ్మదిఁ గలిగియుండి యితరులహృదయములకు సహితము నెమ్మదినిగలిగింపఁ బ్రయత్నించువారు మఱికొందఱు గలరు. ఈజీవితమున మనము గలిగియున్న నెమ్మదియంతయు మన కనిష్టవిషయములను మిగుల యడఁకువ గలిగి భరించుటయందున్నదిగాని వానిని దప్పించుకొనుటయం దెంతమాత్రము లేదు. యుక్తముగా నోర్పుతో సహింపనేర్చినవా రపారమయిన చిత్తశాంతి ననుభవింపఁగలరు. అట్టి యుత్తమపురుషుఁ డోర్కరుఁడుమాత్రమే తన్నుదాను జయించఁగలిగిన మహాశూరుఁడు ఈప్రపంచకమునంతయు స్వాధీనము జేసికొని పరిపాలించుచున్న పౌరుషవంతుఁడు జీసుక్రీస్తుయొక్క పరమమిత్రుఁడు. ఈశ్వరరాజ్యమునకు ముఖ్యవారసుఁడు.

4 నిర్మలహృదయము.

పావనత్వము నిష్కపట్యము, అను రెండుతెక్కలతో మానవుఁ డీలోకమును విడిచి పరలోకమున కెగయఁగలిగియుండును. నిష్కపట్య ముద్దేశమునందును పావనత్వము మోహమునందును నుండవలయును. నిష్కపటము భగవంతునియందు నిదానమును గలిగించును. పావనత్వము భగవంతునినాలింగనము గావించి వాని మాధుర్యమును జవిచూపఁగలిగియుండును. నీ హృదయమున స్వార్థపరత్వమును విడిచిపెట్టితి

వేని సత్కార్యాచరణము నీకుఁ బ్రతిబంధకమయి కనుపించదు. నీయుద్దేశమునందు భగవంతుని సంతోషపెట్టుట తప్ప వేఱుచింత మఱియొకటి లేనప్పుడును భావమునందు తోడిమానవులకు మేలుజేయుటకంటె మాఱుతలంపు గదియనప్పుడును, అంతరంగము యొక్క స్వేచ్ఛాభావమును నీవు బొందఁగలుగుదువు. నీయంతఃకరణము నిర్మలమయియున్నప్పుడు ప్రతిజీవము నీకు జీవితదర్పణమువలెను పావనోపదేశముల నుపదేశించెడి యుద్గ్రంథమువలెను గనుపించుచుండును. భగవంతునియొక్క సదుద్దేశమును వెల్లడింపని జీవమేదియు లేదు. ఎంతక్షుద్రజంతువయినను నీశ్వరప్రభావమును సూచింపకుండుట లేదు. నీహృదయము నిర్మలముగా నున్నప్పుడు యడ్డులేకయే నీవు సర్వమును జూడఁగలవు. సర్వమును జక్కగా గ్రహింపఁగలవు. పరిశుద్ధహృదయము స్వర్గనరకముల రెంటిని జొచ్చి జూడగలదు. మానవుని బాహ్యవిషయవిచారణ మాని మానసస్థితి ననుసరించియుండును. సంతోషమువంటి పదార్థ మేదైన లోకములో నున్నయెడల పరిశుద్ధహృదయముగల మానవుఁడుమాత్రమే దానిని నిశ్చయముగా బొందఁగలుగుచుండెను. ఎచ్చటనయిన కలవరము, వైకల్యము మొదలయిన విషయములుండ సంభవించెనేని చెడుహృదయము దాని నధికముగా ననుభవించవలసియుండును. ఇనుము నగ్నియం దుంచబడినప్పు డగ్నికాకచే దాని తుప్పు విడిచి ధవళకాంతి ప్రకాశించుచున్నట్లు మాన

వుఁడు ప్రాపంచికకష్టముల నోర్చి పూర్ణముగా దేవత్వము నొందినప్పుడు మాంద్యమును, మాలిన్యమునువిడిచి నూతన పూరుషుఁ డగుచుండెను. మానవుఁడు మాంద్యమునొంద ప్రారంభించునప్పుడు నిరర్థకపరిశ్రమవలన బాహ్యోపశమనముల కభిలషించుచుండును. కాని, యాతఁడు మాంద్యమును విడిచి తన్ను తాను జయింపఁబ్రారంభించునప్పుడును మగతనముగలిగి యీశ్వరమార్గమున నడువఁబ్రయత్నించునప్పుడును, అంత వఱకనివార్యములుగాఁ గనుపించుచున్న కష్టములు బహుసులభసాధ్యములయి కనుపించుచుండును.

5 ఆత్మవిచారణ.

మనము తఱుచు భగవదనుగ్రహము పొందలేక పోవుచుండుటచేతను, తగినంత జ్ఞానము లేకపోవుటచేతను మన శక్తిపై నాధారపడియుండుటకు వీలులేక పోవుచున్నది. మనయందు గనుపించుచున్న జ్ఞానము మిగుల స్వల్పమైనది. అశ్రద్ధవలనను నుపేక్షవలనను దానినిసయితము మనము పోఁగొట్టుకొనుచుంటిమి. మనయంతర్గతమునందలి యంధత్వమును గనిపెట్టనేరక మనము తఱుచు తప్పుచేయుచుందుము. అందుకు మనము చెప్పుచున్న సమాధానము లంతకన్నను నధికఘోరములుగా గనుపించుచుండును.

ఒకప్పుడు మనము లోలత్వముగలిగియుందుము. దానిని నుత్సాహమని పరిభ్రమించుదుము. మనయందునున్న గొప్ప

దోషములను పాటింపక మనమితరుల స్వల్పదోషములను దూషించెదము. ఇతరులవలన మనకు కించుక బాధ తటస్థించెనేని యతివేగముగా నొప్పిగలిగి దానిని మఱదిపోక యెల్లప్పుడు జ్ఞాపకముంచుకొందుము. కాని, మనవలన నితరులకు నొప్పి గలిగినప్పుడు దాని నించుకయు దలంపము. తనచేష్టలను మనోభావములను జక్కగా విచారింపఁగలిగినవాఁడు. ఇతరులను గూర్చి యెంతమాత్రము విచారింపడు.

నిజముగా నీశ్వరజ్ఞానము గలిగినమానవుడు యితరుల వ్యాపారమునను విచారించుటకు బదులుగా తన యాత్మను గూర్చి తగిన జాగ్రత్తను దీసుకొనుచుండును. తన్ను గూర్చి జాగ్రత్తతో శ్రద్ధగలిగి యున్నవాడితరుల యెడ మౌనమును వహించి యుండును. ఇతరుల విషయములో మౌనమునుధరించి నిన్ను గూర్చి నీవు తగిన జాగ్రత్తను దీసుకొనుచున్ననే తప్పనీకధ్యాత్మిక జ్ఞానమును భక్తిభావమును లభింపనేరవు. నీవుపూర్ణముగా భగవద్విషయమునే గమనించుచున్నయెడల బాహ్యవిషయములునిన్నెంతమాత్రము నంటజాలవు. నిన్ను విడిచి నీవెచట మెలగ గలవు? నిన్ను నీవుపేక్షించి యపారమైన లోకవిషయముల యోజించుటవలననీకేమి ప్రయోజనము ? నీవు చిత్తవిశ్రాంతిని గలిగి నిజముగా నీశ్వరునితో నవినాభావ సంబంధమును గలిగియున్న యెడల యితర యోజనల నన్నిటిని విడిచిపెట్టి యధ్యాత్మిక జీవితమునకు బ్రియత్నింతువు. అస్థిరపదార్థములను చింతించక విడిచిపెట్టితివేని యధ్యాత్మిక జీవితమునం

దు గొప్ప యభివృద్ధి నొందగలిగి యుందువు అశాశ్వతపదార్థముల నభిలషించితివేని నీయభివృద్ధికి భంగము గలిగించుకొందువు. భగవంతుడు దక్క తదితరమైన దేదియు మహత్తరమైనదని యూహింపకుము. దేనిని ప్రేమింపకుము. దేనిని నంగీకరింపకుము. ఈశ్వర సంబంధము దప్ప యితర సంబంధము దేనిని గలిగియుండకుము. మానవులవలన మనకు లభించెడి సుఖము నిరర్థకము. భగవంతుని ప్రేమించు నున్నహృదయము భగవద్వ్యతిరేకమైన విషయముల గర్హించుచుండును. భగవంతుడు మాత్రమే శాశ్వతము సుహృద్యము సర్వమునకు లోపలను వెలుపలను నిండియుండెను. ఈశ్వరుడే ఆత్మోపశమనము హృదయముయొక్క పరమానందము.

6 పావనాంతఃకరణము.

యోగ్యునియొక్క యానందము అంతరాత్మవలన లభించిన యోగ్యతాపత్రిక యని తెలిసికొనుము. పావనమైన యంతఃకరణమును గలిగియుంటివేని నీవెల్లప్పుడు సుఖించుచుందువు. యోగ్యమైన హృదయము కష్టసమయములయందు సయితము మంచి సహనమును గలిగి మిక్కుటమైన యానందముతో విరాజిల్లుచుండును. చెడుహృదయ మెల్లప్పుడు పిఱికిదనము గలిగి విశ్రాంతి లేక బాధపడుచుండును. నీవంతరాత్మవలన తిరస్కరింపబడలేని చిత్తవిశ్రాంతియొక్క మాధుర్యమును జవిజూడగలవు. నీవుచక్కగా బ్రవర్తింపగలిగిననే తప్ప బాగుగా సుఖింపనేరవు. దుర్మార్గులెప్పుడును నిజమైన యానందమును బడ

యనేరరు. వారు చిత్తవిశ్రాంతినైన బొందఁజాలరు. "దుర్మార్గులెప్పుడును విశ్రాంతిని గలిగియుండరు' అని ప్రభువు చెప్పెను. దుర్మార్గులేమి చెప్పుచుండిరి? "మేము చిత్తవిశ్రాంతిని గలిగియున్నటిమి. మాకేకీడును మూఁడుటలేదు. మమ్ము నెవరు బాధింపఁగలరు?" అని వారు నుడువుచున్న యసత్య ప్రలాపములను చెవియొగ్గి వినకుము. వారి నుడువులసత్యములని భావింపకుము. వారు భగవంతుని యాగ్రహమునకుఁ బాత్రులైయుండుటచే చేష్టలు నిరర్థకములై యుండును. వారి తలంపులు వ్యర్థములయి నశించును. వారు తుదకు తమపాపఫల మనుభవించుచుందురు. ఆపత్కాలమునందు సంతోషింపఁగలుగుట యీశ్వరుని ప్రేమించుచున్నవారికి కఠినమైన విషయముగాదు. ప్రభువుయొక్క శిలువయందలి యానందమే యానందము. మానవుల వలన మనకు లభించెడి యానందము క్షణభంగురము. ప్రపంచక సంబంధమైన యానందము దుఃఖముచే వెంబడింపఁ బడుచుండును. యోగ్యునియొక్క యానందము సుఖమునందు గాక హృదయమునందు మాత్రమే ప్రకాశించుచుండును, సత్పురుషులు భగవంతుని యందు మాత్రమే యానందించుచుందురు. భగవంతుఁడే వారియానందము. వారు సత్యముగా నానందించుచుందురు. నిజమయిన శాశ్వతానందమును బడయఁగోరువారందఱును నస్థిరపదార్థముల నపేక్షింపక విడిచిపెట్టవలెను. ప్రాపంచిక సుఖముల నభిలషించువారు వానిని హృదయపూర్వకముగా నిరసింపనేరక పోవుటయేగాక పరతత్వమును ప్రేమింపలేక

పోవుచుండిరి. దూషణ భూషణములపాటింపనివాడు చిత్తవిశ్రాంతి గలిగియుండును. ఎవని యంతఃకరణము పరిశుద్ధతగలిగి ప్రకాశించుచుండునో అట్టివాఁడు మనస్సంతృప్తిని సులభముగాఁబొందఁగలిగి యుండును.

నీవితరులచే శ్లాఘింపఁబడినంతమాత్రమున యోగ్యుఁడవును దూషింపఁబడినంతమాత్రముచే నయోగ్యుఁడవునుగాఁజాలవు. నీవు నీవే. నీమంచిచెడ్డలు నీహృదయముయొక్క స్థితి ననుసరించి యుండును. లోకులు పొగడిన పొగడ్తలు నీకు యోగ్యతనుగలిగింపనేరవు. నీవెవరవో నిన్ను జూచుచున్న యీశ్వరునికెఱుక. హృదయమున నీవెవరవనునది నీయంతరాత్మయే చెప్పుచున్నది. నీవు దానిని వినఁగలిగితివేని నిన్నుగూర్చి యితరులు చెప్పుకొనుచున్న దానిని నీవువిన నపేక్షింపవు. మానవుఁడు నీముఖమును మాత్రమే జూడఁగలఁడు. భగవంతుఁడు నీహృదయమును సహితము జూడగలడు.

మానవుఁడు నీపైచేష్టలనుమాత్రము జూడఁగలఁడు. భగవంతుడు నీయోచనలను భావములను జూడఁగలఁడు. తనయందు నిరసనభావమునువహించి లోకమునకు మేలుజేయుచుండుట యణకువగలిగియుండుటకుగుర్తు. మానవునినుండి యేయుపశమనమును నపేక్షింపకుండుట పావనత్వమునకును ఆంతర్యవిశ్వాసమునకును చిహ్నము. మానవుల మెప్పుగోరకు ప్రయత్నింపనివాడు తనయాత్మను భగవంతున కర్పించెననుట యథార్థము

«ప్రభువుయొక్క మెప్పునపేక్షించువాఁడు మానవుల మెప్పు నపేక్షింపఁడు." అని యొకబుద్ధిమంతుడు నుడివియుండెను. అంతరంగము నీశ్వరునితో మెలఁగుచుండుటయు ప్రపంచవిషయములకు విముఖమయిన మనస్సును గలిగియుండుట యజ్ఞానవంతుని లక్షణములు.

7 జీససును ప్రేమించుట.

జీససునిమిత్తము తన్ను తాను నిరసించి జీససునుఁ బ్రేమింపనేర్చినవాఁడు నిజముగా సదృష్టవంతుఁడు. మనము ప్రేమించుచున్నవానికి మనకు మిగుల ప్రియతమమైనదానిని విడిచిపెట్టవలయును. ఎందుచేతననఁగా జీసస అన్నిటికన్నను నధికముగాఁ బ్రేమింపఁదగియుండెను. ఇతరజీవుల ప్రేమ ప్రమాదమైనది. అస్థిరమైనది. చంచలస్వభావముగలది. జీససుయొక్క ప్రేమ విశ్వాసకరమైనది. సహనస్వభావము గలది. ఇతరజీవుల నంటియున్నవారు నోడల నంటిన ఘూళివలె క్రిందపడుదురు. జీససును నంటిపట్టినవారు పతనములేక యెల్లప్పుడు స్థిరముగా నిలచియుందురు. కనుక నీవు జీససునుఁ బ్రేమింపుము. వానిని పరమమిత్రునిగాఁ జేసికొనుము. స్నేహితులందఱు నిన్ను విడిచిపెట్టినను ఆయన నిన్ను విడిచిపెట్టక నీప్రక్కను నిల్చి నిన్ను నశింపనీక రక్షించుచుండును.

నీకిష్టమున్నను లేకున్నను నీవొకానొకదినమున సర్వమును విడిచిపెట్టవలసియుందువు. నీవు జీవించుచున్నను చచ్చుచున్నను జీససును నీసామీప్యమున నుంచుకొనుము. విశ్వాస

నీయమైన యీమహామహు రక్షణమునకు నిన్ను నీవు సమర్పింపుము. నిన్నెవ్వరును రక్షింపఁజాలనప్పు డా మహాత్ముఁడు మాత్రము నిన్ను రక్షింప సమర్థుఁడై యుండును. నిన్ను ప్రేమించుచున్న ప్రేమాధికస్వభావమును విచారింపుము. నిన్ను రక్షింప వానికి సమానుఁ డెవ్వఁడును లేఁడు. ఆతఁడు నీ యాత్మను స్వయముగా స్వీకరించి సింహాసనాసీనుఁడైన మూర్ధాభిషిక్తునివలె దానియం దధిష్ఠించియుండును. ఈసృష్టింపఁబడిన జీవులన్నియు నిన్ను విడిచిపెట్టినను ఆయన నిన్ను విడిచిపెట్టక నీయందు నివసించియుండును. నీవు జీససును విడిచి మానవుని నమ్మితివేని నీవు చెడినవాఁడవగుదువు. గాలికిఁ జలించుచున్న తృణకాష్ఠమును నానుకొనియుండకుము. ఈశరీరములన్నియు తృణప్రాయములు. వాని యానందము గహనకుసుమమువలె క్షణకాలములో వాడిపోవును. మానవునిపై రూపమునుఁజూచి యానందించితివేని నీవు త్వరలో మోసపోవుదువు. ఇతరులనుండి నీవు లాభముఁబొందఁ జూచినను నుపశమింపఁబడఁగోరినను నీవు నష్టము ననుభవింపవలసియుందువు. నీ వన్ని విషయములయందును జీససుకొఱకుఁ బ్రయత్నించితివేని, నీవు నిశ్చయముగా జీససును జూడఁగలిగియుందువు. నీకొఱకు నీవు ప్రయత్నించితివేని నీవు చెడుటకు నిన్ను నీవు ప్రేరేపించినవాఁడవగుదువు. ఈ యావత్ప్రపంచకముకన్నను మానవుఁడు తనకుఁ దానే శత్రువు. జీససును గనిపెట్ట ప్రయత్నింపనివాఁడితర శత్రువులందఱికన్నను తనకు తాను గర్భశత్రువై తన్ను తాను మిగుల వేధించుకొనుచుండును.

8 జీసస్సుమైత్రి.

జీససునీకు సాక్షాత్కరించినయెడల సర్వవిషయము లనుకూలము లయియుండు. జీసస నీకుఁ గనుపించనియెడల సర్వము నీకుఁ బ్రతికూలమయి యుండును. జీసస నీయాత్మతో సంభాషింపనియెడల యితరోపశమనములన్నియు నిష్ప్రయోజనములై యుండును. జీసస నీతో నొకమాట మాత్రమే మాటాడినయెడల యది నీకధిక సుఖమును గలిగింపఁగలిగి యుండును.

పూర్వమొక్క సుందరాంగి (Mary Magdalene) విచారముచేఁ గుందుచున్నప్పుడు "ప్రభువువచ్చి నీకొఱకుఁ బిలుచుచుండె" నని నుడివినతోడనే యామె యానందముతో లేచియుండలేదా. జీసస నీమనోవికలమును బాపి యధ్యాత్మిక సుఖమునకు నిన్నుఁ బిలిచినప్పుడు నీవెంత యానందించుదువు. ఆసమయము నీకెంత హాయిగానుండును. నీవు జీససును చింతింపక విడిచిపెట్టునప్పుడు నీ కాసమయమెంత కాఠిన్యముగాను నిరుత్సాహముగాను గనుపించుచుండును. ఈప్రపంచకమంతను బోఁగొట్టుకొనుటకన్నను నీకది గొప్పయరిష్టము. జీససును విడిచిపెట్టినయెడల ప్రపంచకమంతయు నీ కేమిలాభము? జీససునుగూడియుండుటయే స్వర్గము. జీససునువిడిచియుండుటయే నరకము. జీసస నీతోనున్నప్పుడు శత్రులెవ్వరును నీకు హాని జేయఁజాలరు. జీససును కనిపెట్టుట మహాధనమును కనిట. ఈప్రపంచకలాభము లన్నిటికన్నను నది యెక్కువ

లాభము. జీససునువిడిచిపెట్టుట సర్వారిష్టములకన్నను నెక్కువ
నష్టము. జీససుతో మైత్రికలిగి బ్రతుకఁగలిగినవాఁడు సకల
సౌభాగ్యసంపన్నుఁడు. మహాధనవంతుఁడు. జీససునువిడిచి బ్రతి
కినవాఁడు పరమదౌర్భాగ్యుఁడు. జీససుతో సంభాషించెడి
విధానమును నేర్చుకొనుటయె గొప్ప శాస్త్రపరిజ్ఞానము. వానిని
హృదయమందు నిలుపఁగలుగుటయే మహత్తరమయిన పరిజ్ఞా
నము. నీవు భక్తివిశ్వాసములతోఁ బూరింపఁబడిన నిర్మలభావ
మును గలిగియుంటివేని జీసస యెల్లప్పుడు నీయందు నిలిచి
యుండును. నీవు వినయవిధేయతలుగలిగి నిర్మలమైనశాంత
హృదయముతోఁ బ్రకాశించుచుందుము. జీసస నీకు సాక్షా
త్కరించును. నీవు జీససునువిడిచి బాహ్యవిషయములకు మర
లితివేని ఆయనను నీ హృదయమునుండి పరిత్యజించి వాని
యనుగ్రహమునకు దూరమయి దుఃఖింతువు. నీవు నీ హృదయ
మునుండి వానిని ద్రోఁగొట్టి వెడలించినతరువాత ఎవరికడకుఁ బరుగు
లిడుదువు? ఎవరిని రక్షింపవేడుదువు? ఎవరితో స్నేహింతువు?
మిత్రుఁడొకఁడు లేనియెడల నీవు బ్రతుకనేరవు. ఈలోకము
లో మిత్రులందఱి మైత్రికన్నను జీససుమైత్రి నీకు పరమరంజ
కముగా నుండదేని నీ వధికపరితాపమున దుఃఖింపవలసియుం
దువు. నీ వితరులను నమ్మి స్నేహింప నుత్సహించితివేని నీ
వవివేకముతో సంచరించినవాఁడవగుదువు. జీససుయొక్క య
నుగ్రహమునకు దూరముగా నుండుటకంటె లోకమందఱి
తోను శత్రుత్వమును వహించియుండుటయే లెస్స. లోకమంద

ఱికన్నను నెక్కుడు ప్రేమతో జీససును బ్రేమింపుము. అందఱి కన్నను నాయన నిన్నెక్కుడు ప్రేమతో నాదరించుచుండును. లోకమందఱిని జీససుకొఱకు ప్రేమింపుము. జీససును జీసను కొఱకుమాత్రమే ప్రేమింపుము. లోకములోని స్నేహితులందఱికన్నను జీసను క్రీస్తు మనకుఁ బరమమిత్రము; కనుక వానిని లోకమందఱికన్నను నత్యధికముగాఁ బ్రేమింపవలయును. వానియందు మనకు శత్రుమిత్రులందఱును ప్రియములే. వానికొఱకు మనశత్రువులను మిత్రులుగా నెంచి ప్రేమింపనేర్చుకొనవలయును. వారియుభయుల క్షేమము నిమిత్తము మన మీశ్వరుని వేడుకొనుచుండవలయును. వారందఱు నీశ్వరభక్తి గలిగి సుఖింపఁగోరుచుండవలయును. ఎవనివల్లగాని నీవు గాఢముగాఁ బ్రేమింపఁబడుటకును, పూజింపఁబడుటకును నిష్టపడకుము. అట్టిగౌరవము భగవంతునికిమాత్రమే యర్హమయినది. నీహృదయమునంతయు భగవంతునియందుదక్క తదితరవిషయములందుంచ నభిలషింపకుము. ఇతరుల హృదయమంతయు నీయందు నిలచియుండవలయునని సయితము కోరకుము. నీహృదయము నితరులహృదయము జీససునే ప్రేమించుచుండవలయునని తలంపుము. మానవులయందపరిశుద్ధమయిన మోహమును గలిగియుండక పరిశుద్ధమయిన నిర్మలాంతఃకరణమును గలిగి హృదయమున స్వేచ్ఛాభావమును బొందియుండుము. చిత్తశ్శాంతిగలిగి ప్రభువుయొక్క మాధుర్యమును జవిఁజూడఁ గోరినయెడల నీవు సర్వసంగపరిత్యాగివై నీ పావనహృదయము

ను గొనితెచ్చి జీససున కర్పింపుము. జీససుయొక్క యనుగ్రహమును గలిగియున్ననే తప్ప నీవీస్థితి నెన్నడు బొందఁజాలవు. నీవు సర్వసంగపరిత్యాగము జేసి యేకాకివై యున్ననే తప్ప అద్వితీయమయిన నీశ్వరునిఁ గూడియుండఁజాలవు. ఆయీశ్వరవాత్సల్యము మానవునకు లభించినప్పుడు మానవుఁడే కార్యమునైన జేయసమర్థుఁడై యుండును. అది వానికి దూరమయియున్నప్పుడు పరమదరిద్రుఁడై బలదర్పములఁబాసి నరకబాధలనుభవింపవలసియుండును. అట్టిసమయమున నీవు నిరాశజెంది కృశించియుండక యీశ్వరేచ్ఛననుసరించి జీసస యనుగ్రహముకొఱకు నీ కేమి నిర్దిష్టించినను దాని ననుభవింపసిద్ధముగా నుండుము. కృష్ణపక్షానంతరమున శుక్లపక్షమును శీతకాలావసానమున నుష్ణకాలమును సంభవింపక తప్పదు.

9 ఉపశమనశూన్యము.

నీ వీశ్వరోపశమనమును బొందఁగలిగినప్పుడు మానవోపశమనమును దిరస్కరింపఁగలుగుట యొకఘనకార్యముకాదు. మానవోపశమనమువలెనే యీశ్వరోపశమనము నయితము లభించనప్పుడు దానిని భరింపఁగలిగియుండుటయే ఘనకార్యము మన మీశ్వరుని ప్రేమించియుండుటచే మనయంతరంగము శూన్యమయియున్నందుకు మనమెంతమాత్రము వ్యథజెందక సంతోషపూర్వకముగా దానిని భరింపనేర్చియుండవలయును. కర్తృత్వాభిమానమును గలిగియుండుట కెన్నడును బ్రయత్నింపకుము. ఈశ్వరానుగ్రహమును నీవు బొందఁగలిగినప్పు డీశ్వ

రునియందు భక్తివిశ్వాసములు గలిగియుండుట యేమి
వింత? ఈశ్వరానుగ్రహము గలిగియున్న నందఱు సంతో
షించుదురు.

భగవదనుగ్రహము గలిగియున్నంతవఱ కెల్లవారు
సుఖసంతోషములఁ గలిగియుందురు. సర్వశక్తుఁడైన యీశ్వరు
నివల్ల నడిపింపఁబడుచున్నప్పుడు భారము లేకుండుట యేమి
యాశ్చర్యము. ఎల్లప్పుడు మనము సుఖమునిమిత్తము దేని
నైన నపేక్షించుచుందుము. శరీరాభిమానమును విడిచి
పెట్టుట దుర్ఘటముగాఁ గనుపించుచున్నది. మతమునిమిత్తము
ప్రాణములు విడిచియున్న Lawrence ఉత్తమ పురుషుఁ
డొకఁడు తనగురువుతోఁ గూడి ప్రపంచమంతయు జయిం
పఁగలిగెను. ప్రపంచకములో తనకానందముగాఁ దోఁచుచున్న
పదార్థములనెల్ల నిరసించెను. క్రీస్తునందలి ప్రేమచే తాను
ప్రేమించుచున్న పారమార్థికగురువునుండి యెడబాటు తట
స్థించినప్పుడు నయితము మిగుల సహనముతో భరించియుండెను.
సృష్టికర్తయైన పరమేశ్వరునందలి ప్రేమచే మానవునిపై గల
మోహమును జయింపఁగలిగెను. అతఁడు మానవసుఖముకన్న
నీశ్వరప్రీతిని నత్యాదరముతోఁ గోరుచుండెను. నీవును నీశ్వరు
నియందలి ప్రేమచే నట్టి రక్తబంధువునైనను పరమమిత్రుని
నైనను త్యజింపనేర్చియుండుము. నీవును నట్టి బంధుమిత్రుల
చేతఁ బరిత్యజింపఁబడవలసి వచ్చినప్పుడు విచారింపకుము.
మన మందఱము తుదకొకరినొకరము విడిచిపెట్టవలసిన

వారమే. మానవుఁడు తన్ను తాను నిగ్రహించుకొనుటకు దీర్ఘకాలము సత్తువకొలఁది నాంతర్యమునఁ బ్రయత్నించుచుండవలయును. తన మనస్సునంతయు నీశ్వరునకర్పింపఁ బాటుపడవలయును. మానవుఁడెప్పుడైన తన్ను తాను నమ్మిన యెడల మానవోపశమనముల మరల నపేక్షింపవలసియుండును. క్రీస్తును నిజముగాఁ బ్రేమించువాఁడును యోగ్యతకొఱకు సత్యముగాఁ బాటుపడువాఁడును శరీరభోగములను మానవోపశమనములను నాశింపఁడు. క్రీస్తుకొఱకు కఠినమైన బాధలను సాధనలను సహనముతో భరింపఁగలిగియుండును. అధ్యాత్మికోపశమనము నీ కీశ్వరునివలన దయచేయఁబడినప్పుడు దానికృతజ్ఞతతో స్వీకరించి యది నిప్రజ్ఞావిశేషమని భ్రమింపక భావింపక యీశ్వరప్రసాదమని తలంపుము. ఆయీవివలన నీవు నుప్పొంగి గర్వింపక యెక్కువ మెలఁకువగలిగి నీవ్యాపారములయందుఁ దగినంతజాగ్రతతో వర్తింపుచుండుము. లేనియెడల యీసమయము గతించి మనోవికారము నిన్ను వెనుదగులుచుండును. ఈశ్వరోపశమనము నీనుండి తొలఁగింపఁబడినప్పుడు నీవు నిరాశజెందకుము. దైవఘటన మరల సంప్రాప్తమగువఱకు నోరిమిగలిగి నమ్రభావముతో వేచియుండుము. మఱియొక సమయమున నీశ్వరుఁడు పరిపూర్ణమయిన మఱియొక యుపశమనమును బ్రసాదింపఁగనిగియుండును. అధ్యాత్మికజీవనమున జీవింపనేర్చినవారందఱికిని నిది నూతనవిషయముగాక యనుభవైకవేద్యమయినది. ప్రాచీనప్రవక్తలును

మహాత్ములును నిట్టియవస్థాంతరములను బెక్కుసారు లనుభవించియుండిరి. భగవంతుఁడు చక్కఁగాఁ జూచుచున్నప్పుఁ డొకా నొకమానవుఁడు తన సంపద కెన్నఁడును జలనము లేదని తలఁచి యుండెను. ఈశ్వరుఁడు వానిని వేఱువిధముగాఁ జూచినప్పుడు " ఓయీశ్వరా! నీముఖమును నాకు మఱుఁగుపఱచితివి. అందువలన నేను పెక్కుకష్టములు గుడుచుచుంటిని" అని యాతఁడు మరల తనమనోభావమును బ్రకటపఱచియుండెను. కాని యాతఁడింతమాత్రముచే నిరాశఁజెందక " నేను మొఱబెట్టుచుంటిని. ఓ ప్రభువా! నిన్నుమాత్రమే నేను బ్రతిమాలుకొనుచుంటిని" అని ప్రభువును గాంభీర్యముగాఁ బ్రార్థింపఁజొచ్చెను. ఆతఁడు తుదకుఁ దనప్రార్థనాఫలమును బొందియున్నట్టు తెలియఁజెప్పుటయేగాక తన మొఱ యాలకింపఁబడినట్టు ఋజువుఁ జేయుచు " ప్రభువు నా మొఱ విని నన్ననుగ్రహించెను. ప్రభువు నాకుఁ దోడునీడ యై నన్నాదరించెను' అని చెప్పఁజొచ్చెను మహాత్ములందఱు నీవిధముగా నీశ్వరవాత్సల్యమును బొంది యున్నట్టు గనుపించుచున్నప్పుడు దుర్బలులమైన మనకు మాంద్యమును సంభవించినప్పుడు మనము నిరాశఁజెంద నవసరము లేదు. మనకు మఱియొకసమయమున శ్రద్ధాభక్తు లుదయింపఁగలవు. మనకిట్టి భావము నీశ్వరేచ్ఛననుసరించి జనించుచుండును. ఇందుచేతనే మఱియొక బుద్ధిమంతుఁడు (Job) " ఓప్రభువా! ఆకస్మికముగా నీవు వాని కీ ప్రాతఃకాలమున బొడసూపి వానిని రక్షించితివి" అని చెప్పియుండెను.

నా నమ్మకమును విశ్వాసమును నీశ్వరానుగ్రహమునం దుదక్క యింక నెందు నుంచఁగలను? నే నెప్పుడును నీశ్వరానుగ్రహమును మాత్రమే యాశించుచుంటిని. ఈశ్వరానుగ్రహము నాయందు లేనప్పుడు, నే నుత్తమపురుషులతో స్నేహించియున్నను, భక్తిపరులైన సోదరబృందముచేఁ బరివేష్టింపఁబడియున్నను పవిత్రములైన యుద్గ్రంథములు నాకు లభించియున్నను మధురమైన స్తుతిపాఠంబులు జనన సందర్భపడినను నివియన్నియు నాయధ్యాత్మిక జీవితమునకుఁ దోడ్పడి నాకు సంతృప్తిని గలిగింపలేకపోవుచున్నవి. అట్టిసమయమందు మనము సంపూర్తిగా నీశ్వరేచ్ఛకు లోఁబడి యోరిమితో వేచియుండుటకన్న నుత్తమసాధన మేదియుఁ గనుపించదు. ఈ విధముగాఁ గొన్నిసమయములయం దీశ్వరవాత్సల్యమునకు దొఱిగియుండని భక్తుఁడెవ్వఁడును గనుపించఁడు. భక్త్యావేశమప్పుడప్పుడు క్షీణింపనివాఁడు సయితము లేఁడు. ఆదియందు గాని యంతమందుగాని మనోవికారమునకు లోనుగాక యెల్లప్పుడు సంతోషముగలిగి సుఖించుచున్న మహాత్ముఁడెవ్వఁడును భగవంతునికొఱ కెట్టిబాధనైనను నోరిమితో భరించి సర్వకాల సర్వావస్థలయందును నీశ్వరుని చింతించుచున్నవాఁడు కానరాఁడు. ఉపశమనమునకు ముందు బాధలును కష్టములును నతిశయించుచున్నప్పు డుపశమనము సమీపించుచున్నదని యెఱుంగవలయును. ఈశ్వరోపశమనము మనోవికారముల నోరిమితో భరింపఁగలిగినవారికి మాత్రమే ప్రసాదింపఁబడు

చున్నది. "మనోవికారములను జయింపఁగలిగినవారికి జీవిత ఫలము ననుభవింపఁ బ్రసాదించెదను" అని భగవంతుఁడు నుడివియుండెను. కష్టముల భరింప సామర్థ్యము గలిగియుండుటకుఁగూడ యీశ్వరోపశమనము మానవునకుఁ బ్రసాదింపఁబడుచున్నది. అధ్యాత్మిక గర్వము నడ్డు పెట్టుటకు మనోవికారము వెంబడించుచున్నది. దయ్యమింకను నిద్రింపలేదు. అహంభావ మింకను చావలేదు. నీ కుడియెడమ భాగములయందు నీశత్రువర్గము పెచ్చుపెరిగియుండుటచే పోరాటమునకు సిద్ధపడియుండుము.

10 ఈశ్వరవాత్సల్యమునకు కృతజ్ఞుఁడవయియుండుము.

నీవు శ్రమపడుటకు నుద్దేశింపఁబడినప్పుడు నెమ్మదిగాఁ గూర్చుండుటకు నేలయభిలషించెదవు? ఆనందించుచుండుటకన్న బాధలను భరించుటయును సుఖముననుభవింపఁగోరుటకన్న నోరిమి గలిగియుండుటయును సంసిద్ధమైయుండుము. తా వనుభవించుటకు వీలుపడినయెడల సుఖమును నానందమును బడయఁగోరనివాఁడెవఁడుండును? శరీరభోగములకన్నను ప్రపంచ సుఖములకన్నను నధ్యాత్మికోపశమన మత్యాదరణీయమై యున్నది. ప్రాపంచక సుఖములన్నియును దోషదూషితములు. నిరర్థకములు. అధ్యాత్మిక సుఖము మనోహరమైనది. ప్రస్తుతింపఁదగినది. సౌభాగ్యమునుండియు పావనత్వమునుండియు నుద్భవించుచున్నది. భగవంతునివలన పావనహృదయములయందు మాత్రమే పూరింపఁబడుచున్నది. ఈయీశ్వరోపశమనముల

నెల్లరు తమయిచ్ఛానుసారముగ ననుభవింపఁజాలరు. ఎందుచేత ననఁగా మనోవికారము వారల తఱుచు బాధించుచుండును. మనోవికారముల విడిచిపెట్టఁగలిగిన స్వేచ్ఛాభావము వారిహృదయమున స్థిరముగా నిలిచియుండుటలేదు. అవ్యక్తమైనమనస్వాతంత్ర్యమును నహంభావమ్మును నీయాత్మవిషయములకుఁ బ్రతిబంధములై యున్నవి. ఈశ్వరుఁడు తనవాత్సల్యోపశమనమును మానవులకుఁ జక్కఁగాఁ బ్రసాదించుచున్నవాఁడుకాని మానవుఁడు తనకుఁ బ్రసాదింపఁబడినదానిని కృతజ్ఞతతో మరల యీశ్వరునకు సమర్పించుచుండ లేదు.ఇందుచేత నేయావాత్సల్యప్రవాహము మనయందు పరిపూర్ణముగాఁబ్రవహించుటలేదు మనవాత్సల్యప్రదాతయెడల మిగుల కృతఘ్నులమై యీప్రసాదింపఁబడినవాత్సల్యమును మరల మునిమూలమునకుఁ బ్రవహింపఁజేయ లేక పోవుచుంటిమి. ఎవరునిజముగా నీశ్వరునియందు కృతజ్ఞులైయుందురో ఈశ్వరవాత్సల్యము నిజముగా వారియధీనమై యున్నది.ఆవాత్సల్యము గర్విష్ఠులయధీనమునుండి తొలఁగింపఁబడి దీనులకుఁ బ్రసాదింపఁబడుచుండును. అనుతాపభావమును నాహృదయమునుండి తొలఁగించెడియుపశమనమును నే నన్నదాశింపను. ఇంతియేగాక నాకు గర్వమును గలిగించెడిసామర్థ్య మీశ్వరోపాసనవలన నాకుఁ గలుగవలయుననియైనను నే నపేక్షింపను.మనకు మాహాత్మ్యముగాఁ దోఁచుచున్నవిషయములన్నియు పావనములైనవి గావు. మనము హితముగానున్న విషయములన్నియు మంచివికావు. నేను కోరుచున్నకోరికలన్ని

యు పరిశుద్ధములైనవి గావు. నాకుఁ బ్రేమాస్పదమైనవన్నియు నీశ్వరునకు బ్రియములు గావు. ఇంతకన్నను నెక్కుడు అణఁకువను గలిగించునట్టియు నింతకన్నను నెక్కుడు పావనమైన నీశ్వర భక్తిని గలిగించగలిగినట్టియు స్వార్థపరత్వమును నింతకన్నను నధిక వైరాగ్యముతో త్యజింపనుత్సాహమును గలిగించునట్టియు వాత్సల్యమును మాత్రమే బడయ నపేక్షించుచుందుము. భక్తిభావమును గలిగించునట్టియు దానికి విఘాతమును గలిగించునట్టియు స్థితుల రెంటిని బొందియున్నవాఁడు తగినంత లాభమును బొందఁగలిగియున్నట్టు యోచింపఁబడను. ఆతఁడన్ని విషయములయందును నిరర్థకుఁడని తెలుసుకొనఁబడును. భగవత్సంబంధమైనదానిని భగవంతుని కర్పింపుము. నీస్వాంతమైనదానిని నీకు నారోపించుకొనుము. అటుఁగా నీశ్వరుఁడు నీకనుగ్రహించియున్న వాత్సల్యమునకు నమస్కారములు వానికి సమర్పింపుము. నీవనుభవించుచున్న పాపము నీస్వయంకృతాపరాధమని తెలుసుకొనుము. నీవందఱికన్నను దక్కువగా నున్నట్టు యోచించుకొంటివేని నీవందఱికన్నను నధికుఁడవై ప్రకాశింపఁగలవు. తక్కువస్థితి లేకయె యెక్కువస్థితి యెన్నడును సంభవింపనేరదు. భగవంతునియందు గొప్పవారై ప్రకాశించుచున్న మహాత్ములందఱు తమదృష్టియందు మిక్కిలి తక్కువగా నుండనేర్చినవారే. వారు తమమనస్సునందెంత యణఁగియుండిరో యంత యాధిక్యముతో వారు ప్రకాశించుచుండిరి. వారేవిషయమునందును గర్వించుటలేదు. వారు సత్యమును పారమార్థికానంద

మును పూర్తిగాఁ గలిగియుండుటచే వారికివ్యర్థమైనయానంద ము నిరర్థకములైనసుఖములను నభిలషించుటలేదు. వారు స్థిర మైననిశ్చితార్థమును భగవంతునియందుమాత్రమేగలిగియుండిరి. తాము పొందుచున్న మేళ్లన్నియు భగవంతునియనుగ్రహము వలననే లభించుచున్నవని యథార్థముగా నమ్మియున్నవారందఱు తదన్యమైనవిషయానందమును నించుకయుపాటింపరు. ఈశ్వరుని వలనలభింపెడి పరమానందమునకుమాత్రమే వారుబ్రయత్నిం చుచుందురు. ఈశ్వరుఁడు తనయందును మహాత్ములయందును నానందింపఁబడవలయుననిమాత్రమే వారుగోరుచుందురు. వారు భావమునం దీనదానమునేగలిగి వ్యవహరించుచుందురు. నీవేది యైన నించుక మేలు తెలస్థించినప్పుడు మిగులకృతజ్ఞుడవైయుం దుము. అందువలననీవుగొప్పమేళ్లనుబొందనర్హుఁడవైయుందువు. నీకుఁబ్రసాదింపఁబడిన మేలు మిగులసూక్ష్మమైనను నదియన్నిటి కన్నను మిగులగొప్పదైయున్నట్లుయోచింపుము. మేలు పైకిహే యముగాఁ గనుపించుచున్నను, దానియందుఁ బ్రత్యేకించి వేఱువిధమైన విలువమఱియొకటి గలిగియున్నట్లుయోచింపుము ఆమేలుననుగ్రహించియున్న మహాత్మునిగౌరవమ్మును యోచిం పఁగలిగితేని యదిసూక్ష్మమైనట్లును హేయమైనట్లును గను పించదు. పరమాత్మునివలన దయచేయఁబడిన మేలెన్నటికిఁ జిన్న దిగానేరదు. భగవంతుఁడుమనకు శిక్షలను బాధలనుబ్రసాదించి నను నవియన్నియు మనక్షేమమునిమిత్త ముద్దేశింపఁబడినందున మనము వానియెడల కృతజ్ఞులమైయుండవలయును ఆయీశ్వరా

నుగ్రహమును మనయందు స్థిరముగా నిలుపుకొనఁదలచిన యెడ ఆయన మనయందుఁ గలిగియున్న వాత్సల్యమునకు మన మెల్లప్పుడుఁ గృతజ్ఞులమై యుండవలయును. అది మననుండి తొలగింపఁబడినయెడల పరమవిధేయులమై యోరిమిఁ గలిగి మరల ప్రసాదింపవలసినదని వానిని ప్రార్థించుచుండవలయును. దానిని నీవు పోఁగొట్టుకొనకుండుటకు మెలఁకువ గలిగి పరమవిధేయతతోఁ బ్రవర్తించుచుండవలయును.

11 శిలువను ప్రేమించుట.

ఈశ్వరరాజ్యమును బడయఁగోరిన జేసుభక్తులనేకులు గలరు. కాని, యాతఁడు వహించియున్న శిలువను భరించఁగలిగిన వారెవ్వరును లేరు. ఆతని యుపశమనములను బొందనపేక్షించుచున్నవారు పెక్కండ్రు గలరు. కాని, వానియిష్టములననుభవించఁదలఁచిన వారంతగాఁ గనుపింపరు. ఆతనిసహపంక్తి భుజింపఁబ్రయత్నించు వారనేకులు గలరు. వానితో నుపవాసములఁ గృశించిన వారెవ్వరు లేరు. అందఱును క్రీస్తుతో సంతోషింపఁగోరినవారలే. వానికొఱకు లేశమైన బాధను భరింపఁగలిగిన వారరుదుగాఁ గనుపించుచున్నారు. భోజనముకొఱకు వానిని వెంబడించువారు పెక్కండ్రుగలరు. వానిమనోభావమును బడయఁదలఁచిన వారెవ్వరును లేరు. ఆతని యద్భుతకార్యములను గౌరవించువారనేకులు గలరు. కాని వానిశిలువ యొక్క యవమానమును భరింపఁజూచెడి వారెవ్వరు కానరారు. సుఖముగాఁ గనుపించుచున్నంతవఱకు అందఱును క్రీస్తును

ప్రేమించుచుందురు. వానివలన నుపశమనము లభించుచున్నంతవఱకు నెల్లవారును వానిని స్తోత్రవందనాదికృత్యములఁ బూజించుచుందురు. అత్యల్పకాలమునకైనను జీవను వారికిఁ గనుపింపక దాఁగియున్న యెడల వారు మొఱలిడి కృశించుచుందురు. తమసుఖముకొఱకుగాక జీవనునందలి ప్రేమచేతనే జీవనును ప్రేమించువారు తమహృదయము పరితపించుచున్నప్పుడును, ఆనందించుచున్నప్పుడును, నుపశమనము బొందఁగలిగినప్పుడును బొందలేకపోయినప్పుడును, వానిని సదా ప్రేమించుచుందురు. వానివలన తమకెట్టియుపశమనము లభింపకపోయినను వానిని వారు సర్వదా పూజించుచుందురు. స్వార్థపరత్వముతోఁ గూడియుండనప్పుడు జీవనుమీఁద పరిశుద్ధమయిన ప్రేమ యెంతబలముగలది! సుఖసంపాదనము నిమిత్తము వానిని సేవించుచున్న వారిజీవితము కూలిజీవితము. ఎల్లప్పుడు తమలాభమునుమాత్రమే చూచుకొని జీవనును సేవించుచున్న వారు శుద్ధ స్వార్థపరులు స్వార్థపరత్యాగులై యీశ్వరుని సేవించువారెవరు ? స్వార్థపరత్యాగియైన జ్ఞానవంతుఁడు కనుపించుట దుష్కరము. ప్రాపంచికపదార్థములయందు నిస్పృహత్వము గలిగి సమత్వభావమును గలిగియున్న యుత్తమపురుషుఁ డెందు గలఁడు? వానివిలువ యపారమైనది. దిగంతరాళముల వ్యాపింపఁగలది. మనుష్యుఁడీలోకమున దాను బొందియున్న సర్వమును విడిచిపెట్టఁగలుగుట గొప్పవిషయముగాదు. కఠినమైన సాధనముల నభ్యసింపఁగలిగినను గొప్పవిషయము గాదు. సర్వశా

త్రముల నభ్యసించి యమితమైన పరిజ్ఞానము గలిగినను స్వల్ప విషయమే. సర్వయోగ్యతలను వహించి దృఢమైన భక్తిభావమును గలిగియున్నను వానియందింకను కొంతకొఱత కనుపించుచున్నది.

మానవునియందుండవలసిన ప్రధానమైన విషయమొకటిగలదు. అది వానికి మిగుల యావశ్యకమైనది. అది యేదియన తాను సర్వమును బరిత్యజించుటయేగాక తన్నుసయితము తాను బరిత్యజించియుండుట స్వాభిమానమును బూర్తిగాఁ ద్యజించుట నీకు విధాయకములైన కృత్యములన్నియు నాచరింపక విధిలేనివగుటచే వానిని నీవాచరించినను నది యొక గొప్పవిషయముగాదని యోచించుకొనుము. లోకమందఱివలనను గొప్పవిషయముగా పరిగణింపఁబడుచున్నంత మాత్రముచేత నేవిషయమును గొప్పవిషయమని యోచింపకుము. నీవు యథార్థముగా నిరర్థకుఁడవైన సేవకుఁడవని భావించుకొనుము. ఏలననఁగా "నీవు విధికృతములైన ధర్మములను నెరవేర్చినప్పుడుసయితము నీవు నిరర్థక సేవకుఁడవని తెలుసుకొనుము" అని సత్యము చెప్పుచున్నది. ఎవరైనను దాను నిరాధారుఁడయియున్నట్లును తెలుసుకోగలిగినయెడల నాతఁడు భావమునందు వినయవిధేయతలు గలిగియున్నవాఁడగును. తన్ను తాను విసర్జించుటయేగాక సర్వవిషయములను సయితము విసర్జించి మిక్కిలి హైన్యమయిన తావునందధిష్ఠింపఁగలిగిన యుత్తమపురుషునికంటె నధికధనవంతుఁడును స్వతంత్రుఁడును బలవంతుఁడును మఱియొకఁడు లేఁడు.

12 పావనమైన శిలువ.

"స్వార్థపరిత్యాగము గావింపుము. శిలువను ధరింపుము. జీససును వెంబడింపుము" అనుమాటలు మానవులకుఁ గఠినములై యుండవచ్చును. "నీవు నన్ను పరిత్యజింతువు. శాశ్వతనరకబాధల నొంది దుఃఖింపుచుండుము" అని కడపట ప్రభువు నుడివియున్న శాపవాక్యము వినునప్పుడు హృదయమునకు మరియెంత కఠినమై తోఁచవచ్చును. శిలువనుగూర్చిన బోధనలను హృదయపూర్వకముగా వినఁగోరినవారును, వినిన దానిని వర్తింపఁగలిగినవారును పై నుదహరింపఁబడినట్లు శిక్షాస్మృతికి భయపడనేరరు. ప్రభువు విచారింపవచ్చినప్పుడు యీ చెప్పఁబడిన శిలువయొక్క గుర్తు పరలోకమునందు గనుపించుచుండును. శిలువవేయఁబడిన స్వరూపము ననుసరించి జీవింపనేర్చిన సేవకులందరు న్యాయాధిపతియైన జీసను నధిక విశ్వాసముతో నిర్భయులై సమీపింపఁగలరు. శిలువ నీశ్వరరాజ్యమునకుఁ గొనిపోవుచున్నప్పుడు దానిని నీవు వహించుటకేల భయపడెదవు? ముక్తిమార్గము శిలువయందుఁ గనుపించుచున్నది. జీవనము రక్షణము ఆధ్యాత్మికమాధుర్యము. మనోబలము మొదలయిన సౌభాగ్యములన్నియు శిలువయందున్నవి. యోగ్యతయొక్క యౌన్నత్యము, పరిపూర్ణ పావనత్వము, ఆత్మానందము మొదలయిన పరమార్థవిషయము లన్నియు శిలువయందు బ్రకాశించుచున్నవి. శాశ్వతజీవితాశ రక్షణోపాయము మొదలయిన వేమియు శిలువయందు దప్ప యింకెచ్చటను గనుపింపవు. నీకు ముందు జీసను శిలువను ధరించి చనియుండెను. నీకొఱకు శిలువపై ప్రాణములు విడిచి చనిపోయెను. నీవునయితము శిలువనువహించి శిలువపై మరణించితివేని

వానితో సమాగమము జెందవలయునని యాయన సంకల్పము. నీవు వానితో జీవించుదువు. వాని బాధలయందు నీవు వానిననుసరింపఁగలవేని వాని పరమానందమునందుఁ గూడ వాని ననుసరింపఁగలవు. సత్యము శిలువయందు గనుపించుచున్నది. కనుక అది మార్గము. శిలువపైఁ జెందెడి మరణమునందు సర్వమున్నాధారపడియున్నది. పవిత్రమయిన శిలువ మార్గముతప్ప చిత్తశాంతిని గలిగియుండుటకును స్వేచ్ఛాజీవితము నవలంబించుటకును నితరమార్గ మేదియు లేదు. నీ వెచ్చోట కేగఁదలంచిన నేగుము; నీవు చేయఁగలిగిన ప్రయత్నములన్నియు జేయుము. దీనియందు శిలువకన్న నుత్తమమార్గ మేదియుఁ గనుపించదు. భూమియందు సురక్షితమయిన మార్గము మఱియొకటి లేదు. నీ కానందపదమయిన నీయిచ్ఛ ననుసరించి యన్ని విషయములను క్రమముగాగాని నేర్పఱుపుము. నీయిచ్ఛానుసారముగా గాని వేఱవారియొక్క విధముగాగాని దానియందు నీవు కొంతబాధ ననుభవించుచుందువు కనుక నీకు శిలువయెల్లప్పుడు కనుపించుచుండును. శరీరమునందుగాని మనస్సునందుగాని బాధ కనుపించుచున్నప్పుడు మనోకలవరము సంభవించుచున్నది కొన్నిసమయములయందు నీశ్వరునిచేత పరిత్యజింపఁబడుచుందువు. అన్న నీవు సయితము నీకు నీతో ఘోరముగా బాధపెట్టుకొనుచుందువు.

ఏపరిహారము వల్లను నిన్ను నీ వుద్ధరించుకొన నేరవు. ఏయుపశమనము వల్లను నీవు శాంతినిఁ గలిగియుండ నేరవు. ఈశ్వరసంకల్పము ను బట్టి నీ వెంతకాలము బాధపడవలసియుండునో అంతకాలము నీవు బాధపడుచుండుటతప్పను. దానిని దప్పించుకొనుటకు వేఱుసాధన మేదియు నుండనేరదు. ఏయుపశమన

మును లేకయే నీవు బాధలను సహింపనేర్చియుండవలయునని
యీశ్వరసంకల్పము. నీవు వానికి పూర్ణముగా విధేయుడవై
యీ బాధలమూలమున సహనభావమును నేర్చియుండవలయునని
యీశ్వరుఁడు సంకల్పించియుండెను. క్రీస్తువలె బాధలననుభవించఁ
గలిగిన మానవుఁడు తప్పక వాని మనోభావమును హృదయ
ముతో స్పృశింపఁగలిగిన పురుషుఁడెవ్వఁడును లేఁడు. శిలువ యె
ల్లప్పుడు నీ చేరువనుండి ప్రతిచోటను నీకొఱకు నిరీక్షించుచు
న్నది. నీ వెచ్చటకు బరుగువారినను, ఎచ్చోట దాఁగినను నీవు
దానిని దప్పించుకొనఁజాలవు. నీ వెచ్చటకు వెళ్లినను నీయహం
భావమును నీతోఁ గొనిపోవుచుంటివి. నీ యహంభావమును నీ వె
ప్పుడును విడిచిపెట్టలేకపోవుచుంటివి. భూమ్యాకాశంబులఁ బరి
శీలింపుము. నీ బాహ్యాంతరములఁ బరీక్షించుము. నీ వెచ్చట పరి
కించినను నీ కన్నులయెదుట శిలువయే గనుపించుచున్నది. నీవు
చిత్తశాంతిఁ బడయఁగోరినను శాశ్వతఫలమును బొందఁ
దలఁచినను నీ వెల్లయెడలను నోరిమి గలిగియుండుటకును
నభ్యసింపవలయును. నీవు శిలువను సంతోషపూర్వకముగా భ
రింపఁగలిగితివేని తుదకది నిన్ను వహించి నీవు పొందవలసి
యున్న గమ్యస్థానమునకుఁ గొనిపోవును. ఇచట నీవు పొందు
చున్న బాధ లేవియు నచ్చోట గనుపింపవు. నీవు దానిని నిష్ట
ముతో భరింపఁబూనితివేని అది నీకు మిగుల దుర్భరమై యధిక
భారమును గలిగియుండును. ఏది యెట్లున్నను తుదకు నీవు
దానిని భరించితీరవలయును. నీవొక శిలువను నీవు భరింపవలసి
యుందువు. మనుష్యమాత్రుఁడైన వాఁడెవ్వఁడును దప్పించు
కొనలేనిదానిని నీవు దప్పించుకొనఁగలవని దలఁచెదవా ? ఈలో
కమున కష్టములను, బాధలను ననుభవింపని మహాపురుషుఁడె

వ్వఁడుగాఁడు ? జీవించియున్నంతవఱకు జీససునకైనను తనము నొకభావమునందు విచారమునొందని నిమిషమేదియైనగలదా ? క్రీస్తుబాధల ననుభవించి చనిపోయినపిదప మరల లేచి పరమానందము నొందఁగలిగెను. అని యాతఁడు నుడివియుండెను. నీవీ రాజమార్గము ను (శిలువయొక్క మార్గము) దప్ప యితరమార్గమున నెట్లు ప్రయత్నింపఁగలవు ? క్రీస్తు జీవితమంతయు బాధలతో నిండియుండె. మతమునిమిత్త మాతఁడు చంపఁబడెను. అట్టివిషయములో నీవు సుఖించుటకును విశ్రమించుటకును గోరుచుండెదవా ? కష్టము ననుభవించుటకన్న వేఱువిషయమును దలంచితివేని యది నీకుఁ బ్రమాదకరము. గొప్ప పొరబాటు. మానవజీవితమంతయు కష్టములతోఁ బూర్ణముగా నిండియున్నది. ఎల్లకడల బాధలను సూచించుచున్నవి. ఆధ్యాత్మికజీవితమునందు మానవుఁడధికముగా నభివృద్ధిఁజెందినకొలఁదిని వాని కష్టములయొక్క భారము మఱింత యతిశయించుచుండును. వానిబాధ యీశ్వరునియందు వానికిఁ బ్రేమ యతిశయించినకొలఁదిని మఱింతబలపడుచుండెను. ఇట్టిమానవుఁడు పలువిధములైన బాధలననుభవించుచున్నను నుపశమనమును లేకయుండఁడు. సహించియున్న బాధలకుఁ దగినఫలము నొందఁగలనన్న నమ్మకము వానిని నుపశమింపఁజేయుచుండును. అట్టిబాధలకు దన్ను దాను హృదయపూర్వకముగా నర్పించియుండుటచే కష్టములయొక్క భారము శ్వరోపశమనముగా పరిణమించుచుండును. ఆంతరంగికోపశమనము వలన హృదయమున కెంతవఱకు బలముగలుగునో అంతవఱకు నహంకారమడఁగియుండును.

జీససుయొక్క శిలువ ననుసరింప నపేక్షించుటచే కష్టము
లను బాధలను భరింపఁగలిగిన యెడల మానవుఁడు తగినంతమనో
బలముగలిగి విచారములకును బాధలకును భయపడక యవి త
నకు శ్రేయోదాయకములనియే భావించుచుండును. విషయ
ములు తనకు బాధకరములుగాను కఠినములుగాను గనుపించుచున్న
కొలఁదిని, సర్వము నాతఁడు భరింపశక్తి గలిగియుండుటచే నీశ్వర
దృష్టికిఁ దానుమిగుల హితుఁడై యుండునన్న దృఢనమ్మకమును
గలిగియుండును. తానట్లు అధిక సాహసముగలిగి వర్తించుటకు
కారణము మానవుని స్వకీయబలముగాదు. ఈశ్వరవాత్సల్యమే
కారణము. మానవహృదయము మిక్కిలి దుర్బలమైయున్నను
తన కహితములైనట్టియు బాధాకరములగునట్టియు కార్య
ములను సాహససంతోషములుగలిగి హృదయపూర్వకముగా
నెరవేర్పఁగలుగుటకు నీశ్వరానుగ్రహముగాక వేఱుకారణమేము
న్నది. కష్టములను బాధ ననుభవించుటయు శరీరము ను కృశిం
పఁజేసి నమ్రభావమునకుఁ గొనితెచ్చుటయు ప్రాపంచికగౌరవ
ముల కాశింపకుండుటయు దూషణతిరస్కారములను సంతోష
ముతో భరింపఁగలుగుటయు, తన్ను దానుతిరస్కరించుకొనుట
యు యితరులవలన దిరస్కరింపఁబడఁగోరుటయు నెట్టికష్టముల
నైనను క్షమలతో భరింపఁగలుగుటయు లోకసుఖముల నపే
క్షింపకుండుటయు నివి యన్నియుమానవప్రకృతి ననుసరించియున్న
విషయములుగావు. నీమానవస్వభావము ను నీవుచక్కఁగా బరీక్షి
ంచితివేని యీగుణములన్నియు నీస్వకీయబలము ననుసరించి
యుండనట్టు నీవు తెలిసికొనఁగలవు. నీవు ప్రభువునుమాత్రమే న
మ్మితివేని వానియనుగ్రహమువలన దగినబలముగలిగి నన్నను
నీమాతృప్రేమించకమును జయింపఁగలిగియుందువు. ఈలోకము

తయు నీకుస్వాధీనమై యుండును నీమనస్సును సయితము నీవు నిగ్రహింపఁగలవు. నీవుగాఢనమ్మకమును యోర్పును చే దాల్చి క్రీస్తుయొక్క శిలువను బూనియుంటివే శత్రువులకుగాని దయ్యములకుగాని నీవుభయపడ నవసరములేదు. నీయందుప్రేమ చే శిలువనొందియు జీసునుయొక్క శిలువను నీవు గౌరవముతో ధరింపఁగలిగియుండుటకు జీసునకునీవువిశ్వాసనీయుఁడవైన సేవకుఁడవై యుండుము. ఈచెడుజీవితమున బహువిధములైన కష్టములను అధికమయిన యనిష్టత్వమును బొందగలిగియుండుటకు సంసిద్ధుఁడవయియుండుము. నీవెంతవాఁడవయినను నీదుస్థితి ననుభవింపక తప్పదు. నీవెందుదాగినను నీకది సంసిద్ధమయియుండును. కష్టమును విచారమును నోరిమితో సహించియుండుట తప్ప వానిని దప్పించుకొనుటకు నితరపరిహారమేదియు లేదు. ప్రభువుకు నీవు స్నేహితుఁడవయి నాయనితో సుఖపడఁగోరిన యెడల యాయనఁననుభవించుచున్న ఘోరకష్టములను బాధలను నీవునుప్రీతితో ననుభవింపగడగుము.

సుఖములను నిశ్వేచ్ఛ విడిచిపెట్టుము. నాకని భగవంతుఁడు తనయిచ్ఛానుసారముగా నియమించును. నీవుకష్టములను బాధలను సహనముతో భరింపఁగలిగియుండుటకు నిశ్చయపఱచుకొనుము. ఆకష్టములే నీకు సుఖములై యున్నట్లు భావించుకొనుము. ఆకష్టములను సంతోషముగా నీవుభరింపగలిగియున్నప్పుడు సయితము లభించునట్టి నీకుం గలుగుచున్న బాధ నివారణకమును సహించుచు నోర్పుచున్న మహానందములో సహస్రాంశమైన నీకు నేరదని తెలిసికొనుము. బాధలును కష్టములును క్రీస్తునకు నీకు హితువులుగాగనుపించెడి స్థితిని నీవుసమీపించునప్పుడవియన్ని

యు నీకు సుఖప్రదముగా గనుపించి యీభూలోకము స్వ
ర్గలోకమువలె గనుపించుచుండును, కష్టములు నీకు బాధాక
రములుగా గనుపించుచున్నప్పుడును వాటిని దప్పించుకొను
టకు నీవు ప్రయత్నించుచున్నప్పుడును నీకవియెల్లప్పుడు
మనోవ్యథను గలిగించుచుండును. నీవు చేయవలసినదానిని
జేయబూనితివేని అనగా బాధలనుభవించుటకును మరణిం
చుటకును నీవు సంసిద్ధుడవైయుంటివేని అది నీకు మిగుల
క్షేమకరమై నెమ్మదిని గలిగించుచుండును. పూర్వము కొం
దఱు భక్తు[illegible] (paul) మూడవస్వర్గమునుండ
[illegible] మానవుడు నా
కొఱకు [illegible] క్లేశములనుభవించవలసియుండెనో నేను జూ
[illegible]. కావున జీవసును
నీవెల్లప్పుడు ప్రేమించుటకును సేవించుటకును నిశ్చయించు
కొని [illegible] కష్టములను [illegible] చుచున్నను జీవసుకొఱ
కు నీవు కష్టములనుభవించ గలిగియుంటివి యెంత యోగ్యమై
నది! ఎంత సుఖకరమైనది భగవద్భక్తులైన మహాత్ము
లందఱికి [illegible] మానవునకది
యెంత క్షేమకరమైనది! కష్టములను ఓర్మితో భరించవలసిన
దని చెప్పువారు [illegible] దానిననుభవించవలసి
యున్న వారంతగా గనుపించరు. అనేకులు ప్రపంచకవిషయ
ములకొఱకెన్ని బాధలనుభవించుచున్నప్పుడు నీవీశ్వరుని
కొఱకు స్వల్పమగు ధనమైన భరించలేనివా? చచ్చియున్నజీవి
తముగ జీవించగలిగియుండును. ఎవడు తన్ను తానుచంపుకొ
గలిగియుండునో యాతడే క్రీస్తునందు జీవించగలిగియుండును.

క్రీస్తునిమిత్తము కష్టములను సహనముతో భరింప

గలిగినవారుతప్ప యితరులెవ్వరును పరమార్థవిషయముల ను దెలుసుకొనజాలరు. ఈశ్వరునినిమిత్తె పుట్టినకష్టమునైన ను నీవు సంతోషముతో భరించియుండుటకంటె యీప్రపం చకములో నీకు క్షేమకరమైనదియు నీశ్వరునకు ప్రీతి కరమైనదియు వేఱొకటిలేదు. నీవు కోరవలసివచ్చినప్పుడు యుపశమనములచే సేదదీర్చుకొనుట కిష్టపడక క్రీస్తుకొఱకు బాధల భరించుటకే కోరుకొనుము. అందువలన నీవు క్రీస్తు నకు ప్రేమాస్పదుఁడవై యుత్తమపురుషులందఱును బొంది యున్నగతిని బొందఁగలవు. మనయర్హతయు జీవితమునందు మనము బొందియున్న జ్ఞానాభివృద్ధియు మనమిచట ననుభ వించుచున్న యసంఖ్యాకములైన సుఖములనుబట్టియు య పశమనములనుబట్టియు లెక్కింపఁబడవు. అనేకములైన కష్టములను బాధలను నోరిమితో సహింపఁగలిగియుండు టనుబట్టి యవి పరిగణింపఁబడుచుండును బాధలను భరించు టకన్న మానవుల మహత్త్వమునకు మంచి సాధనము మఱియొకటి యున్నయెడల క్రీస్తు దానిని మనకు దృష్టాం తరముపలననుబోధనలవలనను జూపియుండును. వానిననుస రింపగోరిన శిష్యవర్గమున కంతకు కష్టముల భరించుటకన్న [illegible]మునకు వేఱుసాధనమేదియు లేదని బాహాటముగా నుడివియుండెను. "ఎవరైన నన్ను ననుసరింపఁజూచినయె డల స్వార్థపరిత్యాగులరై శిలువను ధరించి నన్ను వెంబ డింపుఁడు" అని క్రీస్తు నుడివియుండెను. మనమెన్ని గ్రం థముల జదివినను నెన్ని శాస్త్రముల బరిశీలించినను "బా ధలమూలమున మన మీశ్వరరాజ్యమును జేరవలసియుం టిమి" అను సర్వవసానమాత్రమే మనము గ్రహింప వలసిన వస్తువైయున్నది. ద్వితీయభాగము సమాప్తము.